ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 42    సంచిక : 11    అభివృద్ధి మాసపత్రిక    సెప్టెంబరు 2014    రూ. 10

## పట్టణ ప్రణాళిక

**భారతదేశంలో పట్టణ ప్రణాళికలు, కార్యక్రమాలు, ఒక సింహావలోకనం**

ఆర్.బి. భగత్

**మురికివాడలు లేని భారత్ స్వీకరించవలసిన ఒక సవాలు**

డా॥ అమితాబ్ కుందు

**భారత నగరాల్లో గ్రామీణ సమస్యల పరిష్కారం**

నరేంద్రపాణి

**స్మార్ట్ నగరాలకోసం ప్రణాళిక ఎక్కడ నుండి మొదలుపెట్టాలి?**

ఎస్. చంద్రశేఖర్ & నిహారిక వెంకటేష్

**ప్రత్యేక వ్యాసం**

**గంగానది - భారత, బంగ్లాదేశ్ డెల్టాలలో జీవావరణ సుస్థిరత**

హెచ్.ఎస్.సేన్, దీపాంకర్ ఘొరై



**సెప్టెంబరు 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ...**

స్వచ్ఛమైన మనస్సుగలవారే

జీవితంలోని ఆధ్యాత్మికతను

అర్థం చేసుకోగలరు. అంతరాత్మతో

నిజాయితీ మాత్రమే నైతిక వర్తనకు రాజమార్గం

-సర్వేపల్లి రాధాకృష్ణన్



ISSN : 0971-8729

సంపుటి : 42 సంచిక : 11

సెప్టెంబరు 2014

# యోజన

చీఫ్ ఎడిటర్ : రాజేష్ కె.ఝా
సీనియర్ ఎడిటర్ : విజయకుమార్ వేదగిరి
ఎడిటర్ : షఫి మహమ్మద్

జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్): వి.కె. మీనా
కవర్ డిజైన్ : గజానన్ పి. ధోపే
e-mail : yojana_telugu@yahoo.co.in

*ఆనోభద్రాః క్రతవోయన్తు విశ్వతః (ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)*

## ఈ సంచికలో...

1. భారతదేశంలో పట్టణ ప్రణాళికలు, కార్యక్రమాలు, అవకాశాలు : ఒక సింహావలోకనం 5
ఆర్.బి.భగత్

2. మురికివాడలు లేని భారత్ స్వీకరించవలసిన ఒక సవాలు 9
డా. అమితాబ్ కుందు,

3. భారతీయ నగరాల్లో గ్రామీణ సమస్యల పరిష్కారం 12
నరేంద్రపాణి

4. స్మార్ట్ నగరాలకోసం ప్రణాళిక ఎక్కడ నుండి మొదలుపెట్టాలి? 15
ఎస్. చంద్రశేఖర్, నిహారిక వెంకటేష్

5. జాతీయత భావ నిర్మాణానికి ఇదే తగిన సమయం 17
యోజన సంపాదకవర్గం

6. పట్టణ ప్రణాళిక సవాళ్లు: నూతన భాష్యం 19
లలితా కామత్

7. ఎబోలా మహమ్మారి 22
నాగశశాంక

8. విశ్వ వీక్షణం – యోజన సంపాదకవర్గం 24

9. విజ్ఞాన విపంచి – ప్రాతూరి పోతయ్య శర్మ 26

10. గంగానది – భారత, బంగ్లాదేశ్ డెల్టాలలో జీవావరణ సుస్థిరత 29
హెచ్.ఎస్.సేన్, దీపాంకర్ ఘొరై

11. భారతీయ నగరాలకు ఆర్థిక ప్రోత్సాహం 33
ఆనంద్ సహస్రనామన్, విష్ణు ప్రసాద్

12. భారతదేశం టిఎఫ్ఎను ఆమోదించాలా? వద్దా? 35
నీలాబ్జ ఘోష్

13. సేవల మెరుగులో పౌరుల భాగస్వామ్యం: బిఆర్‌టిఎస్ అహమ్మదాబాద్ అనుభవం 39
డాక్టర్ మనీషా వర్మ

14. గృహ నిర్మాణంలో వస్తున్న మార్పుల నేపథ్యంలో : రాజీవ్ ఆవాస్ యోజన నుంచి నేర్చుకుంటున్న పాఠాలు! 43
డా. గౌతమ్ భన్

15. నూతన పంథాలో హైదరాబాద్ పోలీస్ వ్యవస్థ 46
ఎ. కుమార స్వామి

16. భారతరత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ 49
జానయ్య చిమట

**ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందజేసేందుకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామి, బెంగాలి, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒడియా భాషలలో వెలువడుతున్న మాసపత్రిక.**

**యోజన (తెలుగు) చందా వివరాలు**

**1 సంవత్సరానికి - రూ. 100/- 2 సంవత్సరాలకు - రూ. 180/- 3 సంవత్సరాలకు - రూ. 250/-**

**మరిన్ని వివరాలకోసం : 040-23310162**

**చందాను మనియార్డరు/డి.డి. ద్వారా పంపవలసిన చిరునామా :** ఎడిటర్, యోజన (తెలుగు),10-2-1, ఎఫ్‌డిసి కాంప్లెక్స్, మహావీర్ హాస్పిటల్ ఎదురుగా, ఏ.సి. గార్డ్స్, హైదరాబాద్ – 500 028 ఫోన్ : 23315288, 23314823

యోజనలో ప్రచురించిన వ్యాసాలలో వ్యక్తపరచిన భావాలు ఆయా రచయితలవే. వారు పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ అభిప్రాయాలను అవి ప్రతిబింబించవు.
యోజనలో ప్రచురించే ప్రకటనలలోని అంశాలు ఆయా సంస్థలు వారి ప్రతినిధులకు చెందినవి. ప్రకటన పాఠం/సారాంశం మూలంగా ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకు యోజన బాధ్యత వహించదు


యోజన

చీఫ్ ఎడిటర్ డెస్క్

# రెండు నగరాల కథ

మహోన్నతమైన హరప్పా నాగరికతలోకి ఒక్కసారి తొంగి చూసి, ఘగ్గర్ నది ఒడ్డున వున్న కాలిబంగా నగరంలో నడుస్తున్నట్లు ఒక్కసారి ఊహించుకోండి. విశాలమైన, పరిశుభ్రమైన వీధులు, ఒక పద్ధతి ప్రకారం చక్కగా నిర్వహించబడుతున్న డ్రైనేజ్ విధానం, రణగొణ ధ్వనులతో ఉన్న నగర జీవితం మీ కళ్ల ముందుకు వస్తుంది. చరిత్ర పూర్వం గొప్ప ఖ్యాతి గాంచిన ఈ మహోన్నత నగర టౌన్ ప్లానింగ్ విధానం ఇప్పటి ప్రభుత్వాలకు కూడా మార్గదర్శకంగా ఉన్నది. ఇప్పుడు రెండు వేల సంవత్సరాలు ఫాస్ట్ ఫార్వార్డ్ చేసి, నేటి గంగా నది తీరం లోని కాశి పట్టణాన్ని, యమునానది తీరంలోని షాజహానాబాద్ (ఢిల్లీ) నగరాన్ని మరింత ముందుకు వెళ్ళి న్యూయార్క్ నగరంలోని సిలికాన్ వ్యాలీని షాంఘై లోని వరల్డ్ ఫైనాన్షియల్ కేంద్రం, మన దేశంలోని బెంగుళూరు సైబర్ సిటీలను గర్వంగా వీక్షిద్దాం. నిస్సందేహంగా మన నగరాలు మనం సాధించిన భౌతిక ప్రగతికి తార్కాణాలే! కానీ, దురదృష్టవశాత్తూ, వాటి అడుగున కంటికి కనిపించని అందరికీ అందని ప్రగతి ఫలాలు, వేర్పాటువాదం, అపరిశుభ్రత, బాధలవంటి శాపాలు కూడా ఉన్నాయి. ఆధునిక నగరాలు, పట్టణాలన్నింటిలో ఇలాంటి చెడు ఫలాలు మామూలే! ఆకాశాన్నంటే హర్మ్యాల నీడలో మురికివాడలు ఉన్నాయి. ఆధునిక కార్యాలయాల/వాణిజ్య కేంద్రాల తళుకుబెలుకుల చాటున ఫుట్‌పాత్‌లపైననే, ఎండనకా, వాననక, వేడి, చలి వంటి ప్రకృతి వైపరీత్యాలనుండి రక్షణ లేకుండా నిద్రించే అభాగ్యులు, కొన్నిచోట్ల రాత్రి నిద్రలోనే మోటారు వాహనాల కింద నలిగి చనిపోయే అభాగ్యుల వార్తలు ఎన్నో! ఇలాంటివి ముంబై నగరంలోనే కాదు, అన్నీ ఆధునిక అభివృద్ధి చెందిన నగరాలలోనూ కనపడే/వినపడే దృశ్యాలే! అంతేకాదు, రోజువారీ నిత్యవసరమైన తాగునీటికోసం, స్వచ్ఛమైన గాలి కోసం, కొద్దిపాటి ఏకాంతంకోసం వెంపర్లాడే ప్రాంతాలే మన నగరాలు.

మన భవిష్యత్తు నగరాలలోనే ఉన్నదనటంలో సందేహం ఏమీ లేదు. కానీ, చరిత్రలో మన ఆర్థిక అభివృద్ధి అంటే నగరాల వృద్ధి సహజము, అనివార్యమే కాదు, ఆవశ్యకం కూడా! అందుబాటులో ఉండే అవకాశాలను/స్థలాన్ని తగ్గించి ఉత్పాదక శక్తులను మరింత దగ్గరకు చేర్చి ప్రగతి రథ చక్రాలను నడిపిస్తుంది. అయితే, ఈ మన ఆధునిక నగరాలు ఉత్పాదకతకు, ఉత్పత్తి, కార్యకలాపాలకు కేంద్రాలుగా భాసిల్లాలంటే అతి జాగ్రత్తగా ప్రణాళికలు రచించాలి. ఇటువంటి ప్రణాళికా రచనా కేవలం బయటి నుండి మాత్రమే సరికాదు, సజీవ ప్రగతి అవకాశాలను అన్వేషించి, వాటిని ఆధునిక నగర జీవనానికి అన్వయం చేస్తే భవిష్యత్ పట్టణాల బ్లూప్రింట్ మన కళ్ళముందు వుంటుంది. నేడు మనం చూస్తున్న నగరీకరణ ఇలాంటిదే! నిజానికి నేటి పట్టణ ప్రణాళికకు ఇలాంటి పక్కా ప్రణాళికతో ప్రకృతి ఆటుపోట్లను తట్టుకున్న నగరాల చరిత్రే మూలాధారం. ప్రజల సుఖమయ జీవనానికి వారు రూపొందించిన ప్రణాళికాలే నేటి మన పట్టణ ప్రణాళికకి మార్గదర్శకం. అయితే, ఇలాంటి సుఖమయ జీవన ప్రణాళికలకు వెనుక చెప్పలేని ప్రమాదాలు, ప్రాణనష్టం, నేరాలు, కుటుంబాల విచ్ఛిన్నము వంటి ఎన్నో విషాద పోరాటాలు కూడా ఉన్నాయి. ఇవన్నీ, మన పట్టణ ప్రణాళికా 'విజయ చిహ్నాలే'!




అవి హరిత నగరాలైనా, జీవ నగరాలైనా, తమ ప్రజలలో ప్రధాన వర్గమైన పేద ప్రజల అవసరాలు, అవకాశాలను కూడా పట్టణ ప్రణాళికలో లెక్కలోకి తీసుకోవాలని నేటి ప్రణాళికా కర్తలు ఆలోచిస్తున్నారు. నగరాలలోని శ్రామికులలో దాదాపు 75 శాతం అసంఘటిత కార్మికులు. ఈ మెజారిటీ వర్గాన్ని మరిచి ప్రణాళికా రచన చేయడమంటే నేల విడిచి సాము చేయడమే! అపజయానికి ఇది దగ్గరి దారి. కనుక మన పట్టణ ప్రణాళికా రచనలో ప్రతి మురికి వాడనూ జాగ్రత్తగా పరిగణనలోనికి తీసుకోవాలి. ఎందుకంటే ఇలాంటి మురికివాడల నుండే నగరాల ప్రాథమిక అవసరాలైన తాపీ మేస్త్రీలు, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు మొదలైన వారందరూ అందుబాటులోకి వచ్చేది! ప్రతి నగరంలోనూ అంతర్లీనంగా అవసరాల, అవకాశాల కొరతతో అసంతృప్తితో రగులుతున్న మరొక నగరం ఉన్నది. ఇలాంటి రెండు నగరాల కథలకు త్వరలో ముగింపు పలకాలి. మనం అనుభవించిన కష్టాలు, బాధలే మన సుఖ జీవనానికి ప్రాతిపదిక కావాలి. ఇది ఎంత త్వరగా అయితే అంతా మంచిది!

*యోజన సంపాదకవర్గం*

# భారతదేశంలో పట్టణ ప్రణాళికలు, కార్యక్రమాలు, అవకాశాలు : ఒక సింహావలోకనం

**పరిచయం:**

సరళీకరణ అనంతరం భారతదేశం యొక్క ఆర్థికాభివృద్ధిలో నగరాలు, పట్టణ కేంద్రాల ప్రాముఖ్యత పెరుగుతూవచ్చింది. ఉదాహరణకు, భారతదేశ స్థూల జాతీయోత్పత్తిలో పట్టణ ప్రాంతాల వాటా 1950-51లో 29 శాతం ఉండగా, 1980-81లో 47 శాతానికి పెరిగింది. ఇది 2007 నాటికి 62 నుంచి 63 శాతానికి చేరింది. 2021 నాటికి 75 శాతం పెరుగుతుందని అంచనా! అంచనా వేసిన జిడిపి వృద్ధి రేటు 9 నుండి 10 శాతం, ప్రాథమిక నగరాలను మరింత నివాసయోగ్యమైనవిగా, సమ్మిళితంగా తయారు చేయడంపై ఆధారపడి ఉంది.

పట్టణీకరణ యొక్క ముఖ్యమైన లక్షణాల్లో రాజకీయాలు మరియు విధానాలను ప్రభావితం చేయడం ఒకటి. ఇప్పటి వరకూ ఉన్న కుల, మత గుర్తింపుల ఆధారంగానూ, పాత రాజకీయాల ఆధారంగానూ ఉన్న వ్యవస్థను సక్రమమైన అభివృద్ధి వైపు నడపాలి. అందువలన, ఒక కొత్త సాధికారత ప్రజలకు చట్టం రూపం ద్వారా అందేలా చేయాలి. కొత్త ప్రణాళికా మార్పులు, పాలనా వ్యూహాలు ముఖ్యంగా పట్టణ ప్రధానంగా ఉన్నాయి. పెరుగుతున్న పట్టణ, గ్రామీణ అంతరాలు, ఆదిమ జాతులు గ్రామీణులుగా కూడా కొనసాగడానికి వీలులేకుండా ఉంది. వీరు ఆర్థిక మరియు సామాజిక వనరులను సమానంగా పొందలేకుండా ఉండడానికి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుంది.

నగరాలు మరియు పట్టణాలు సొంతగా పెరగడం భారతదేశ పట్టణాల చారిత్రక వాస్తవం. కొత్త విధానాలు మరియు కార్యక్రమాలు పెద్ద పట్టణ కేంద్రాలను ప్రభావితం చేశాయి కానీ, చిన్న నగరాలు మరియు పట్టణాలు ప్రభావితంకాలేదు.

ఈ వ్యాసంలో పట్టణ విధానం, ప్రణాళిక మరియు కార్యక్రమాల గురించి సంక్షిప్తంగా చర్చిద్దాం.

**పంచవర్ష ప్రణాళికలు పట్టణ కార్యక్రమాలు మరియు ప్రణాళికలు:**

మొదటి రెండు పంచవర్ష ప్రణాళికల కాలంలో పలు సంస్థలను ఏర్పాటు చేశారు. ఉదాహరణకు, ప్రభుత్వం ఈ కాలంలో టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆర్గనైజేషన్, నేషనల్ బిల్డింగ్ ఆర్గనైజేషన్ అండ్ ఢిల్లీ డెవలప్మెంట్ అథారిటీ వంటి సంస్థలను ఏర్పాటు చేసింది. ఢిల్లీ మాస్టర్ ప్లాన్ ఇతర రాష్ట్రాల్లో నగర ప్రణాళికలకు ఒక నమూనాగా పనిచేసింది. ఈ కాలంలో రాష్ట్రాలు పట్టణ భూ నియంత్రణ కోసం మాస్టర్ ప్రణాళికను తయారు చేయడానికి సహకారం అందించారు.

మూడవ పంచవర్ష ప్రణాళిక (1961-66) భారతదేశ పట్టణాభివృద్ధి ప్రణాళికల్లో ఒక చారిత్రాత్మకమైన మలుపు. ఇది సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిలో నగరాలు మరియు పట్టణాల ప్రాముఖ్యతను గుర్తించింది. అప్పుడే ఇందులో ప్రాంతీయ పట్టణ ప్రణాళికా విధానాన్ని ప్రారంభించాలని సూచించారు. ఇది పట్టణ ప్రాంత భూముల ధరల నియంత్రణ అవసరాన్ని తెలియజేసి, పెద్ద నగరాల మాస్టర్ ప్లాన్ తయారీకి ప్రోద్బలం అందించింది. ఈ మాస్టర్ ప్లాన్ రూపకల్పన రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాల బాధ్యత అని స్పష్టం చేసింది. ఇది కూడా వీలైనంతవరకూ కొత్త పరిశ్రమలు రద్దీగా ఉండే పెద్ద నగరాలకూ దూరంగా ఏర్పాటు చేయాలని తెలిపింది. దీన్ని అమలు చేయడానికి మున్సిపల్ పరిపాలనను బలోపేతం చేసే అవసరం ఉందని చెప్పింది. ఈ కాలంలో రాష్ట్రాలు అధికముగా బ్రిటీష్ పట్టణ ప్రణాళిక నమూనాలను, పద్ధతులను ఆశ్రయించాయి. నిజానికి, మూడవ ప్రణాళిక కాలం దేశంలో పట్టణ విధానం తయారీలో ఒక క్లిష్టమైన దశగా పరిగణిస్తారు. నాలుగో పంచవర్ష ప్రణాళిక (1969-74) మూడవ ప్రణాళికలోని ప్రాంతీయ, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలనే కొనసాగించింది. ఇందులో 72 పట్టణ కేంద్రాలకు అభివృద్ధి ప్రణాళికలు చేపట్టబడ్డాయి. ఢిల్లీ, గ్రేటర్ బాంబే, కలకత్తా చుట్టూ మహానగర ప్రాంతాల విషయంలో ప్రాంతీయ అధ్యయనాలు

**ఆర్.బి.భగత్,** ప్రొఫెసర్ అండ్ హెడ్, డిపార్ట్మెంట్ ఆఫ్ మైగ్రేషన్ అండ్ అర్బన్ స్టడీస్,
ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ పాపులేషన్, ముంబయి. e-mail : rbbhagat@iips.net

ప్రారంభించారు. చండీగఢ్, గాంధీనగర్, భోపాల్ మరియు భువనేశ్వర్ వంటి కొత్త రాష్ట్ర రాజధానుల అభివృద్ధిని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధుల ద్వారా వేగవంతం చేసింది. పట్టణ చట్టాలకు పదును పెట్టాలనీ, పట్టణ అభివృద్ధికి ప్రతిబంధకంగా ఉన్న చట్టాలను సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచించింది. పట్టణ భూపరిమితి చట్టం 1976ను ఐదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో అమలు చేశారు. ఇది కూడా పరిపాలనా సరిహద్దులు దాటుతున్నప్రాంతాలపై శ్రద్ధ తీసుకోవాలని, మహానగర ప్రణాళికాలు తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఈ ప్రణాళిక కాలంలో చెప్పుకొదగ్గ అభివృద్ధి, మహారాష్ట్ర ప్రభుత్వం 1974లో ముంబై మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ యాక్ట్‌ను ఆమోదించడం. అలాగే ముంబై మెట్రోపాలిటన్ రీజనల్ డెవలప్‌మెంట్ అథారిటీ కూడా 26 జనవరి, 1975న ప్రారంభించబడింది. పట్టణ స్థానిక సంస్థల ప్రాజెక్టులు, గృహ నిర్మాణ బోర్డులు మరియు ఇతర సంస్థలకు నిధులు సమకూర్చడానికి హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను (హడ్కో) స్థాపించబడింది. మహానగరాలు మరియు జాతీయ ప్రాముఖ్యతగల నగరాలకు ప్రత్యేక ఆర్థిక నిబద్ధత కల్పించడం నాల్గవ ప్రణాళిక ప్రత్యేక లక్షణాలలో ఒకటి. అలాగే ఇది ఐదవ పంచవర్ష ప్రణాళిక (1974-79)లో కూడా కొనసాగింది. ఇది జాతీయ ప్రాముఖ్యం ఉన్న నగరాలు మరియు కోలకతా, ముంబై మరియు చెన్నైలకు సంఘటిత పట్టణ అభివృద్ధి కార్యక్రమం కింద కేటాయింపులు చేసింది.

ఐదవ ప్రణాళిక వరకు అభివృద్ధి అనేది పెద్ద నగరాలకు అనుకూలంగా ఉంది. పట్టణ మరియు పారిశ్రామిక వికేంద్రీకరణ ప్రణాళిక, తర్వాతి ప్రణాళికల్లో పునరావృతం అయ్యాయి.

ఆరవ పంచవర్ష ప్రణాళిక (1978-83) చిన్న మరియు మధ్య తరహా పట్టణాల (లక్ష కన్నా తక్కువ జనాభా ఉన్నవి) అభివృద్ధి అవసరాన్ని గుర్తించింది. చిన్న మరియు మధ్యస్థ పట్టణాల సమీకృత అభివృద్ధి (IDSMT) విధానాన్ని కేంద్ర ప్రభుత్వం 1979లో ప్రారంభించింది. IDSMT పథకం ద్వారా 96 కోట్లను 200 చిన్న మరియు మధ్యస్థ పట్టణాల ప్రయోజనం లక్ష్యంగా కేటాయించారు.

జాతీయ పట్టణీకరణ కమిషన్ ఆగష్టు 1988లో తన నివేదికను సమర్పించింది, దీన్ని బిల్లు రూపంలో 65వ రాజ్యాంగ సవరణగా 1989లో లోక్ సభలో ప్రవేశపెట్టారు. దీన్ని పట్టణ స్థానిక సంస్థలకు రాజ్యాంగ హోదా మంజూరు చేసే మొదటి ప్రయత్నంగా అభివర్ణించవచ్చు.

రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిలో జోక్యం కలగజేసుకుంటుందనే ఉద్దేశ్యంతో ఈ బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలుపలేదు. ఈ బిల్లును మళ్లీ పార్లమెంట్ ఉభయసభలు ఆమోదించడంతో మార్చి 1993లో అమల్లోకి వచ్చింది. ఇదే 74వ రాజ్యాంగ సవరణ.

ఎనిమిదో ప్రణాళికా కాలంలో మెగా సిటీ పథకాన్ని 1993-94లో ప్రవేశపెట్టారు. ముంబై, కలకత్తా, చెన్నై, బెంగుళూర్, హైదరాబాద్ ఐదు మెగానగరాలు ఇందులో ఉన్నాయి. అలాగే IDSMT పథకంతో చిన్న మరియు మధ్యస్థ పట్టణాల నుంచి పెద్ద నగరాలకు వలసలు మళ్ళించి ఉపాధి కల్పన పెంచడం కోసం మౌలిక అభివృద్ధి కార్యక్రమాలను పునరుద్ధరించడం జరిగింది. అలాగే ప్రాంతీయ ప్రణాళిక చిన్న మరియు మధ్యస్థ పట్టణాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. నిధుల కొరత ఒక పరిమిత కారకమనీ, నిధుల మూలాలు బడ్జెట్ మరియు సంస్థాగత నిబంధనలు దాటాలని గుర్తించారు.

తొమ్మిదవ ప్రణాళికా (1997-2002) రాష్ట్ర పట్టణీకరణ వ్యూహం వివిధ పట్టణ అభివృద్ధి కార్యక్రమాల మధ్య సమన్వయం ఏర్పరచాలని కోరింది. ఎనిమిదో ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాలు తొమ్మిదవ ప్రణాళికలో కూడా కొనసాగిస్తున్నప్పటికీ, వికేంద్రీకరణ, పట్టణ స్థానిక సంస్థలకు ఆర్థిక స్వయంప్రతిపత్తి మార్కెట్ ఆధారిత చర్యల ద్వారా పోటీతత్వాన్ని మరియు సామర్థ్యాన్ని ప్రోత్సహించారు. గతంలో ఉన్న NRY, UBSP మరియు PMIUPEP వంటి కార్యక్రమాల స్థానంలో ఒక కొత్త కార్యక్రమం స్వర్ణ జయంతి షహరి రోజ్గార్ యోజన (SJSRY)ను 1 డిసెంబర్ 1997 నుండి అమలుచేస్తున్నారు. ఈ కార్యక్రమం రెండు ఉప పథకాలను కలిగిఉంది, అవి పట్టణ స్వయం ఉపాధి కార్యక్రమం మరియు పట్టణ వేతన ఉపాధి కార్యక్రమం. ఇప్పటికే ఉన్న NRY మరియు PMIUPEP లాంటి స్వయం ఉపాధి, వేతన ఉపాధి కార్యక్రమాలను దీనితో అనుసంధానం చేశారు. ఇంకా నేషనల్ స్లమ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (NSDP) అనే కొత్త కార్యక్రమాన్ని 1997లో ప్రారంభించారు. అయితే దీన్ని 2005-06 ఆర్థిక సంవత్సరం నుండి నిలిపివేశారు. చిన్న మరియు మధ్యస్థ పట్టణాల నిధుల కేటాయింపు చాలా తక్కువ గా ఉందని చెప్పడం హాస్యాస్పదం. ఉదాహరణకు IDSMT పథకం అమలులో ఉన్న 904 పట్టణాలకు ఎనిమిదో ప్రణాళిక చివరి వరకు విడుదల చేసిన కేంద్ర సాయం ఇప్పటివరకు కేవలం రూ. 283,96 కోట్లు . 2001 జనాభా లెక్కల ప్రకారం మూడు లక్షల కన్నా తక్కువ జనాభా ఉన్న 4500 పట్టణ కేంద్రాలు ఈ పథకానికి అర్హత పొందాయి. కానీ కేటాయింపు ఐదవ వంతు మాత్రమే జరిగింది. ఇటువంటి పరిస్థితులలో ఇవి వృద్ధి కేంద్రాలుగా పనిచేసి పట్టణీకరణ వ్యాప్తికి, తద్వారా దేశంలో ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించడానికి తోడ్పడలేవు.

పదవ పంచవర్ష ప్రణాళిక (2002-2007) పట్టణీకరణ 1980 మరియు 1990 ఆర్థిక సరళీకరణ ఫలితంగా ఆర్థిక వృద్ధిని వేగవంతం చయడంలో కీలక పాత్ర పోషించిన వాస్తవాన్ని గుర్తించింది. ఇది కూడా ఐదు ఎంచుకున్న నగరాల్లో అమలవుతున్న మెగా సిటీ ప్రాజెక్ట్ వంటి కార్యక్రమాలు అంటే చిన్న మరియు మధ్యస్థ పట్టణాల సమీకృత అభివృద్ధి (IDSMT), మరియు యాక్సిలరేటెడ్ అర్బన్ వాటర్ సప్లై కార్యక్రమం (AUWSP)లు పరిమిత విజయాన్నిమాత్రమే సాధించాయని గుర్తించింది. గతంలోని కేంద్ర సాయం, బడ్జెట్ కేటాయింపులు రెండు,

అసమగ్రంగానూ మరియు అసంతృప్తిగానూ ఉన్నాయని గుర్తించారు. దీనికి విధానపరమైన కారణాలు, పరిమిత బడ్జెటు కేటాయింపులు కారణం. IDSMT, మెగా సిటీ ప్రాజెక్ట్ వంటి మౌలిక తోడ్పాటు అందించే పథకాలను, ఏ మద్దతు లేకుండా వదిలేశారు. ప్రణాళికను అమలు చేసే సంస్థలకు నిధులు విడుదల చేయడంలో రాష్ట్ర స్థాయి జాప్యాలతో NSDP యొక్క పనితీరు సంతృప్తికరంగా లేదని పదవ ప్రణాళిక గుర్తించింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలకు ఆశ్రయం కల్పించేందుకు వాల్మీకి-అంబేద్కర్ ఆవాస్ యోజన(VAMBY) అనే కార్యక్రమాన్ని 2001-2002 లో ప్రారంభించారు. నగరం యొక్క పరిమాణాన్ని బట్టి ఈ ఇళ్ళకు యూనిట్‌కు రూ. 20 నుండి 30 వేల వరకు రాయితీ అందించారు. అభివృద్ధి అధికారులు, రాజకీయ సంస్థలు మరియు అర్ధ ప్రభుత్వ సంస్థలు పట్టణ స్థానిక సంస్థలకు (ULBs) ఒక సహాయక పాత్రతో పాటు భాగస్వామ్యం అవసరమనే వాస్తవాన్ని అంగీకరించారు. మొత్తంమీద, ప్రజాస్వామ్య పటిష్ఠత మరియు సంస్థాగత నిర్మాణం లేకుండా పట్టణ అభివృద్ధి లక్ష్యం సాధించలేమని పదవ ప్రణాళిక గుర్తించింది.

పదకొండవ పంచవర్ష ప్రణాళిక (2007-12)లో పట్టణ విధానం మరియు కార్యక్రమాలలో కొన్ని వినూత్న మార్పులు ప్రవేశపెట్టారు. అవి ఇలా ఉన్నాయి.

- సామర్థ్యం పెంపు, మెరుగైన ఆర్థిక నిర్వహణ ద్వారా పట్టణ స్థానిక సంస్థల బలోపేతం.
- నిబంధనల సడలింపు భూమి యొక్క అభివృద్ధి ద్వారా నగరాల్లో సామర్థ్యం మరియు ఉత్పాదకతను పెంచడం.
- పట్టణ మౌలిక రంగాలపై ప్రభుత్వ రంగ గుత్తాధిపత్యం ఉపసంహరణ, మరియు ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం సృష్టించడం.
- ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ పనితీరును పర్యవేక్షించేందుకు స్వయం ప్రతిపత్తితో కూడిన శాసనాత్మక వ్యవస్థను రూపొందిచడం.
- దారిద్ర్యాన్ని తగ్గించడం.
- సాంకేతికత, సృజనాత్మకతను ( టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్) పెద్దస్థాయిలో ఉపయోగించడం.

పట్టణ అభివృద్ధి వ్యూహాలను పునరుజ్జీవింప చేయడానికి, కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన 63 నగరాల్లో డిసెంబర్ 2005 నుంచి జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువల్ మిషన్ (JNNURM) ప్రారంభమైంది. ఇది పట్టణ మౌలిక సదుపాయాలు, సేవల సమీకృత అభివృద్ధిపై దృష్టి సారించింది. దీని ద్వారా గృహ నిర్మాణం, నీటి సరఫరా, పారిశుద్ధ్యం, రోడ్లు, పట్టణ రవాణా, అంతర/ పాత నగర ప్రాంతాల అభివృద్ధికి, పట్టణ పేదలకు ప్రాథమిక సేవల కల్పనకు ఉద్దేశించింది. మెగా సిటీ IDSMT, NSDP మరియు VAMBAY వంటి పూర్వ కార్యక్రమాలను దానిలో విలీనం చేశారు.

జెఎన్ఎన్‌యుఆర్ఎం పథకం రెండు విస్తృత భాగాలుగా విభజించబడింది. (i) పట్టణ మౌలిక సదుపాయాలు మరియు పరిపాలన ఉప మిషన్ (సబ్ మిషన్ ఆన్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ గవర్నెన్స్(UIG) (ii) పట్టణ పేదరికం ఉప మిషన్ (సబ్ మిషన్ ఆన్ అర్బన్ పూర్ (BSUP)). ఈ సబ్ మిషన్ ప్రారంభంలో 63 నగరాల్లో అమలవుతోంది. మిషన్ అమలులో లేని నగరాలు, పట్టణాల్లో పట్టణ చిన్న మరియు మధ్యస్థ పట్టణాల మౌలిక సదుపాయాల పథకం (UIDSSMT) మరియు సమీకృత గృహ, మురికివాడల అభివృద్ధి కార్యక్రమం (IHSDP) ఉన్నాయి. గృహ నిర్మాణ మరియు పట్టణ పేదరిక నిర్మూలన మంత్రిత్వ శాఖ (MoHUPA) BSUP మరియు IHSDP కార్యక్రమాలకు నోడల్ మంత్రిత్వశాఖగా వ్యవహరిస్తోంది. ఈ పథకాలు కూడా పారిశుధ్యం, నీటి సరఫరా, మురుగునీటి, ఘన వ్యర్థాలు పారవేయడం వంటి ఇతర సాధారణ సేవలకై ఉద్దేశించినవి. మరోవైపు, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (MoUD) జెఎన్ఎన్‌యుఆర్ఎం పథకం కింద ఉన్న UIG మరియు UIDSSMT కార్యక్రమాలను పర్యవేక్షిస్తోంది.

జెఎన్ఎన్‌యుఆర్ఎం పథకం కింద సిటీ డెవలప్‌మెంట్ ప్లాన్ (CDP) రూపొందించి నగర అభివృద్ధి కోసం ఒక దీర్ఘకాల ప్రణాళిక ప్రతి నగరానికీ తప్పనిసరి చేశారు. ఇది కూడా భూపరిమితి చట్టం 1976, లాంటి పట్టణ సంస్కరణలు తేవడానికి అనేక షరతులు విధించింది. ప్రైవేటు రంగం ప్రోత్సాహంతో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) ద్వారా అభివృద్ధి మరియు ప్రాజెక్టుల లక్ష్యాలను నిర్ణయించారు. SJSRY కింద ఉపాధి కల్పన మరియు పేదరిక నిర్మూలనకు, స్వయం ఉపాధి కోసం నైపుణ్యం అభివృద్ధికి పదకొండవ ప్రణాళికలో చొరవచూపారు. స్వయం సహాయక గ్రూపులు మరియు మైక్రో ఫైనాన్స్ సంస్థలకు ప్రాధాన్యత ఇచ్చారు. కేరళలోని కుడుంబశ్రీ నమూనాతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లోని ఉత్తమ కార్యక్రమాలను SJSRY కింద అన్వయించాలని ప్రణాళిక సంఘం 2008లో సూచించింది.

పదకొండవ ప్రణాళిక మధ్యంతర మూల్యాంకనం ద్వారా పట్టణాభివృద్ధి మరియు పట్టణ పునరుద్ధరణ జెఎన్ఎన్యుఆర్ఎం పథకం కింద భారీ నిధులు అవసరం ఉందని తెలిసింది. రూ. 3-4 లక్షల కోట్లు అవసరమవ్వగా జెఎన్ఎన్‌యుఆర్ఎం SJSRY పథకం కింద రూ. 66,000 కోట్లు మాత్రమే ఏడు సంవత్సరాల కాలంలో (2005-2012) కేటాయించారు.

పన్నెండవ పంచవర్ష ప్రణాళిక (2012-2017)లో జెఎన్ఎన్‌యుఆర్ఎం పథకాన్ని ఏకీకృతం చేసి, పట్టణ సంస్కరణల విస్తృత పాత్ర గుర్తించారు. పన్నెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో జెఎన్ఎన్‌యుఆర్ఎం పథకాన్ని క్రింది విధంగా సవరించారు.

1. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ గవర్నెన్స్ (UIG)
2 రాజీవ్ ఆవాస్ యోజన (ఆర్ఏవై)

3. రాజీవ్ ఆవాస్ యోజన కిందకు రాని మురికివాడల పునరావాసం.

4 సామర్థ్యం పెంపు.

అయితే, ఈ కార్యక్రమం అమలుకు అనేక అడ్డంకులున్నాయి. అసంపూర్తి సంస్కరణలు మరియు ప్రాజెక్ట్‌ల అమలులో జాప్యం గుర్తించారు. ప్రాజెక్టుల స్థలాల కేటాయింపు, వివిధ నియంత్రణ అధికారుల ఆమోదం పొందడంలో ఆలస్యం అభివృద్ధిలో జాప్యానికి ఇతర కారణాలుగా ఉన్నాయి. అనేక నగరాలలో పట్టణ ప్రణాళికలను ఇంకా ప్రారంభించాల్సి ఉంది. ప్రైవేటు భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తేలింది. పట్టణ శివార్లు ప్రణాళికలకు దూరంగా ఉండి పోయాయి.

రాజీవ్ ఆవాస్ యోజనను రెండు సంవత్సరాలకై ఒక పైలట్ ప్రాజెక్టుగా, భారతదేశాన్ని ఒక మురికివాడలు లేని దేశంగా సృష్టించే యోచనతో 2 జూన్, 2011 న ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం 3 సెప్టెంబర్, 2013న 2013-2022 వరకు RAY ప్రణాళికను ఆమోదించారు. ఈ పథకం ప్రత్యేకంగా మురికివాడల అభివృద్ధి మరియు నివాసితులకు హక్కులు కల్పించి, భారతదేశం యొక్క వేగవంతమైన పట్టణీకరణ వల్ల మరిన్ని మురికివాడలు ఏర్పాటు కాకుండా చూడటం లక్ష్యం. ఈ పథకం ప్రణాళిక, ప్రణాళికేతర , రాష్ట్ర మరియు నగరం ప్రభుత్వాలు, నోటిఫై లేదా నోటిఫై కానీ, కేంద్ర ప్రభుత్వం లేదా దాని సంస్థలకు చెందిన భూములు, పార్లమెంట్, రాష్ట్ర ప్రభుత్వం లేదా స్వతంత్ర సంస్థల స్థలాల్లో ఉన్న నగరాల్లోని అన్ని మురికివాడలకు వర్తిస్తుంది.

SJSRY కింద పట్టణ పేదరికం తగ్గింపు మరియు ఉపాధి కల్పన కార్యక్రమాన్ని పన్నెండవ ప్రణాళికా కాలంలో నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్ కింద పునరుద్ధరించడానికి ప్రతిపాదించారు.. దీని ప్రాథమిక లక్ష్యం పట్టణ పేదల ఉపాధి అవకాశాలు పెంచడంవల్ల సామర్థ్యాలను మరియు నైపుణ్యాలు పెంపొందించడం.

రాజ్యాంగం 74 వ సవరణ ద్వారా సంక్రమించిన అధికారాలను రాష్ట్ర ప్రభుత్వాలు ULBలకు పూర్తి స్థాయిలో బదిలీచేయలేదని నిపుణులు గుర్తించారు. పట్టణ ప్రాంతాల్లో వివిధ కార్యక్రమాలు ఒకే నియంత్రణ మరియు యాజమాన్యం క్రిందకు రాని కారణంగా విజయవంతం కాలేదు.

**పట్టణ పరిపాలన మరియు ప్రణాళిక: ముందడుగు**

భారతదేశం యొక్క ప్రణాళిక ప్రక్రియ కేంద్రీకృత, ఎగుడుదిగుడు, ప్రాధాన్యతలతో ఉంది. పట్టణ గృహ, నీటి సరఫరా, పారిశుద్ధ్యం, మురికివాడల అభివృద్ధి, పట్టణ మౌలిక సదుపాయాలు, మెగా నగరాలు మరియు చిన్న మరియు మధ్యస్థ పట్టణాలపై ప్రధానంగా దృష్టి సారించింది. పట్టణ అభివృద్ధి ప్రణాళిక రాష్ట్రానికి సంబంధించిన విషయం, దీని కోసం రాష్ట్రాలు సమీకృత పట్టణ అభివృద్ధి వ్యూహం మరియు ప్రణాళిక గురించి ఆలోచించడం లేదని తెలుస్తున్నది. రాష్ట్ర ప్రణాళికా కమిషన్ / బోర్డ్ అరుదుగా రాష్ట్రంలో పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టిసారిస్తాయి. ఇవి భారత ప్రణాళికా సంఘం సూచనలపై ఆధారపడి ఉన్నాయి. మరోవైపు పట్టణాభివృద్ధి అనేది పట్టణ ప్రాంతాల్లో నిరంతరం నీరు, పారిశుధ్యం, ఎల్పీజీ సౌకర్యాల కల్పనా, ట్రాఫిక్, గాలి మరియు నీటి కాలుష్యం, మున్సిపల్ వ్యర్థాలు పారవేయడం మరియు శాంతి భద్రతల్లాంటి సమస్యల నిర్వహణపై ఆధారపడి ఉంది. అర్బన్ ప్రణాళిక రాష్ట్ర ప్రభుత్వం మద్దతుతో నడిచే మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు పట్టణ స్థానిక సంస్థలు ద్వారా అమలు జరగాలి. పట్టణ స్థానిక సంస్థలకు స్పష్టమైన విధులు ఆర్థిక వనరులు మరియు స్వయంప్రతిపత్తితో కూడిన అధికారం అవసరం. ULB యొక్క పరిపాలన, నిర్వాహక మరియు సాంకేతిక సామర్థ్యం విస్తరించాల్సిన అవసరం కూడా ఉంది. పట్టణ ప్రణాళికను పట్టణ పాలన నుండి విడదీయడం సాధ్యం కాదని గుర్తించలి. రాజ్యాంగం 74 వ సవరణ ప్రకారం గ్రామాలలోనూ, పురపాలక సంస్థల అంతటా వ్యాపించి ఉన్న నగర పరిధిలో ప్రణాళిక అమలు మెట్రోపాలిటన్ ప్లానింగ్ కమిటీ ద్వారా జరగాలి. భారతదేశంలో పటిష్ఠమైన పట్టణ ప్రణాళిక లోటు తీవ్రంగా ఉంది.చాలా నగరాల ప్రణాళికలు కాలం చెల్లినవి. ఇవి పేదల సమస్యలను ప్రతిబింబించవు. నవీకరించబడినవి కన్సల్టెంట్స్ మరియు సాంకేతిక నిపుణులు తయారుచేసినవైనా సరే. వాస్తవ అర్థంలో ప్రణాళిక అంటే పట్టణవాసులు, వారి అవసరాలకు భాగస్వామయం కలిగి ఉండాలి. వారు పాల్గొనే విధంగా వికేంద్రీకరణ ఉండాలి. రాజ్యాంగం 74 వ సవరణ ప్రకారం ULBలను ప్రజాస్వామ్యయుతం మరియు సాధికారం చేయాలి. నగరం యొక్క మేయర్‌కు పూర్తి బాధ్యతలు కల్పించాలి. పెద్దపెద్ద నగరాలు మేయర్ నేతృత్వంలో ఎన్నికైన స్థానిక ప్రభుత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోగలవు. ఉదాహరణకు లండన్ మరియు న్యూయార్క్ మేయర్ల వారి నగరాల్లో వ్యూహాత్మక పాలనపై నేరుగా బాధ్యత కలిగి ఉంటారు. పట్టణ సంస్థలు శక్తి మరియు వనరులు లేకపోవడంతో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వంటి సంస్థలు వాస్తవంగా రియల్ ఎస్టేట్ ప్రచారం ప్రారంభించాయి. మరోవైపు, నీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు ఆశ్రయం వంటి ప్రాథమిక సేవలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. పట్టణ అభివృద్ధి రాష్ట్రానికి సంబంధించిన విషయం కావడంతో రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణలను పాలనాపరంగా, ఆర్థికంగా అమలు చేయాలి. కొద్దిమంది మూలధనాన్ని పోగుచేయడం కన్నా నగరాలను మానవభివృద్ధి సాధనంగా మనం మరల్చుకోవాలి. ■

# మురికివాడలు లేని భారత్ - స్వీకరించవలసిన ఒక సవాలు

దేశాన్ని మురికివాడల రహితంగా మార్చాలన్న యోచనతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన రాజీవ్ ఆవాస్ యోజన (ఆర్ఏవై) పథకం ఆలోచనకు, ఆచరణకు మధ్య ఎంతో వ్యత్యాసం ఉంది. ఈ పథకం సమాజంలోని వివిధ వర్గాల వారిలో అనేక ఆశలు నింపింది. దేశంలో గూడు లేని పేదలంతా ఈ పథకంతో తమకు తలదాచు కోవడానికి ఇంత నీడ దొరుకుతుందని ఆశపడ్డారు. దేశంలో గృహ రంగంలో కనిపిస్తున్న అభివృద్ధి బుడగ పేలిపోతుందేమోనని అర్ధ దశాబ్ది కాలంగా ఆందోళనగా ఉన్న స్థిరాస్తి వ్యాపారుల లాబీ ఈ పథకంతో రియల్ ఎస్టేట్ రంగానికి ఒనగూడే రాయితీలు, ప్రోత్సాహకాలను గుర్తించింది. అదేవిధంగా బ్యాంకింగ్ రంగం గృహ రుణాల రూపేణా వ్యాపారాభివృద్ధిని కాంక్షించాయి. అన్నింటికంటే ఆశ్చర్యకరంగా ఈ పథకంపై అత్యంత సంతోషం వ్యక్తం చేసినవారు పట్టణ మధ్యతరగతి, సంపన్న వర్గాలు. ఎందుకంటే ఈ పథకం ద్వారా నగరాల్లో మురికివాడలు అదృశ్యమై, పారిశుద్ధ్యం మెరుగుపడి, శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలు పరిష్కారమవుతాయని వీరు తలచారు. ప్రధానంగా మురికివాడల నుంచే ఈ సమస్యలు పుడతాయని భావించేవారికి వారిని అక్కడ నుంచి బలవంతంగా తరలించినా, ఇటువంటి పథకాల ద్వారా ఉద్ధరించినా పెద్దగా అభ్యంతరం ఉండబోదు.

**రాజీవ్ ఆవాస్ యోజన (ఆర్ఏవై) రూపకల్పన, అమలుతీరు**

మూడు దశాబ్దాలుగా దేశంలో అమలవుతున్న పట్టణీకరణ నేపథ్యంలో ఆర్ఏవై పథకాన్ని ప్రత్యేకించి పరిశీలించాల్సి ఉంటుంది. జవహర్‌లాల్ నెహ్రూ పట్టణాభివృద్ధి మిషన్ (జేఎన్ఎన్‌యూఆర్ఎం) దీనికి చక్కని నిదర్శనం. వాస్తవానికి ఇది ఆర్ఏవైకి మూలం కూడా. నగరాలను అందంగా అన్ని సదుపాయలతో (స్మార్ట్‌గా) అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలన్న ఆలోచనలో నుండి వచ్చిందే ఈ ఆర్ఏవై పథకం. ఈ ఆలోచనను మరీ ముఖ్యంగా పట్టణాల్లో అందుబాటులో ఉన్న భూవసతి, మురికివాడల పెరుగుదల, జనాభా, సదుపాయాలను అందిపుచ్చుకునే స్తోమత ఆధారంగా ప్రత్యేకించి ఆర్ఏవైని అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నాలుగు అంశాలు జేఎన్ఎన్‌యుఆర్ఎం/ ఆర్ఏవై పట్టణాల్లో జనాభా పెరుగుదల, అందులోని నిరుపేదలెందరు అనే అంశాలుపై ఆధారపడి ఉంటాయి. ఇవే అంశాలు కింద సూచించిన విధంగా నగరాల్లో ఆర్థిక సమ్మిళిత వృద్ధిని కూడా నిర్దేశిస్తాయి.

**భూ వసతి లభ్యత, వసతి కల్పన**

ఆర్ఏవై అమలులో అతికీలకమైన అంశం ఏమిటంటే గృహవసతికి ఉచితంగా భూమిని అందజేయడం. **ఏదైనా పట్టణం లేదా రాష్ట్రం ఉచితంగా భూమిని కేటాయించలేదంటే కేంద్ర నిధులను అభ్యర్థించే అవకాశం కోల్పోతుంది.** అందువల్ల స్థానిక ప్రభుత్వం దీనికి ఏవిధంగా ఉచితంగా భూ కేటాయింపు జరుపుతుందన్నది ప్రధానాంశం. పట్టణ జనాభాలో 18 నుంచి 20 శాతం మురికివాడల వాసులుంటే, పట్టణ భూవిస్తీర్ణంలో వారు ఆక్రమించింది కేవలం 3 నుంచి 4శాతం మాత్రమే అంటే ఇదేమంత పెద్ద సమస్య కాదని స్పష్టమవుతున్నది! అయితే చాలా వరకూ మురికివాడల స్థిరాస్తి ధరలు ఆకాశాన్నంటే, స్వార్థపరుల కన్నుపడిన పట్టణ నడిబొడ్డు ప్రాంతాల్లో ఉన్నాయన్నది ముఖ్యాంశం. దీనికి సంబంధించి తలెత్తే మరో ప్రశ్న ఆయా భూములు, అక్కడి పేదలందరికీ గృహవసతి కల్పించడానికి యోగ్యమా కాదా అన్నది. ఆర్ఏవై ముఖ్యోద్దేశాల్లో ఒకటి మురికివాడల్లో 75శాతం గృహవసతి యోగ్యమై ఉండాలి. మిగిలిన 25శాతానికి మించని జనాభాను అక్కడి నుంచి తరలించి వేరొక చోట వసతి కల్పించవచ్చు. ఇది కష్టమైన పనేమి కాదు కూడా. మురికివాడల అభివృద్ధికి అదే సరైన పరిష్కారం.

---

**డా. అమితాబ్ కుందు,** అర్థశాస్త్ర ప్రొఫెసర్, వైర్జ్‌బర్గ్ యూనివర్సిటీ, జర్మనీ
e-mail : akundu.jnu@gmail.com

అయితే వాస్తవం మరో విధంగా ఉంది. పట్టణాల్లో కానీ రాష్ట్ర స్థాయిలో కానీ ఆక్రమిత భూములను స్థానిక సంస్థలు తమవిగా ప్రకటించి, గృహ వసతికి పూచీ ఇవ్వవు. మురికివాడలవాసితుల నుంచి ఆ భూమిని స్వాధీనం చేసుకుని స్వప్రయోజనాలకు గానీ, నిధుల సేకరణకు గానీ ఉపయోగించుకోవాలని చూస్తాయి. సాధారణంగా పట్టణాల్లో స్థానిక సంస్థలు మాస్టర్ ప్లాన్‌లో ఉపయోగంలో లేని, ఎవరి యాజమాన్యంలో లేని భూములను గృహవసతికి యోగ్యమైనవిగా గుర్తిస్తారు. అయితే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించే పట్టణాల్లో మాత్రం భూముల యోగ్యతను లాభదాయకత ఆధారంగా నిర్ణయిస్తారు. పట్టణాలకు వెలుపల, భూముల ధరలు తక్కువగా ఉన్న ప్రాంతాలను మాత్రమే వసతియోగ్యంగా నిర్ధారిస్తారు.

భూవసతి అందుబాటులో లేకపోవడం, మురికివాడల అభివృద్ధికి భూముల కేటాయించే విషయంలో భిన్న ఆలోచనలు కారణంగా ఆర్ఏవై పథకం చాలా పట్టణాల్లో మొదలేకాకుండా నిలిచిపోయింది. జేఎన్ఎన్‌యూఆర్ఎం పరిస్థితి కూడా ఇంతే. చాలా సందర్భాల్లో స్థానిక సంస్థలు, నివాసిత సంఘాలు తమ ప్రాంతాల్లో భూ సేకరణ జరపకుండా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాయి. క్షేత్రస్థాయిలో ఇటువంటి స్వార్థపూరిత కారణాల వల్ల జిల్లా అథారిటీ కానీ, పథకం నిర్వాహక ఏజెన్సీలు కానీ భూకేటాయింపు సమస్యలను పరిష్కరించలేకపోతున్నాయి. ఈ సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌ను భాధ్యులను చేయాలని జాతీయ సలహా కమిటీ సూచించింది. అయితే భూముల కేటాయింపులో వసతియోగ్యతకు సంబంధించి సరైన విధివిధానాలను కేంద్రం ప్రకటించకుండా కలెక్టర్ ఈ సమస్యను పరిష్కరించడం దుస్సాధ్యం.

మురికివాడలను వాటి లక్షణాల ఆధారంగా వర్గీకరించడానికి ఎన్ఎస్ఎస్ గణాంకాలు దోహదపడతాయి. వాస్తవానికి రానున్న కాలంలో ఎన్ఎస్ఎస్ సర్వేల్లో కొన్ని ముఖ్యాంశాలను చేరిస్తే మురికివాడల గుర్తింపు మరింత సరళతరమవుతుంది. ఈ గణాంకాల ఆధారంగా ఏదైనా రాష్ట్రంలో ఉదాహరణకు మహారాష్ట్రలో 70శాతం మురికివాడలను నివాసయోగ్యంగా గుర్తించవచ్చు. మహారాష్ట్ర మాత్రమే కాకుండా మరే రాష్ట్రమైనా ఆర్ఏవై కింద నిర్దేశించిన విధంగా కాకుండా తక్కువ మురికివాడలను గుర్తించి భూకేటాయింపుల నుంచి తప్పించుకునే అవకాశం లేకుండా నిరోధించవచ్చు. కొన్ని పట్టణాల్లో 65 శాతం అయితే ఇతర పట్టణాల్లో 75 నుంచి 80 శాతం వరకూ మురికివాడలను అభివృద్ధి పరచవచ్చు. కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో దీనికి సంబంధించి గట్టి విధివిధానాలను రూపొందించకపోతే స్థానికయంత్రాంగం మురికివాడలను కేవలం 25 నుంచి 30 శాతం మాత్రమే అభివృద్ధికి వీలైనవని చెప్పి చేతులు దులుపుకొనే అవకాశమున్నది. సరైన మార్గదర్శకాలు లేకపోతే భూకేటాయింపు సమస్యలను పరిష్కరించలేకపోగా, చట్టపరమైన చిక్కుల్లో ఇరుక్కునే అవకాశం కూడా ఉంది. అందువల్ల ఈ సమస్యను పరిష్కరిస్తే 75 శాతం మురికివాడలను అభివృద్ధి పరచవచ్చు. స్థానిక సంస్థలు తమ లాభాల కోసం సదరు భూములను కైంకర్యం చేయకుండా, మరీ ముఖ్యంగా ఆ భూములను వాణిజ్య ప్రయోజనాలకు వ్యాపారుల పరం చేయకుండా నిరోధించాల్సి ఉంది.

**అర్హులైన లబ్దిదారుల గుర్తింపు**

భూముల లభ్యత, కేటాయింపు ఒకరకమైన ప్రశ్నలు లేవనెత్తగా, గృహ లబ్దిదారుల గుర్తింపు మరో ప్రధానమైన ప్రశ్నగా ముందుకు వస్తున్నది. సబ్సిడీ ఇళ్ల కేటాయింపునకు లబ్దిదారుల గుర్తింపు ఆర్ఏవైలో కీలకమైన అంశం. మురికివాడ వాసితుల్లో ఎవరిని అర్హులుగా గుర్తించి ఇంటి పట్టా అందించాలో నిర్ధారించేదెలా? కొన్ని పౌర సంఘాలు, ఎటువంటి ప్రాతిపదిక లేకుండా మురికివాడల్లో నివసించే వారందరినీ ఇళ్లు కేటాయింపులకు అర్హులుగా గుర్తించాలనే డిమాండ్ చేస్తున్నాయి. ఇక్కడో విషయం గుర్తించాలి. మురికివాడల్లో శక్తివంతమైన భూ మాఫియా తిష్టవేసుకుని కూర్చుని, అక్కడ అనధికారికంగా తమ మనుషులను లబ్దిదారులుగా ప్రవేశపెట్టి ఆ భూమిని తన్నుకుపోయే అవకాశం లేకపోలేదు. అందువల్ల **అర్హుల గుర్తింపునకు ఏదైనా ప్రాతిపదికను నిర్ధారించాల్సి ఉంది. ఈ బాధ్యతను ఒక ప్రభుత్వ ఏజెన్సీకి అప్పగించి వోటరు కార్డు, రేషన్‌కార్డు, ఆధార్ కార్డు వంటి గుర్తింపు పత్రాలను తప్పనిసరి చేస్తే ఈ పథకం అసలు ఉద్దేశ్యమే దెబ్బతినే అవకాశం ఉంది.** ఎందుకంటే చాలా మురికివాడల్లో ప్రజలకు దశాబ్దాలుగా ఇవేవీ అందుబాటులో లేవు.

అయితే దీనికి సంబంధించి 1990ల్లో మహారాష్ట్ర ప్రభుత్వం, ముంబై మున్సిపల్ కార్పొరేషన్ తోడ్పాటుతో సొసైటీ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఏరియా రిసోర్స్ సెంటర్స్ (స్పార్క్) ప్రశంసనీయమైన విధి నిర్వహించింది. మురికివాడ నివాసితుల గుర్తింపునకు వారి చిరునామాకు వచ్చిన లేఖలు, భూ బదలాయింపు పత్రాలు, చిరునామా కలిగిన మెడికల్ బిల్లులు వంటి 16-17 గుర్తింపు పత్రాలను ఏర్చి కూర్చి వాటిని పరిశీలనకు తగినవిగా పేర్కొంది. అయితే ఈ పత్రాలేవీ లేకపోయినా కనీసం 20 మంది నివాసితులు ఒక కుటుంబాన్ని ఆ ప్రాంతంలో కొంతకాలంగా నివసిస్తున్నట్టు ధ్రువీకరించినా, వారిని అర్హులుగా గుర్తించవచ్చని సూచించింది. మున్సిపల్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది, పౌరసంఘాల ప్రతినిధులు ఉమ్మడిగా నిర్వహించిన సర్వే ఫలితంగా ఇటువంటి నిర్ధారణ సాధ్యమైంది. సంబంధిత ప్రతినిధులంతా సంతకం చేసి అర్హులైన లబ్దిదారులకు పట్టాలివ్వడం దీనికి హేతుబద్ధతను చేకూర్చింది.

ఇటువంటి సర్వేలో అర్హుడైన లబ్దిదారును గుర్తించడానికి సదరు కుటుంబం మురికివాడలో ఎంతకాలంగా నివసిస్తోందన్న కాల

నిర్ణయం ముఖ్యం. అంతేకాకుండా ఎటువంటి పత్రాలు లేని చోట లబ్ధిదారుల గుర్తింపునకు నిబంధనల సడలింపు, వివిధ వర్గాల తోడ్పాటు అవసరం. అదేవిధంగా వివిధ ప్రభుత్వ విభాగాల జోక్యంతో చట్టపరమైన దన్ను కూడా అవసరం. స్థానిక సమాజం భాగస్వామ్యం మరీ ముఖ్యం. దురదృష్టవశాత్తూ జేఎన్ఎన్‌యూఆర్ఎం/ఆర్ఏవై సర్వేల నిమిత్తం పెద్ద ఎత్తున నిధులు వెచ్చించాల్సివచ్చింది. సర్వేకు సంబంధించి ప్రశ్నల రూపకల్పన, గుర్తింపు పత్రాల నిర్ధారణ నిమిత్తం సమావేశాల ఏర్పాటు కొంతవరకు సరైనదే. అయితే పలు పట్టణాల్లో ఎటువంటి పత్రాలు, విధివిధానాలు లేకుండానే రాజకీయ, పాలనాపరమైన కారణాలతో ఎడాపెడా సర్వేలు నిర్వహించారు.

### గృహవసతి పొందే సామర్థ్యం

లబ్ధిదారుల అర్హతకు ఓ ప్రాతిపదికను నిర్ధారించడానికి బ్యాంకుల తోడ్పాటు కూడా అవసరమే. దీపక్ పరేఖ్ కమిటీ ( కమిటీ ఫర్ ఎఫోర్డబుల్ హౌసింగ్, మినిస్ట్రీ ఫర్ హౌసింగ్ అండ్ అర్బన్ పావర్టీ ఎలివేషన్, 2004) గృహ వసతి పొందే సామర్థ్యాన్ని చాలా సరళంగా నిర్వచించింది. ప్రస్తుత ధరల ప్రకారం ఒక కుటుంబం కనీసం రుణ వాయిదాల కింద రూ. 3000 నెలసరి మొత్తం చెల్లించాల్సి ఉంటుందని కమిటీ నిర్ధారించింది. అయితే అత్యంత వివాదాస్పదమైన దారిద్ర్య రేఖ కొలమానం (రోజుకు రూ. 32 ఆదాయం) పరిగణనలోకి తీసుకుని వినియోగధరల సూచీ ప్రకారం లెక్కగడితే దారిద్ర్యరేఖపై ఉన్న కుటుంబ నెలసరి ఆదాయం కనీసం రూ. 6500. చిన్న పట్టణాల్లో ఇది రూ. 5800 నుంచి రూ. 6000 వరకు ఉండవచ్చు. ఇది నేటి ధరలకు ఏమాత్రం సరిపోయే ఆదాయం కాదు. ఇప్పటికీ పట్టణ నివాసితుల్లో 20శాతం మంది ఇటువంటి అరకొర ఆదాయంతోనే బతుకులీడుస్తున్నారు. నెలసరి రూ. 3000 రుణ వాయిదాలు చెల్లించే స్తోమత వీరికి లేదు. అందుకే ముఖ్యంగా ఈ పథకం అమలుకు అల్పాదాయ వర్గాలపైనే ప్రధానంగా దృష్టి నిలపాలి.

వాస్తవంగా లెక్కకడితే పేదలు ఇంత మొత్తం రుణ వాయిదాలు కట్టలేరు. 2009–10 జనాభా లెక్కల ప్రకారం వినియోగ వ్యయానికి సంబంధించి ఎన్ఎస్ఎస్ గణాంకాలను పరిశీలిస్తే పట్టణ ప్రాంతాల్లో 30 శాతం దిగువ స్థాయి జనాభా రుణ చెల్లింపుల సామర్థ్యం రూ. 850కి మించదు. ఇది వారి ఆహారేతర వ్యయానికి దాదాపు సమానం. ప్రస్తుత ధరల సూచీ ప్రకారం సవరించినా కూడా అది రూ. 1000 మాత్రమే. అందువల్ల లబ్ధిదారుల అర్హతకు రుణ చెల్లింపుల సామర్థ్యాన్ని రూ. 2800 నుంచి రూ. 3000గా నిర్ణయిస్తే గృహవసతి అవసరమైన అసలు లబ్ధిదారులను ఈ పథకానికి దూరం చేస్తుంది. కానీ రూ. 1000 కనీస వాయిదాలపై పట్టణ ప్రాంతాల్లో పేదలకు గృహ వసతి కల్పించడం సాధ్యమయ్యే పని కాదన్నదీ స్పష్టమే. అలాగే బ్యాంకుల తోడ్పాటు లభించడం కూడా కష్టమనుకుంటే ఆర్ఏవై కింద నిర్మించే ఇళ్ల విస్తీర్ణాన్ని గణనీయంగా తగ్గించి 120 చదరపు అడుగులకు పరిమితం చేయాల్సి ఉంటుంది. కనీసం ఆమోదయోగ్యమైన రీతిలో 180 చదరపు అడుగుల్లో ఇళ్లు అందివ్వాలంటే అదనపు వడ్డీ, నగదు సబ్సిడీ భరించాల్సి ఉంటుంది.

### ప్రత్యేకించిన పట్టణీకరణ

జేఎన్ఎన్‌యూఆర్ఎం అమలైన 65 పెద్ద పట్టణాల్లో 2011 జనాభా లెక్కలు, ఎన్ఎస్ఎస్ 69వ రౌండ్ గణాంకాలను బట్టి చూస్తే (ఎ) జనాభా వృద్ధి మందగించడం (బి) ముఖ్యంగా పట్టణ జనాభాలో మురికివాడల వాటా గణనీయంగా తగ్గడం గమనించవచ్చు. పట్టణాల్లో మురికివాడలను తొలగించి, శివారు ప్రాంతాల్లో వారికి ఆవాసం కల్పించడం వంటి చర్యలే దీనికి కారణం. దుర్భర స్థితిలో ఉండి, ప్రాథమిక సదుపాయాలు సైతం అందని మురికివాడలను కూల్చివేయడం ద్వారా నివాసితుల జీవన ప్రమాణాలను పెంచవచ్చు. వారికి మరింత మెరుగైన వసతి సదుపాయం కల్పించి పౌర సదుపాయాలన్నీ అందేలా చూడవచ్చు.

ఏ జనాభా సూచికల ప్రాతిపదికన చూసినా ఈ 65 జెఎన్ఆర్‌యూఎం పట్టణాలు ప్రత్యేకత చాటుకుంటున్నాయి. ఇక్కడ జనాభా వృద్ధి తగ్గుదలతో పాటు గుర్తించదగ్గ స్థాయిలో పేదరికం కూడా తగ్గింది. అయితే ఈ తగ్గుదలను జనాభాలో సంతానోత్పత్తి తగ్గుదల, మరణాల పెరుగుదలతో ముడిపెట్టలేం. కొంతమేరకు ఆయా పట్టణాల్లోకి వలసలు తగ్గుముఖం పట్టడం కూడా దీనికి కారణంగా చెప్పుకోవచ్చు. పది లక్షలకు మించిన జనాభాలో పేదరికం కూడా తగ్గుముఖం పట్టిందనడానికి ఎన్ఎస్ఎస్ సర్వేలు ప్రబల నిదర్శనగా నిలుస్తాయి.

### ఆర్ఏవై కార్యాచరణపై ఓ దృక్కోణం

మహానగరాల్లో కంటే చిన్న, మధ్యతరహా పట్టణాల్లో మౌలిక వసతుల కొరత ఉండి, కనీస సదుపాయాల్లేని జనాభా పెరుగుదల తీవ్రంగా ఉందనే విషయాన్ని విధాన రూపకర్తలు, యంత్రాంగం గుర్తిస్తున్నారు. ఆయా పట్టణాల్లో విద్యుత్ కొరత, తాగునీరు, పారిశుద్ధ్య స్థితిగతులను మెరుగుపరిచే దిశలో వారు పాలకులపై ఒత్తిడి పెంచాల్సి ఉంటుంది. అందుకోసం వారు మహానగరాల నుంచి దృష్టిని మళ్లించి చిన్న, మధ్యతరహా పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు జేఎన్ఎన్ఆర్‌యూఎం, ఆర్ఏవై పథకాలను ఉద్దేశించాల్సి ఉంటుంది. ఇందుకోసం 2011 జనాభా లెక్కల్లో సరికొత్తగా 2800 పట్టణాలను గుర్తించడం జరిగింది. ఇందులో చాలా వాటిల్లో వ్యవసాయేతర ఆర్థిక కార్య కలాపాలు పెరిగాయి. మౌలిక వసతుల పరంగా కొంత తోడ్పాటు అందితే తప్ప అవి భవిష్యత్తులో వృద్ధి కేంద్రాలుగా ఇతర పట్టణాలతో పోటీపడలేవు. పైగా పట్టణీకరణ జాబితా నుంచి అదృశ్యం కాగలవు.

*తరువాయి 16వ పేజీలో...*

# భారతీయ నగరాల్లో గ్రామీణ సమస్యల పరిష్కారం

**భా**రతదేశ ప్రణాళిక విధానాల చర్చ పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య స్పష్టమైన సరిహద్దులను ప్రతిఫలిస్తోంది. 1970లలో భారత విధాన రూపకర్తలు పట్టణ పక్షపాత ధోరణితో వ్యవహరించారు. అయితే ఇటీవలి రూపకర్తలు గ్రామీణ పక్షపాతం వహిస్తున్నారని తెలుస్తోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో ఆ అంతరాన్ని విశ్లేషిస్తే అవి పూర్తిస్థాయిలో న్యాయబద్ధంగా కనిపించవు. సస్కియా సస్సెన్ అభిప్రాయం ప్రకారం ఆయా(పట్టణ, గ్రామీణ) సరిహద్దులు రెండు విధాలుగా ఉన్నాయి. మొదటిది ఉత్పత్తి, వ్యక్తి సాధనాలకు సంబంధించినవి. రెండు సరిహద్దుల వికేంద్రీకరణ, పరిశ్రమలు నెలకొన్న ప్రాంతంలోగాని, ఇతర ప్రాంతాలలోగాని ఉండడం. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ నగరాల్లో ఈ రెండు సరిహద్దులు కనిపిస్తున్నాయి. పట్టణ ప్రాంతాల్లో ఉపాధిని వెదుక్కొంటు వచ్చేవారు తమతో పాటు గ్రామీణ మూలాల్ని కూడా వెంటతెచ్చుకుంటూ, నగరాల్లో నివాసముంటున్నారు. ఈ క్రమంలో వారు తమ గ్రామీణ సరిహద్దులను తీసుకువచ్చి,నగరంలో స్థాపితం చేస్తున్నారు. భారత నగరాలు, పట్టణాలు తమ సమీప గ్రామీణ ప్రాంతాలను తమలో విలీనం చేసుకుంటున్నప్పుడు,అవి ప్రాంతీయపరంగా విస్తరిస్తూంటాయి. ఈ క్రమంలో గ్రామీణ సరిహద్దులు మాత్రం అలాగే ఉంటూ వృద్ధి చెందుతాయి. నగరంలోగాని, పట్టణంలోగాని విలీనమైన గ్రామాలు దశాబ్దాలు గడిచినా వాటి గ్రామీణ తత్వాన్ని వదులుకోవు. ఫలితంగా నగరాలలో గ్రామీణతత్వం అంతర్లీనంగా ఉంటూనే ఉంది.

భారతనగరాలపై ఈ గ్రామీణ ప్రభావం రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి శాశ్వతం. ఇది ఆయా పట్టణాభివృద్ధి, పట్టణ శివార్ల అభివృద్ధిలపై ఉంటుంది. రెండవది, ఆయా గ్రామీణులు, తమతో వెంటతెచ్చుకునే సాధనసంపత్తి తదితరాలకు చెందింది. ఈ వ్యాసంలో మరోచోట ఉటంకించినట్టుగా ఆయా గ్రామీణ( అంతర్లీనమైపోయిన) ప్రాంతాలలోని ఏ చిన్న పరిణామమైనా పట్టణాభివృద్ధిపై ప్రభావం చూపిస్తోంది. అందుకే ఈ గ్రామీణ భాగాన్ని విస్మరించి, ఏ విధమైన విధానాల రూపకల్పన కుదరదు. ఈ వ్యాసాన్ని క్లుప్తీకరించడానికి ఒకే ఒక నగరం బెంగళూరును దృష్టాంతంగా స్వీకరించడం జరిగింది.

### నగరాల్లో గ్రామాలు

భారతనగరాలన్నింటిలో గ్రామాలు మమేకమైపోతాయనుకోవడం అత్యాశే అవుతుంది. నగరాల్లో వ్యత్యాసాలు ఐ.టి.పార్కుల నిర్మాణం, చిన్న పరిశ్రమల ఏర్పాటులో ప్రతిఫలిస్తోంది. నగరాలలోని పరిస్థితులను నిశితంగా పరిశీలించాల్సిన ఆవశ్యకత ఉంది. ఈ కోణాలలోని తేడాలకు బెంగళూరులో ఉన్న 'గార్మెంట్ల ఎగుమతి' కంపెనీలు ఉదాహరణగా నిలుస్తాయి. మహిళలు మాత్రమే పనిచేసే వీటిలో జీవనస్థితిగతులు వేరేగా ఉంటాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్(ఎన్ఐఎఎస్), బెంగళూరు 2009లో నిర్వహించిన సర్వే ఈ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోనికి తెచ్చింది. ఈ మహిళలు సంపాదించే ఆదాయం వారిని దారిద్ర్యరేఖకు ఎగువన నిలబెట్టినా అది వారికి సరిపోదు. అ సంఖ్యాకంగా ఉన్న ఆ మహిళల కుటుంబాలకు సొంత ఇళ్లులేవు. కేవలం అద్దె ఇళ్లకే పరిమితమైన ఆదాయం వారిది.ఆ పరిశ్రమల రంగంలో నెలకొన్న విపరీతమైన పోటీతత్వం ఇత్యాదుల మూలంగా ఈ మహిళా కార్మికులు తరచు కంపెనీలు మార్చుతూ తరలిపోతుంటారు. బెంగళూరులో ఉన్న

**నరేంద్రపాణి,** ప్రొఫెసర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్, బెంగళూరు e-mail : narendra.pani@gmail.com

ప్రజారవాణా వ్యవస్థల అత్యధిక కిరాయిల వల్ల వీరు అధికంగా కాలినడకనే ఆశ్రయిస్తారు. నడకదూరం తగ్గించుకోవడానికి గానూ వారు కంపెనీ మారినప్పుడల్లా నివాసాలూ మార్చుతుంటారు. వీరు అద్దె చెల్లించగలిగేది కూడా రేకుతో చేసిన చిన్న ఇళ్లే. వీటికి మంచినీటి కొళాయిలుగాని, మరుగుగాని ఉండవు. మరుగుదొడ్లు ఐదారు ఇళ్లకు కలిపి ఒకటి ఉంటుంది. ఒకే గదిలో ఇద్దరు ముగ్గురు నివసిస్తారు. వీరిలో 31 శాతం మంది ఒకే గదిలో ముగ్గురు చొప్పున నివసిస్తున్నవారే.

నగరం నడిబొడ్డు ప్రాంతాల్లో చౌక అద్దెలుండే ప్రాంతాలు అధికంగా ఉండడమనేది, అస్తవ్యస్తంగా గ్రామీణ జనాభానగరంలోనికి చొరబడడమే. ఇది రియల్ ఎస్టేట్ ఎగుడుదిగుడులకు దారితీస్తోంది. దీని ప్రభావంతో కర్ణాటక ప్రభుత్వం చట్టాలు చేసింది. అవి. 1. కర్ణాటక ఇండస్ట్రీయల్ ఏరియాస్ డెవలప్‌మెంట్ యాక్టు-1966, 2. బెంగళూరు డెవలప్‌మెంట్ అథారిటీ యాక్టు-1976. వీటి ద్వారా భూసేకరణ చేపట్టింది. వ్యవసాయ భూముల్ని సేకరించి పరిశ్రమలకు అందించడానికి కర్ణాటక ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయడం మరింత సులభతరమైంది. బెంగళూరు డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా భూముల్ని సేకరించి నివాస స్థలాలుగా మార్చి, సేకరణ ధరకంటే ఎన్నో రెట్లు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వ్యవసాయ భూములను సేకరించడంతో ఆయా ప్రాంతాలు బెంగళూరులో విలీనమైనట్లే. అంతటితో ఆ ప్రాంతాల వ్యవసాయ కార్యక్రమాలు స్థంభించిపోయాయి.

ఇలాంటి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అందిరికీ ఒకేలా ఉండవు. భూమిలేని వారు వ్యవసాయ కూలీలుగా ఉండి, కార్మికులుగా మారుతారు. వారు భూముల పరిహారానికి అర్హులు కారు. గోల్డ్‌మన్ పేర్కొన్నట్టుగా గ్రామీణ జీవనం నుంచి తొలగేవారు రెండు విధాలు, భూమికోల్పోయి పరిహారం పొందేవారు, భూమిలేని కారణంగా పరిహారానికి నోచుకోక, వ్యవసాయ కూలీ భృతి సహితం కోల్పోయేవారు. దీంతో వారి సంస్కృతిక, సామాజిక జీవన విధానంలో వ్యత్యాసం అనివార్యమవుతోంది.

నిజానికి బెంగుళూరు చుట్టప్రక్కల గ్రామీణ వ్యవసాయ ఆధారిత కుటుంబాలు మరీ అధికంగా లేవు. చిన్న చిన్న కమతాలున్నవారే అధికంగా ఉన్నారు. భూ అధిగ్రహణ దరిమిలా పరిహారం పొందే వారు పరిమిత సంఖ్యలో ఉన్నారు. భూ అధిగ్రహణ ఫలితంగా, వ్యవసాయాధారిత వృత్తులవారు ఉన్నపళంగా వ్యవసాయేతర వృత్తులను ఆశ్రయించాల్సి వచ్చింది. ఎక్కువశాతం మంది తమకు లభించిన అతికొద్ది పరిహారాన్ని పెట్టుబడిగా పెట్టి పట్టణ వృత్తులు (అంటే డ్రైవర్, తదితరాలు)గా రూపాంతరం చెందారు. అలాగే కొందరు తమ సంప్రదాయంగా వచ్చిన పాడి పరిశ్రమను వృద్ధి చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయేతర భూమికూడా ముఖ్యమైనదే. ఈ భూమిలో పేదలకు తక్కువ ధరలకే ఇళ్లు నిర్మించి అందించడం సాధ్యమవుతోంది. అయితే ఇది ఎల్లవేళలా చట్టబద్ధంగా జరుగుతుందని ఆశించలేం. ప్రైవేటు లేఅవుట్ల ద్వారా గ్రామీణ భూమి మాజీ స్వంతదారులు లబ్ధిపొదుతారు. వీరే తక్కువ ధల ఇళ్లనిర్మాణంలో జోక్యం చేసుకుని నాణ్యాతలేని ఇళ్లు నిర్మించడంలో భాగస్వాములవుతారు. నిర్మాణాలకు అనుమతుల కోసం, అనుమతులు రహిత నిర్మాణాల కోసం కూడా వీరు రాజకీయ సాన్నిహిత్యాన్ని పెంచుకుంటారు.

**నగరం వెలుపలి గ్రామం**

నగరానికి, నగరానికి దూరంగా ఉన్న గ్రామాలకు ఖచ్చితమైన సరిహద్దులను నిర్వచిండంలో అనేక విధానాలున్నాయి. మహిళా కార్మికులు తమ భర్తలకు వారసత్వంగా లభించిన భూముల వాటాల ద్వారా గ్రామీణ ప్రాంతాల నుంచి ఆహారధాన్యాలు తెచ్చుకుంటారు. వారి వేషధారణ సైతం గ్రామీణ, పట్టణీకరణతో వారి సంబంధాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రత్యేకంగా చెప్పాటంటే రాత్రిళ్లు వేసుకునే నైట్ గౌన్ పగలు కూడా ధరిస్తూ కనిపిస్తారు. ఇది గ్రామీణ వాతావరణంలో కనిపించదు. ఈ వేషధారణలోనే గ్రామీణతపై నగరీకరణ ప్రభావం లేదా నగరీకణపై గ్రామీణత ప్రభావం తేటతెల్లమవుతోంది. పట్టణాలకు,నగరాలకు వలస వచ్చిన గ్రామీణులపై వారి నివాసా ప్రభావం అధికం. తొలిసారిగా అడుగిడిన వారిపై వీటి ప్రభావం తరచుగా ఉంటుంది. సూక్ష్మ కుటుంబంలో భాగస్వాములు కానివారికి ఉమ్మడి నివాసాలు ఉంటాయి. బెంగళూరులో ఉన్న మహిళా కార్మికులలో 40 శాతం మందికి ఇది వర్తిస్తుంది. ఈ 'ఉమ్మడి నివాసాలు' భార్యా, భర్తలకే కాక వారి ఇంకా దూరపు బంధువులు, ఒకొక్కసారి తమ ఊరివారికి వర్తించేవిధంగా ఉంటాయి. ఈ ఉమ్మడి నివాసాలు వలసరావడానికి ఒక మార్గంగా ఉంటాయి. కానీ గ్రామీణ, పట్టణ నివాసాలను అనుసంధానించేవిగా మాత్రం ఉండవు. మహిళా కార్మికులలో తల్లులు పని చేసుకుంటూ వారి పిల్లలను గ్రామీణ ప్రాంతంలో ఉంచడం-పట్టణ గ్రామీణ ప్రాంతాలను కలిపినట్టు ఉంటుంది. ఎన్.ఐ.ఎ.ఎస్. 2009లో నిర్వహించిన సర్వే ప్రకారం గార్మెంట్ పరిశ్రమల్లో పనిచేసే మహిళా కార్మికులు తమ పిల్లల్ని 15 ఏళ్ల వయసు వరకూ గ్రామాల్లోనే ఉంచుతారని వెల్లడైంది. ఇలాంటి

సందర్భాల్లో పట్టణ గ్రామీణ సరిహద్దులు తరచు చెరిగిపోతుంటాయి. అలాంటి తల్లులు తమ బిడ్డల ద్వారా గ్రామీణ, పట్టణాలకు అనుసంధాన కర్తలవుతున్నారు. గ్రామంలో పిల్లల్ని ఉంచి నగరంలో నివాసం ఉంటున్న తల్లులు లేదా పిల్లలను గ్రూపులుగా విభజించి, విశ్లేషించగా సరిహద్దులను ఎన్నో అంశాలు ప్రభావితం చేస్తున్నట్టుగా తెలుస్తోంది. నగరంలోని విద్యా, ఆర్థిక స్థితి గతులు కారణంగా పిల్లలను గ్రామంలో ఉంచడంలేదు. తల్లుల ఆదాయం, విద్య పిల్లలను గ్రామాల్లో ఉంచడానికి కారణాలు కానేకావు.

గణాంకాలు సహితం వలస మహిళాకార్మికుల జీవితాలలోని అనిశ్చితి, స్థితి గతులను గుర్తించాల్సిన అవశ్యకత ఉందని తెలుపుతున్నాయి. బెంగళూరునగరంలో వారు నివసించిన కాలం, వారు తమ పిల్లల్ని గ్రామీణ ప్రాంతాల్లో వదిలి వెళ్లడానికి కారణాల్లో ఒక అంశంగా కనిపిస్తున్నాయి. ఒక సంవత్సరం లోపు బెంగళూరులో నివసించిన తల్లులకు చెందిన పిల్లలలో 50 శాతం మంది తమ తల్లులతో నివసించడంలేదు. ఐదు నుంచి పది సంవత్సరాల కాలంపాటు నివసించిన తల్లులు పిల్లల్లో ఈ శాతం 16కు పడిపోయింది. బెంగళూరు నగరంలో ఎంత దీర్ఘకాలం పనిచేస్తే పిల్లల్ని గ్రామాల్లో వదిలి పెట్టాల్సిన అవసరం అంత తక్కువగా ఆయా తల్లులకు ఉంటుంది.

బెంగుళూరు నగరంలో ఉన్న ఇబ్బందుల కారణంగా తల్లులు తమ పిల్లల్ని గ్రామాల్లో ఉంచినట్టు కనిపించదు. ఇంట్లో నీటి కొళాయి లేని కారణంగా పిల్లల్ని గ్రామాల్లో వదిలి ఉంచిన దాఖలాలు లేవు. ఎందుకంటే ఈ సౌకర్యం వారికి(ఇంట్లో కొళాయి) గ్రామంలో కూడా లేదు. అయితే తమ నివాస ప్రాంగణంలో మరుగుదొడ్డి ఉండడానికి, పిల్లల్ని గ్రామంలో ఉంచడానికి సంబంధం ఉంటోంది. రాత్రిళ్లు, ఇతర సమయాల్లో తమ పిల్లల్ని ఉమ్మడి మరుగుదొడ్లకు తీసుకుని వెళ్లడానికి తల్లులు ముందుకురావడంలేదు. ఈ నిర్ణయం పిల్లల్ని గ్రామాల్లో ఉంచడానికి దోహదం చేస్తోంది. పనిచేసే మహిళకు ఆమె తల్లిగా ఉన్న సందర్భాల్లో మిగిలిన కుటుంబ సభ్యుల సహకారం అన్ని సామాజిక వర్గాల్లో ఒకేలా ఉండదు. ఇది బెంగుళూరు పట్టణ జీవిత విధానానికి ఒక ఉదాహరణ.

మిగిలిన భారతీయ నగరాల్లో వలే బెంగుళూరు నగరంలో గ్రామీణ ప్రభావం బహుకోణాల్లో ఉంటుంది. ఈ ప్రభావం నగర భౌగోళిక ప్రాంతంతో పాటు దూర ప్రాంత గ్రామాలలో కూడా ఉంటుంది. ఖచ్చితమైన పట్టణ విధానాలు అటు పట్టణ, గ్రామీణ అన్ని సమస్యలను పరిష్కరించగలవు. ■

## బెస్ట్ ప్రాక్టీసెస్ - సదాచారాలు

హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ జంట నగరాలలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పనకు ఒక వినూత్న పథకాన్ని ప్రారంభించింది. కేవలం ఒక మిస్డ్‌కాల్‌తో అభ్యర్థులకు తమ అర్హతలకు తగిన ఉపాధిని సూచించడం ఈ పథకం ముఖ్యోద్ధేశ్యము. ఇందుకోసం ఒక సంచార వాహనాన్ని ఇటీవల నగర మేయర్ మహమ్మద్ మజీద్ హుస్సైన్ ప్రారంభించారు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కార్పొరేషన్ మొత్తం దేశంలో ఇది ఒక్కటే. ఒకసారి 040-71012014




నెంబర్ కు ఫోన్ చేసిన అభ్యర్థులకు వారపు పని దినాల్లో తగిన ఉద్యోగం ఇవ్వటానికి ముందుకు వచ్చిన కంపెనీల నుండి ఫోన్ వస్తుంది. ఇటీవల కాలంలో మున్సిపల్ కార్పొరేషన్ జనన ధృవీకరణ పత్రాలను కూడా ఆన్‌లైన్‌లో అందచేస్తున్నది కనుక, నగరంలోని ఐటి కంపెనీలు, ఇతర ప్రైవేట్ కంపెనీల సహకారంతో లక్ష్య సాధనకు వీలవుతుంది. ఇంతకు ముందు తల్లి తండ్రులు జనన ధ్రువీకరణ పత్రాలకోసం కాళ్ళరిగేటట్లు మున్సిపల్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసేవారు. అదే విధంగా కార్పొరేషన్ 24/7 కాల్ సెంటర్ ను కూడా 040-21111111 నెంబర్‌తో ఒక దానిని ఏర్పాటు చేసింది. ఈ ఉపాధి వాహనం ద్వారా డిసెంబర్ చివరినాటికి 12,000 ఉద్యోగాలను ఉచితంగా కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ-వ్యాన్ సేవలు నిరుద్యోగులందరికీ ఉచితంగా అందచేస్తారు. చిన్న చిన్న కంపెనీలు కర్మాగారాలనుండి ఐ.టి. కంపనీల వరకు ఉపాధి కల్పనకు తగిన శిక్షణ ఇచ్చి, ఇంటర్వ్యూకు సంసిద్ధం చేస్తారు. జి.హెచ్.ఎం.సి. లోని ఐదు జోన్లలోను ఇలాంటి వ్యాన్లు రంగంలోకి దిగుతాయి. అభ్యర్థుల శిక్షణలో భాగంగా, మాక్ ఇంటర్వ్యూలు, కౌన్సెలింగ్, ఇతర సహాయాలను కూడా అందచేస్తారు. ఈ ప్రయోగం దేశ ప్రధాన సమస్యలలో ఒకటి అయిన నిరుద్యోగాన్ని నిర్మూలించటానికి ఒక మంచి ప్రయత్నం కాగలదు. ■

# స్మార్ట్ నగరాలకోసం ప్రణాళిక ఎక్కడ నుండి మొదలుపెట్టాలి?

నూతన ప్రభుత్వ అభివృద్ధి పంథాలో స్మార్ట్ సిటీ ఒక పథకము. జూలై 10వ తేదీన పార్లమెంట్‌కు బడ్జెట్ సమర్పిస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి ఇలాంటి 100 స్మార్ట్ సిటీల నిర్మాణం అభివృద్ధి కోసం రూ. 7060 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికి అధిక జనాభాతో కిక్కిరిసి సౌకర్యాల లేమితో కూనారిల్లుతున్న మహానగరాలకు అనుబంధంగా వాటిపై ఉన్న వత్తిడిని తగ్గించడానికి, తర్వాతి తరం పెద్ద నగరాల ఆధునికీకరణకు ఈ పథకాన్ని ప్రకటించారు. అయితే కేవలం బడ్జెట్ కేటాయింపుల ప్రకటనతో సరిపుచ్చక మొత్తం కాలపరిమితి, పూర్తి బడ్జెట్ అంచనాలను కూడా ప్రకటించి ఉంటే మరింత వివరంగా ఉండేది.

పథకం వివరాల్లోకి వెళ్ళే ముందు ప్రపంచ వ్యాప్తంగా ఈ పథకంపై చర్చలు జరుగుతున్నప్పటికీ ఇంకా స్పష్టతరాలేదని గ్రహించాలి. స్మార్ట్ అంటే సృజనాత్మక అనా, కంప్యూటర్ సంబంధం అనా ఈ ప్రభుత్వమనా లేదా విజ్ఞానవంతమైన అనా లేదా మరే ఇతర ఆలోచన ఏమైనా ఉన్నదా అనే అంశంలో ప్రభుత్వానికే ఇంకా స్పష్టత రాలేదు. సహస్రాబ్ది లక్ష్యాల (ఎండిజి)తో కూడ అభివృద్ధికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి గల సంబంధాన్ని ప్రస్తావించారు. ఈ ఎం.డి.జి.లోని ఎనిమిదవ లక్ష్యం ఈ విషయాన్ని వివరిస్తుంది. మన ప్రభుత్వ చర్యలు ఈ దిశలో ఉన్నాయి. అసలు స్మార్ట్ సిటీ అంటే ఏమిటనేదానిని ప్రజల ముందు చర్చకు పెట్టాలి. అయితే "గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ – టెక్ సిటీ (గిఫ్ట్ (GIFT))" జిల్లాను చూస్తే కొంత అవగాహన రావచ్చు. అయితే సమాజంలోని అన్ని వర్గాల వారికీ అనుకూలంగా ఈ నగరాలను అభివృద్ధి చేయడమే సిసలైన సవాలు అయితే మన దేశంలో ఈ పథకానికి ప్రజలే ప్రధాన ఆధారమనడంలో సందేహం లేదు. ఏదైనా ప్రజల జీవితాలను మరింత సౌకర్యవంతంచేయడానికే! కనుకనే స్మార్ట్ సిటీ ప్రణాళిక ఎలా ఉండాలనే మార్గనిర్దేశం చేయడమే ఈ వ్యాసం లక్ష్యం.

నిజానికి ఈ స్మార్ట్ సిటీ ఆలోచన ఒక ఆచరణ మార్గమేకాని గమ్యం కాదు. అభివృద్ధిని, పనితనాన్ని నిరంతరం మెరుగుపరిచే ఒక ప్రక్రియ–సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజలనిత్యజీవితంలో అనుసంధానం చేసి, ప్రభుత్వ కార్యకలాపాల్లో సంపూర్ణ పారదర్శకత తేవడమే దీని లక్ష్యం. దేశవ్యాప్తంగా 4,041 స్టాట్యుటరీ పట్టణాలు, 3894 సెన్సస్ పట్టణాలు, 475 పట్టణ శివారు ప్రాంతాలు, 6,40,867 గ్రామాలకు పరిపాలన అందిస్తున్న 2,38,617 గ్రామ పంచాయతీలకూ ఈ పథకాన్ని విస్తరించి ప్రతిపాలన పరమైన సేవకు అనుసంధానం చేస్తారు. అయితే గ్రామాలకు ఈ సౌకర్యాన్ని విస్తరింపచేయడానికి అన్ని గ్రామాలకూ నిరంతర అంతర్జాల సదుపాయం ఉండాలి. దీనికోసం డిజిటల్ ఇండియా పథకం క్రింద రూ. 500కోట్లు కేటాయించారు. అంటే ఈ గవర్నెన్స్ స్మార్ట్ సిటీ లక్ష్య సాధనకు మొదటి అడుగు అన్నమాట! మొదటి దశలో 10 వేల మంది ప్రజలు నివశిస్తున్న 4862 గ్రామాలకు సంపూర్ణంగా ఈ గవర్నెన్స్ పథకాన్ని వర్తింపచేస్తారు. అంటే దేశ గ్రామీణులలో

**ఎస్. చంద్రశేఖర్,** అసోసియేట్ ప్రొఫెసర్, ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ & రీసెర్చ్, ముంబాయి. e-mail : chandra@igidr.ac.in
**నిహారిక వెంకటేష్,** రీసెర్చ్ స్కాలర్, ఐజిఐడిఆర్, ముంబాయి. e-mail : niharikavk@gmail.com

8.6శాతం మందికి అన్నమాట! తర్వాతి దశలో పట్టణాలకు దగ్గరలో ఉన్న 5000-10000 ల మధ్య జనాభాగల గ్రామాలకు విస్తరిస్తారు. గ్రామాల్లోని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖకు చెందిన 'ఈ-పంచాయతీ'లను మనం ఈ లక్ష్య సాధనకు ఉపయోగించు కోవచ్చు. ఈ ప్రణాళికకు అనుబంధంగా ప్రస్తుతం అమలులో ఉన్న ఢిల్లీ ముంబై ఇండస్ట్రియల్ కారిడార్ లాంటి పథకాలను చేర్చుకోవచ్చు.

అనేక సమకాలీన కార్యక్రమాలను మిళితం చేసి ఈ లక్ష్య సాధనను మరింత సులభసాధ్యం చేయవచ్చు. పట్టణ అభివృద్ధి సేవల అందచేత అనే అంశంపై ఉపరాష్ట్రపతి హమిద్ అన్సారీ ఒక సమావేశంలో వివరిస్తూ ఇలాంటి ప్రతిభావంతమైన కార్యక్రమలను మితిమీరిన రాజకీయ ప్రమేయాలు, నిధుల కొరత కుంగదీస్తున్నాయని అన్నారు. దీనికి తోడు పట్టణాభివృద్ధి అంటే సమాజంలోని కొన్ని వర్గాల వారికి, సంపన్నులకే అన్న అపోహకూడా ఉన్నది అన్నారు.

ప్రజలకు సేవలు సక్రమంగా, సకాలంలో అంచేయడమేకాదు, సకాలంలో సరైన ప్రణాళికను సిద్ధం చేయడం కూడా ప్రభుత్వ బాధ్యతే! యదార్థం చెప్పాలంటే జవహర్‌లాల్ నెహ్రూ పట్టణ పునరుద్ధరణ పథకం జెఎన్ఎన్‌యుఆర్ఎం భవిష్య జనాభా పెరుగుదలపై సరైన అంచనాలతో రూపొందించలేదు. తాజా జనగణన (2011) ప్రకారం దాదాపు 13.75 మిలియన్ల కుటుంబాలు మురికివాడల్లో నివశిస్తున్నాయి. అంటే దేశ పట్టణ జనాభాలో 17శాతం అన్నమాట! ఇలాంటి మురికివాడలను కానీ అత్యంత సంపన్న గేటెడ్ కమ్యూనిటీను కానీ మనం స్మార్ట్‌సిటీ / టౌన్‌లో చూడము. పట్టణ ప్రజల్లో 26శాతం మంది అత్యంత అపరిశుభ్రమైన ఇంధనం / వంట చెరకు వాడుతున్నారు. ఇలాంటి వాడకం వల్ల ఇళ్ళల్లో కాలుష్యం పెరుగుతుంది. ఇది స్మార్ట్ ఇంధనం కాదు. అత్యంత ప్రాథమికమైన సౌకర్యాలు అందుబాటులో ఉంటేనే సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి వైపు అడుగులువేయగలం.

మరో సమస్య ఏమంటే ఈ స్మార్ట్ నిర్ణయాలు తీసుకోవడానికి వివిధ అంశాలపై గణాంకాలు సమగ్రంగా యథార్థంగా లేవు. అంటే దీనర్థం 'స్మార్ట్' నిర్ణయాలు, తద్వారా ప్రజలకు మరిన్ని సౌకర్యాలను అందించడం సాధ్యంకాదని కాదు, చత్తీస్‌ఘడ్ లాంటి కొన్ని రాష్ట్రాలు యాజమాన్య నిర్వహణలో మార్పులు చేసి ప్రజాపంపిణీ వ్యవస్థను మరింత మెరుగుపరిచాయి. శ్రద్ధగా గమనిస్తే సాధారణ పౌరులకు నిత్యజీవితంలో ఎదురయ్యే అనేక అంశాలను ఎంతో మెరుగుపరచవచ్చు. మొత్తం ప్రజలకు మరింత సులభంగా సేవలను అందచేయడమే సవాలు. ఈ మార్గంలో 'స్మార్ట్' కాని విధానమైనా అనుసరణీయమే! ■

*11వ పేజీ తరువాయి...*

**మురికివాడలు లేని భారత్ - స్వీకరించవలసిన సవాలు**

సంతులమైన దేశాభివృద్ధి సాధించే దిశలో ఈ చిన్న, మధ్యతరహా పట్టణాలకు సంపూర్ణ మౌలిక సదుపాయాలు కల్పన అనేది ముఖ్యాంశంగా ఉండాలి.

ఆర్ఏవై లక్ష్యాలకు, ఆచరణకు మధ్య అగాధం అనేది విధాన నిర్ణేతలకు, క్షేత్రస్థాయి యంత్రాంగానికి మధ్య సమాచార వైఫల్యాల్ని సూచిస్తుంది. పట్టణాల్లో భూ యాజమాన్యం గల స్థానిక సంస్థలు మురికివాడలను ఉన్నస్థలంలోనే అభివృద్ధి పరచడాన్ని పూర్తిగా తిరస్కరించాయి. పట్టణ సమీపాల్లో భూలభ్యత ఉనప్పటికీ ఇతరేతర కారాణాలతో అవి నివాసయోగ్యం కావని తీర్మానం చేశాయి.

మరోవైపు మురికివాడల నివాసితులు పట్టణాల వెలుపలకు తరలివెళ్లడానికి సుముఖత చూపడం లేదు. ఇటువంటి క్షేత్రస్థాయి సమస్యలు దేశాన్ని మురికివాడల రహితంగా తీర్చిదిద్దే లక్ష్యసాధనను అసాధ్యం చేస్తున్నాయి. **ఇప్పటికీ ఆయా మురికివాడల్లో 60-70 శాతం విస్తీర్ణాన్ని నివాసయోగ్యంగా ప్రకటించగలిగితే 2-3 అంతస్తుల్లో ఇళ్ల నిర్మాణం జరిపి ఇప్పుడున్న మురికివాడల జనాభాకు రెట్టింపు సంఖ్యలో కుటుంబాలకు ఆవాసం కల్పించవచ్చు.**

ఈ మిషన్ వివిధ వర్గాల భాగస్వామ్యంతో కొనసాగాలి. లబ్దిదారుల అవసరాలకు అనుగుణంగా వారి భాగస్వామ్యంతోనే ఇళ్ల నిర్మాణాలు జరగాలి. వారికి సబ్సిడీల రూపేణా ప్రభుత్వంతోడ్పాటు ఉండాలి. పెద్ద పట్టణాల్లో వనరుల పరిమితి దృష్ట్యా ప్రైవేటు భాగస్వామ్యం కోరడం కూడా అవసరమే. అయితే ప్రైవేటు బిల్డర్లు ఈ సబ్సిడీ ఇళ్లను వాణిజ్య సముదాయాలుగా మార్చకుండా చూడాలి. ఆర్ఏవైలో గృహ వసతికి తోడు, మౌలిక, పౌర సదుపాయాల కల్పన అనేది కూడా ముఖ్యాంశమే. కానీ దురదృష్టవశాత్తూ జేఎన్ఎన్ఆర్‌యుఎం లో ఈ రెండు అంశాల నడుమ సంతులత సాధించడాన్ని విస్మరిస్తున్నారు. పేదలకు ప్రాథమిక సదుపాయాల కల్పన (బీఎస్‌యూపీ) అంశాన్ని విస్మరించి బహుళ అంతస్తుల ఇళ్ల పథకంగా సరిపెట్టేశారు. ఇటువంటి ఇళ్లు పేదల స్తోమతకు తగ్గట్టుగా లేవన్నది సుస్పష్టం. వనరుల కొరత కారణంగా ఈ పథకాన్ని పట్టణమంతటికీ విస్తరించడం కూడా సాధ్యం కాదు.

మురికివాడల్లోని ప్రజలకు గృహవసతి కల్పించాలన్న చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం తరపున ఈ పథకానికి ఉచితంగా భూ కేటాయింపులు జరగాలి. ఇళ్ల నిర్మాణానికి అయ్యే ఖర్చులో యాభై శాతం రాయితీ ఇవ్వాలి. అన్నింటికీ మించి ఆమోదకరరీతిలో ఇంటి విస్తీర్ణం కనీసం 180 నుంచి 200 చదరపు అడుగులు ఉండాలి. ఈ చర్యలన్నీ చేపట్టినపుడే పేద కుటుంబాలు రుణవాయిదాలు చెల్లించగలిగి ఈ ఇళ్లను సొంతం చేసుకోగలరు. ■

# జాతీయత సభావ నిర్మాణానికి ఇదే తగిన సమయం

స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు అందచేస్తూ తాను 'ఒక ప్రధానమంత్రి'గా కాకుండా ఒక 'ప్రధాన సేవకుని'గా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఆయన సగటు జీవి సాధికారతకు, యువతలోని శక్తియుక్తులను వెలికితీయడానికి పలు కార్యక్రమాలు ప్రకటించారు.

- నిరుపేద వర్గాల సంక్షేమానికి ప్రధానమంత్రి జన్-ధన్ యోజన
- పౌరుల సాధికారతకు ప్రాధాన్యతా క్రమంలో డిజిటల్ మౌలిక వసతుల కల్పన
- అక్టోబర్ 2న స్వచ్ఛ్ భారత్ ఆవిష్కరణ
- ఏడాదిలోగా అన్ని పాఠశాలలకు టాయిలెట్ వసతి
- త్వరలో సంసద్ ఆదర్శ్‌గ్రామ్ యోజన ప్రారంభం
- ప్రణాళికా సంఘం స్థానంలో కొత్త సంస్థ

జాతీయతా స్వభావ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రధాని నరేంద్రమోడీ దేశ ప్రజలకు పిలుపు ఇచ్చారు. 68వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని ఎర్రకోట నుంచి జాతిని ఉద్దేశించి తొలి ప్రసంగం చేస్తూ - తమ చర్యలు జాతి ప్రయోజనాలకు ఏవిధంగా దోహదకారి కాగలవో ప్రతి ఒక్కరు ఆత్మావలోకన చేసుకోవాల్సిన సమయం ఇదేనన్నారు. మనం చేసే ఏ ఒక్క పని అయినా అది జాతి ప్రయోజనాలను కాపాడేదిగా ఉండాలని, జాతి నిర్మాణానికి తమ వంతు భాగస్వామ్యం అందించేదిగా ఉండాలని ఆయన సూచించారు.

బ్యాంకింగ్ వసతులు అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు అందరినీ ఆర్థిక కార్యకలాపాల్లో భాగస్వాములను చేసేందుకు ప్రధానమంత్రి జన్ - ధన్ యోజన పేరిట ఒక కొత్త పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం కింద పేద కుటుంబాల్లోని సభ్యులందరికీ వ్యక్తిగత బ్యాంక్ ఖాతా, డెబిట్ కార్డు, లక్షరూపాయల బీమా సౌకర్యం కలుగచేస్తారు.



యువతలో ఉపాధి యోగ్యతను పెంచేందుకు జాతీయస్థాయిలో 'స్కిల్ ఇండియా' ఉద్యమం చేపట్టనున్నట్టు ప్రధాని ప్రకటించారు.

ఉత్పత్తుల రంగాన్ని ఉత్తేజితం చేసి దేశాన్ని ఉత్పత్తుల కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు 'దేశానికి రండి, దేశంలోనే ఉత్పత్తి చేయండి' పేరిట ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రకటించారు. ప్రపంచ దేశాల వాణిజ్య, పారిశ్రామికవేత్తలందరూ భారత్‌లోనే పెట్టుబడులు పెట్టి భారత పారిశ్రామిక అభివృద్ధికి దోహదకారులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలోని యువత తమలోని ఔత్సాహిక శక్తి సామర్థ్యాలను వెలికితీసి దేశాన్ని ఒక ఉత్పత్తుల కేంద్రంగా తయారుచేయాలని 'మేడ్ ఇన్ ఇండియా' అనేది అద్భుతమైన నాణ్యతకు పర్యాయ పదంగా మారాలని ఆయన సూచించారు. యువతరం ఒక్కొక్కళ్ళు కనీసం ఒక వస్తూత్పత్తిని ప్రారంభిస్తే మొత్తం మన దేశమే ప్రపంచ ఉత్పత్తి కేంద్రంగా మారుతుందన్నారు. అయితే ఈ ఉత్పత్తులు ఎటువంటి లోపాలూ లేకుండా (జీరోడిఫెక్ట్)నూ, వాటివల్ల ఎలాంటి విపరిణమాలు (జీరో ఎఫెక్ట్) కలిగించకుండానూ ఉండాలన్నారు. మన దిగుమతి బిల్లును పెంచుతున్న వివిధ రకాల ఉత్పత్తులు దేశంలోనే తయారు చేయాలని ఆయన సూచించారు.

భారత పౌరుల సాధికారత డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని ప్రకటిస్తూ దేశాన్ని 'డిజిటల్ ఇండియా'గా అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. పౌరులందరికీ

సమాచారం సేవలు, సరైన సమయంలో సమర్థవంతమైన రీతిలో అందేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు.

మహాత్మాగాంధీ జన్మదినోత్సవం అక్టోబరు 2వ తేదీన 'స్వచ్ఛ్ భారత్' పేరిట ఒక బృహత్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ప్రధాని ప్రకటించారు. 2019 సంవత్సరంలో జాతిపిత 150వ జయంతి ఉత్సవాలు నిర్వహించుకొనేనాటికిఈ కార్యక్రమం పూర్తవుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం వెంటనే మొదలవుతుందని చెపుతూ పాఠశాలలు అన్నింటిలోనూ మరుగుదొడ్లు నిర్మించడం, బాలికలకు ప్రత్యేకించి వీటి ఏర్పాటు ఈ కార్యక్రమంలో తొలి అంకం అవుతుందని ఈ కార్యక్రమాన్ని ఏడాదిలోగా పూర్తిచేస్తామని ప్రకటించారు.

అక్టోబరు 11న లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతిని పురస్కరించుకొని "సంసద్ ఆదర్శ్ గ్రామ్ యోజన" పేరిట ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు. దీనికింద దేశంలోని ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలోనూ ఒక గ్రామాన్ని ఆదర్శగ్రామంగా 2016 నాటికి తీర్చిదిద్దేందుకు పార్లమెంటు సభ్యులను ఆహ్వానిస్తామని ఆయన చెప్పారు. ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రణాళికను అక్టోబరు 11న ఆవిష్కరించనున్నట్లు మోదీ తెలిపారు. ఈ పథకం క్రింద 2016లో నేటి పార్లమెంటు సభ్యులపదవీకాలం ముగిసేనాటికి ప్రతిసభ్యుడు పట్టణ (ప్రాంత సభ్యులు కూడా), కనీసం ఐదు ఆదర్శ గ్రామాలను తీర్చిదిద్దాలని సూచించారు.

ప్రణాళికా సంఘం స్థానంలో ఒక కొత్త సంస్థను ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించారు. ఇది దేశ ఫెడరల్ స్వభావానికి దర్పణంగా ఉంటుందని ఆయన అన్నారు. ఇందుకోసం ఆయన ప్రజల సూచనలను, అభిప్రాయాలను కోరారు.

ఇటీవలే ముగిసిన పార్లమెంటు సెషన్‌ను విజయవంతంగా నిర్వహించడానికి సహకరించినందుకు ప్రతిపక్ష పార్టీలతో సహా అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ఏకాభిప్రాయ సాధన ద్వారా మాత్రమే తమ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు.

తాను ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కేంద్ర ప్రభుత్వ యంత్రాంగం పనితీరులో సానుకూలమైన మార్పు చోటు చేసుకున్నట్టు వచ్చిన వార్తలను ప్రస్తావిస్తూ, అలాంటి వార్తలు తనకు విస్మయం కలిగించాయని మోదీ అన్నారు. తమకు గల అధికారాల పరిధిలో బాధ్యతలు నిర్వహించడమే ఉద్యోగుల స్వభావం కావాలని ఆయన సూచించారు. ఇలాంటి అంశాలు వార్తలైతే కావచ్చునేమోకాని వాస్తవానికి ప్రభుత్వ యంత్రాంగంలో విధుల నిర్వహణ ప్రమాణాలు బాధ్యతలు ఎంతగా క్షీణించాయనడానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. "మేరా క్యా ముఝే క్యా" అనే స్వార్థపూరిత స్వభావాన్ని వదులుకోవాలని ప్రధాని ప్రజలందరికీ పిలుపునిచ్చారు.

తాను అధికారం చేపట్టిన తరువాత ప్రభుత్వంలోని భిన్న శాఖల మధ్య అపనమ్మకం అనైక్యత చోటు చేసుకున్నట్టు గుర్తించానని ప్రధాని అన్నారు. భారత ప్రభుత్వం కూర్పు చేసిన ఒక వ్యవస్థగా కన్నా సంఘటిత వ్యవస్థగా పనిచేసేందుకు వీలుగా ఈ సమస్యలను సత్వరం పరిష్కరిస్తానని ప్రధాని హామీ ఇచ్చారు. అభివృద్ధి సత్పరిపాలన రెండే జాతిని ముందుకు నడిపే చోదక శక్తులని ప్రధాని అన్నారు.

దేశంలో మహిళల పట్ల అత్యాచారాలు పెరిగిపోవడం పట్ల ఆయన తీవ్ర విచారం ప్రకటించారు. కుటుంబాల్లో తల్లిదండ్రులు బాలికలనే అధికంగా ప్రశ్నిస్తూ ఉంటారని, ఈ స్వభావాన్ని విడనాడి కుమారులను కూడా ప్రశ్నించి వారి కార్యకలాపాలపై నిఘాపెట్టే వైఖరి అలవరచుకోవాలని ప్రధాని సూచించారు. బాలికలపై అత్యాచారం చేసే ప్రతి వ్యక్తీ ఎవరో ఒకరి కుమారుడే అన్న విషయం ఆయన గుర్తు చేశారు. ఆడపిల్లను తల్లిగర్భంలోనే గుర్తించి అంతం చేసేదురాచారాన్ని తక్షణమే వీడాలని వైద్యులకు, తల్లిదండ్రులకు పిలుపు చేస్తూ, ఆయన, ఆడపిల్లలు కుటుంబాలకే కాదు, మొత్తం జాతికే గర్వకారణమన్నారు. ఉగ్రవాదం, మావోయిజం వంటి సిద్ధాంతాలకు ఆకర్షితులై తప్పుదారి పట్టిన యువత అందరూ దౌర్జన్యాన్ని విడనాడి జాతి జీవనస్రవంతిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపు ఇచ్చారు.

అరవిందో, స్వామి వివేకానందుల వాక్కులను ఉద్ఘాటిస్తూ, భారతదేశం మరోసారి జగద్గురు కావాలని వారు కాంక్షించారని, దాన్ని సాకారం చేసేందుకు ప్రతి ఒక్క భారతీయ పౌరుడు పాటుబడాలని ప్రధాని పిలుపు ఇచ్చారు.

*యోజన సంపాదకవర్గం*


**గమనిక**

**రచయితలకు సూచన :** యోజన మాసపత్రికకు వ్యాసాలు రాసేవారు తమ వ్యాసాల సాఫ్ట్‌కాపీని పేజీమేకర్ 6.5, అను 6.0 ఫాంట్‌లలో టైప్ చేసి పంపుతూ, వ్రాత ప్రతిని కూడా తప్పనిసరిగా హామీపత్రంతో జతచేసి పంపాలి. హామీ పత్రంలో ఇది తమ స్వంత రచన అనీ, దేనికీ అనువాదము /అనుసరణ కాదని మాత్రమే కాక, ఈ వ్యాసాన్ని మరే పత్రికకు పంపలేదు / పుస్తకంగా ముద్రించలేదు అని కూడా పేర్కొనాలి. వ్యాసాలను పేజీమేకర్,మరియు పిడిఎఫ్ ఫార్మెట్‌లోనూ, అలాగే యూనికోడ్‌లో టైప్‌చేసి వర్డ్ ఫార్మెట్‌లోనూ అందచేయవచ్చును. రచనలు 15వ తేదీలోపు హామీ పత్రంతో పంపాలి.

ప్రచురణను నోచుకోని వ్యాసాలు తిరిగి పంపబడవు. ఈ విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. రచయితలు గమనించగలరు.

*– సీనియర్ ఎడిటర్*

# పట్టణ ప్రణాళిక సవాళ్లు: నూతన భాష్యం అవశ్యకత

ముందుకు దూసుకువెళ్తున్న పట్టణీకరణ విసురుతున్న సవాళ్లను ఎదుర్కొనడానికి పట్టణ ప్రణాళిక కొత్త మరియు మెరుగైన పరిష్కారాలను గుర్తిస్తోంది. ఈ ప్రణాళిక వ్యూహాలు కొత్త నగరాల రూపకల్పన మరియు ఉన్న నగరాలను మెరుగుపర్చడంగా చూపబడ్డాయి. కచ్చితంగా చెప్పాలంటే.. ఏది ఏమైనా పట్టణ ప్రణాళికలో కొత్త విభాగాల అవశ్యకత ఎంతైనా ఉంది. ఈ వ్యాసం రెండు విషయాలపై ఉద్దేశించింది. మొదటిది గత అనుభవాల దృష్ట్యా కొత్త నగరాల రూపకల్పన మరియు ఉన్నవాటిని మెరుగుపర్చడంపై ఒక అవగాహనకు రావడం. ఇక్కడ కొన్ని ప్రశ్నలు ఉదయిస్తాయి... భారత దేశంలో కొత్త నగరాల నిర్మాణం ప్రణాళికబద్ధ నగరాల రూపకల్పనవైపు వెళ్తుందా? సంప్రదాయ నగరాల నిర్మాణ ప్రభావం ప్రస్తుత నగరాలపై ఏలా ఉంటుంది? ( అంటే అభివృద్ధి ప్రణాళిక పరంగా) అలాగే కొత్త నగరాలపై దాని ప్రభావం ఏలా ఉంటుంది? (నగరాభివృద్ధిపరంగా). ఎక్కువ ప్రణాళికలు ఎక్కువ జనావాసాలు ఏర్పాటు చేసే నగరాలను సృష్టిస్తాయా?. ఇక రెండవ ఉద్దేశ్యం పట్టణ ప్రణాళికకు ఒక కొత్త భాష్యం కావాలనే వాదనకు ఒక పరిష్కారం చూపించడం. భారతీయ నగరం అనే భావనతోనే ప్రణాళిక అంటే ఏమిటి అది ఏవిధంగా కార్యరూపం దాల్చగలదో పునరాలోచించాల్సి ఉంది. అప్పుడే అది వాస్తవికతకు దగ్గరగా ఉండి జీవించడానికి, పని చేయడానికి కార్యాచరణమైన ప్రదేశంగా ఉండగలదు.

**నూతన నగరాల నిర్మాణంలో భారతదేశ అనుభవం: ఒక మిశ్రమ చిత్రం**

గ్రీన్ ఫీల్డ్ ( హరిత ప్రదేశం)అంటే నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని ఎటువంటి పునర్నిమాణాలు, కూల్చివేతలు లేకుండా ఉపయోగంలోనికి తీసుకురావడం. దేశానికి స్వాతంత్ర్యం రాకముందు, దేశం ఆర్థికంగా ఇంకా పట్టుసాధించకముందే వందకు పైగా గ్రీన్‌ఫీల్డ్ పట్టణాల ( కంపెనీ పట్టణం జంషెడ్‌పూర్ మరియు పరిపాలక పట్టణం చండిఘఢ్)నిర్మాణం జరిగింది. అయితే వీటి తోడ్పాటు సహజంగా అభివృద్ధి చెందిన నగరాలతో పోల్చితే చాలా తక్కువే. ముఖ్యంగా చెప్పడం ఏమిటంటే ప్రణాళికబద్ధ నగరాలు పేద వర్గాల వాస్తవిక జీవన విధానాన్ని (ఉదా: పనులకు దగ్గరే నివాసాలుండడం) విస్మరించడమేనని విమర్శ ఉంది. అలాగే పరస్పర సంబంధిత ఆర్థిక వ్యవస్థల నిర్వహణ చాలా జఠిలం.

ముంబాయి మరియు ఢిల్లీ లాంటి మెట్రో నగరాల చుట్టుపక్కల ఉన్న కొత్తగా ఏర్పాటైన ప్రణాళికబద్ధ జనావాసాలు గుర్తింపు పొందని నగరాలకంటే మెరుగైనవిగా ఉన్నాయి. అయితే ప్రణాళికను కాలరాయడం ఇక్కడి ప్రజలకు నిత్యకృత్యం. నవీ ముంబాయి పట్టణ ప్రణాళికను పర్యవేక్షించే మహారాష్ట్ర నగర, పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్( సిఐడిసిఒ) ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ అనధికార కట్టడాలు, అక్రమణలవల్ల ప్రాథమిక సౌకర్యాల కల్పన కఠినమవుతోంది. మరోవైపు గుర్‌గాం ప్రణాళికలో గొప్ప ప్రైవేటీకరణ మరియు మార్కెట్ రూపాన్ని చవి చూపిస్తోంది. ఇక్కడి గృహ యాజమానులు పారిశుధ్యం, వీధి దీపాలు మరియు వేస్ట్ మేనేజ్‌మెంట్‌లాంటి అవసరాలు మార్కెట్ నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఇది పెట్టుబడులు, పరిశ్రమలు మరియు ప్రజలను ఆకర్షించడం అనే కోణంలో మంచి ఫలితాలు సాధించింది. గుర్‌గాం మోడల్ పర్యావరణ పరంగా సామాజికపరంగా ఖరీదైంది. పై రెండు ప్రదేశాల్లో వృద్ధి వాటివాటి భూ మార్కెట్ మరియు చలనశీలతపై ఆదారపడి ఉంటుంది. అలాగే ఆ ప్రాంతంలో రానున్న సర్దుబాట్లు అభివృద్ధి ప్రణాళిక(డిపి)పై ఆధారపడి ఉంటుంది. అభివృద్ధి ప్రణాళిక(డిపి) అంటే రానున్న 20 ఏళ్లకాలనికి నిపుణులు సమకూర్చిన భూకేటాయింపులు, వనరులతో కూడిన సమగ్ర ప్రణాళిక. ఇందులో యాజమానులు, ఆర్కిటెక్ట్స్, కాంట్రాక్టర్లు, మరియు దీన్ని ఏలా రూపొందించాలో తెలిపే ప్రభుత్వ విభాగాల భాగస్వామ్యం ఉంటుంది. భూమి ధరలుపెరుగుతున్నప్పుడు భూ అభివృద్ధిని నియంత్రించే ప్రణాళిక పత్రం అననునది దాన్ని ప్రభావితం చేయగలిగే వారికి ఒక ముఖ్యమైన పత్రంగా మారుతోంది. ప్రణాళిక అనేది ఒక క్రమశిక్షణతో కూడిన అభివృద్ధిని తీసుకురావాలి, అయితే ప్రాంతీయ రాజకీయాలు, అవినీతి ప్రణాళికలో మార్పులు తీసుకువస్తున్నాయి. దీంతో దీని వాస్తవిక అర్థం మారుతోంది. వివిధ బలాలు, వివిధ వ్యక్తులతో నిర్మితమయ్యే నగర వ్యవస్థలో ఒకవిధమైన పద్ధతి, నిపుణులచే తయారుచేయబడ్డ అభివృద్ధి ప్రణాళిక(డిపి)ను ఒక ఏక వాక్యంతో మార్పు చేయగలదనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి.

**లలితా కామత్,** అసోసియేట్ ప్రొఫెసర్, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్, ముంబాయి. e-mail :elkamath@gmail.com

**జీవనగరాలకు అభివృద్ధి ప్రణాళిక అవశ్యకత?**

అభివృద్ధి ప్రణాళిక అన్నది బ్రిటిష్ ప్రభుత్వం నుంచి వారసత్వంగా లభించింది. వారు నగరాల ప్రణాళికకు, అభివృద్ధికి ఒక కార్యచరణ తయారు చేశారు. బ్రిటిష్‌వారు తమ అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక చట్టాలను మార్పుచేస్తూ వచ్చారు. దీంతో జీవ నగరం, అభివృద్ధి ప్రణాళిక మధ్య పోలిక కుదరదు. అభివృద్ధి ప్రణాళిక తనకు నిర్దేశితమైన నగరంలోని ఒక భాగానికి మాత్రమే పరిమితమై ఉంటుంది. దీనిలో మురికివాడలు కలిసి ఉండవు, అలాగే వీటిని అనధికారంగా భావిస్తారు. అసంఘటిత రంగం ఈ ప్రణాళికలో చేరిఉండదు. ఇది ప్రాథమిక తప్పిందం. అసంఘటిత రంగం మాత్రమే పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కలిగి ఉండి నగర జిడిపిలో సింహభాగం అక్రమిస్తోంది. పరిచర్యలో భాగమై తక్కువ ఉత్పాదక వర్తకం మరియు డిమాండ్‌లేని సేవల్లో నిమగ్నమైకూడా ఇది నగర అర్థిక వ్యవస్థతో భాగమై , ముఖ్య అర్థికవ్యవస్థతో జతకూడి ఉంటుంది. భారత నగర పనివారిలో మూడోవంతు మంది సంప్రదాయంగా ఆర్థిక కార్యకలాపాల్లో నిమగ్నమై ఉంటారు. అయితే వీటిని సంప్రదాయబద్ధంగా ఒక నిర్దిష్ట పని ప్రదేశంగా భావించలేం.అంటే ఇళ్లు, వీథులు మొదలైనవి (ఎన్ఎస్ఎస్ రిపోర్టు 519 2004-05). అంటే 75 శాతం పనివారు అసంఘటిత రంగంలో ఉన్నట్టు(ఎన్ఎస్ఎస్ఓ 2005). ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న ప్రజలకు ప్రణాళికలో భాగస్వామ్యం కల్పించకపోతే , వీరు భూమిని, ఇతర సేవలను ఏలా పొందగలుగుతారు?. వీరు ఎన్నికల సమయంలోనే తమ మౌలిక సదుపాలయాలను మున్సిపల్ కౌన్సిలర్ లేదా ఎమ్మెల్యే, ఎంపి ఫండ్స్ ద్వారా పొందగలుగుతున్నారు. ఈ విధమైన నగరనిర్మాణం రోజువారి రాజకీయాలతో ప్రభావితమవుతుంటే అది అధిపత్య పట్టణీకరణే అవుతుంది. ఆధిపత్య పట్టణీకరణ అనేది అభివృద్ధి ప్రణాళికతో కలిసి పని చేయలేదు. ఇది జీవ నగరంలో అభివృద్ధి ప్రణాళిక పాత్ర స్వల్పమని నిర్ధారిస్తోంది. ప్రణాళిక పాత్ర ఒక ముషాయిదాను ప్రచురించి ప్రజల అభిప్రాయాలు, అక్షేపణలు చేకరించడానికే పరిమితం. అయితే ఇందులో ప్రణాళిక రూపకల్పనలో భాగస్వామ్యం కావడం చాలా అరుదు. అయితే అభివృద్ధి ప్రణాళిక(డిపి) తయారైన తరువాతే ప్రజల, రాజకీయ వర్గాల జరిలమైన ప్రణాళిక బయలుపడుతోంది. సుందర్శేన్(2014) నివేదిక తెలియజేసిన ప్రకారం కొందరు వ్యక్తుల సముదాయం ఏవిధంగా కర్నాటక హైకోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు చేయడం ద్వారా బెంగళూరు మాస్టర్‌ప్లాన్(2005-15)లోని ట్రాఫిక్ ప్రణాళికలు, జోనింగ్ వ్యవస్థ, పర్యావరణ ప్రణాళికలలోని న్యాయబద్ధతను ప్రశ్నించాయి. దీనికి స్పందించిన కోర్టు 2012లో మిశ్రమ భూ బదిలీ ప్రణాళికను రద్దు చేసింది. ప్రణాళికను అంతిమంగా ప్లానింగ్ అథారిటీకి సమర్పించే లోపలనే ఇటువంటి అనేక మార్పులు చేర్పులు ప్రణాళికలో చోటు చేసుకున్నాయి. దీంతో బెంగళూరు ప్రణాళిక అథారిటీ రెండేళ్ల తరువాతే ఆమోదం తెలిపింది. మరోవైపు చూస్తే ప్రణాళికను అమలు చేసే కార్పొరేషనే కొత్తగా అమోదించిన ప్రణాళికను బిల్డింగ్ నియమాలు పాటించకుండానే అమలు చేసింది. వేటినైతే కొత్త ప్రణాళిక ఎదుర్కొవాలో అంటే పెద్ద నిర్మాణం, ఇరుకు, మౌలిక సదుపాయాలపై భారం లాంటివి చివరకు అవే మిగిలాయి. వివిధ మార్పులతో ప్రణాళిక వాస్తవికతకు దూరంగా జరిగి ఒక అన్యకార్యరూపం దాల్చింది. లాభాపేక్ష అర్థిక వ్యవస్థ, రాజకీయ ఉన్నత వర్గం అనురూపంగా నిర్మించబడ్డ వ్యవస్థ అర్థరహితమైంది.

**ప్రణాళిక అమలులో లోపం లేదా నియంత్రణ లేని ప్రణాళిక**

భారతీయ నగరాల్లో చాలా మంది ధీన జీవనస్థితియొక్క బాధలకు కారణం ప్రణాళికలను ఉల్లంఘించడమే. నగర పేదలతో ఏర్పడ్డ మురికివాడలే దీనికి కారణంగా కనిపించినా, వాస్తవానికి దీనితో లాభపడేవారు మరొకరు. ప్రపంచ వ్యాప్తంగా, అసంఘటిత పట్టణీకరణ మధ్య మరియు పై, మధ్య తరగతికి నగరాల చుట్టుప్రక్కల అనధికార భూములు అందించడం, విక్రయాల ద్వారా ప్రయోజనం చేకూర్చింది. నగరాల గురించి రచించిన వ్యాసకర్తలు( నరీన్-చండీఘడ్, భవిస్కర్-ఢిల్లీ, బెంజిమన్ మరియు నాయర్-బెంగుళూరు) మురికివాడల అవిర్భావం, వృద్ధి, మధ్య తరగతి, ఉన్నత తరగతుల ఉల్లంఘనలను 'ప్రణాళికల వైఫల్యం'లా కాకుండా ప్రణాళిక వ్యవస్థలోని ఒక ముఖ్యమైన భాగంగా చూడాలని పేర్కొన్నారు. రాయ్ (2009) వాదన ప్రకారం భారతదేశంలో పట్టణ ప్రణాళిక దూరదృష్టి, భూ నిర్వహణపై కాకుండా కేవలం ఎప్పటికి మారని పద్ధతిలో ఉన్న భూ వనరుల నిర్వహణ మాత్రమే. అలాగే భారత ప్రణాళిక సామ్రాజ్యం నిబంధనల సడలింపుకు గుర్తుగా మారిందని ఆమె అంటారు. నిబంధనల సడలింపు, నిబంధనలు లేకుండా చేయడం ద్వారా ఇది 'గణించిన అనధికార లాంఛనం'గా మారింది. ప్రభుత్వం ఉద్దేశ్యపూర్యకంగా తన అధికారాలను వదులుకోవడంతో పట్టణ ప్రణాళిక వ్యవస్థలో సందిగ్ధత చోటు చేసుకుంటోంది. కామత్ మరియు దిక్షిత్(2014) ప్రకారం సోలాపూర్‌లోని భూకేటాయింపులు చక్కని ఉదాహారణ. తొమ్మిది లక్షల జనాభా ఉన్న ఈ మహారాష్ట్రలోని సోలాపూర్‌లో భూములను మహా రాష్ట్ర పట్టణ మరియు అవరణ ప్రణాళిక చట్టం ప్రకారం ప్రణాళిక అథారిటీ భూములను ప్రజోపయోగానికి అంటే స్కూళ్లు, పార్కులు తదితరాలకు రిజర్వ్ చేస్తోంది. ఒకసారి రిజర్వ్ చేసిన భూముల్లో ఎటువంటి ఇతర కట్టడాలను అనుమతించరు. నగరపాలక సంస్థ సాధారణంగా రిజర్వ్ చేసిన భూములు (సరస్సులు, గుంతలు) అభివృద్ధి చేయదు. అయితే స్థానిక రాజకీయనాయకులు మాత్రం భూములను రిజర్వ్ చేస్తామనే వాగ్దానంతో తమ మద్దతును అర్జిస్తున్నారు. వాస్తవ అభివృద్ధికికాక రాజకీయ లబ్ధికి భూముల రిజర్వేషన్ మార్పిడి, రద్దుతో రిజర్వేషన్ అనేది అంగడి వస్తువుగా మారింది. వాస్తవానికి 6 నుంచి 9 శాతం భూమి మాత్రమే కార్పొరేషన్ ద్వారా అభివృద్ధి చేయగా చాలా భూమి మురికివాడలుగా రూపాంతరం చెందింది. ఈ అనధికార అభివృద్ధి ఎన్నో మిశ్రమ అవసరాలు తీర్చింది. పేదలకు ఇళ్ల నిర్మాణానికి స్థలాల అవసరం, యాజమానులు/వ్యాపారస్తులు ధనార్జన, అధికారులు/ ప్రణాళిక రూపకర్తలు వీటిని పట్టించుకోకవ పోవడం ద్వారా లాభపడ్డారు. మార్పులు చేయగల వీలున్న వ్యవస్థలో స్థానిక పాత్రదారుల నిపుణతతో కూడిన భూ తంత్రాలను తెలియజేస్తోంది. ఇది అక్రమమైన స్వభావం ఉన్న ప్రణాళికతో చట్టపరమైన,

చట్టవ్యతిరేకమైన సంబంధాన్ని ప్రతిబింబిస్తోంది. ప్రభుత్వం తన అధికారాలను ఉపయోగించి ఈ రోజు చట్టబద్ధంకానివాటిని రేపు చట్టబద్ధంగా చేస్తోంది. ఇది పేద, ఉన్నత వర్గాల మధ్య అగాధాన్ని పెంచుతోంది. పట్టణ ప్రణాళికలను ఉల్లంఘించి యమునా నది ఒడ్డున ఉన్న అక్షరథాం ఆలయాన్ని క్రమబద్ధం చేసి, పక్కనే ఉన్న యమునా పుష్తా అనే పెద్ద మురికివాడను అక్రమబద్ధమైనదని తొలగించారు. దీన్ని బట్టి నగరాల ఉత్పత్తి , వాటి సమస్యగా ఉన్న ప్రణాళికలు భారతీయ నగరాల సమస్యలను పరిష్కరించలేవని అర్థమవుతోంది.

**పథకాల ద్వారా ప్రణాళికలు- ప్రపంచ స్థాయి నగరాల ఆవిర్భావం?**

సక్రమమైన నగరాల నిర్మాణంలో అభివృద్ధి ప్రణాళిక(డిపి) యొక్క సామర్థ్యంపై నీలినీడలు పడుతుండడంతో వ్యూహాత్మక పథకం( స్ట్రాటజిక్ ప్రాజెక్ట్ బేస్డ్)తో కూడిన ఒక కొత్త ప్రణాళిక సృష్టి అవసరం ఉంది. పరపతి, సామర్థ్య గల (మెగా)అర్థిక వ్యవస్థ, సదుపాయాలతో కూడిన ప్రపంచ స్థాయి నగరాల రూపకల్పన అవశ్యకత ఉంది. దీనికై కేంద్ర ప్రభుత్వ పథకం జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణీకరణ మిషన్ (జెఎన్ఎన్‌యూఆర్ఎం)ను 2005లో దేశంలోని 65 నగరాల్లో ప్రారంభించారు. ఈ మిషన్ ద్వారా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులు తీసుకురావడానికి వివిధ ప్రణాళికలను రూపొందించడంతోపాటు పాలనలో 23 సంస్కరణలూ తీసుకువచ్చారు. నిధుల అవసరం ఉన్నప్పటికీ నగర పెట్టుబడుల ప్రణాళిక(సిఐపి), నగరాభివృద్ధి ప్రణాళిక(సిడిపి),నగర పారిశుద్ధ్య ప్రణాళిక(సిఎస్‌పి), నగర చలనశీలత (సిటీ మోబిలిటీ ప్లాన్) ఏర్పాటు చేయడానికి శ్రమించాల్సి వచ్చింది. ధీనావస్థలో ఉన్న నగరస్థానిక సంస్థలు (యూఎల్‌బి)లు ప్రణాళికలు సిద్ధం చేయడానికి కన్సల్టెంట్లు నియమించాల్సి వచ్చింది. సిడిపి నగరానికి చెందిన వ్యూహాలు, పెట్టుబడులతో కూడి ఒక పూర్ణరూపాత్మక దృష్టికోణంతో ఉండాలి, అయితే ఇది కొన్ని వ్యక్తిగత ప్రాజెక్టుల సేకరణగానే మిగిలిపోయింది. దీనికి కారణం నగర స్థానిక సంస్థల, ప్రజల భాగస్వామ్యంతో తయారు చేయకపోవడమే(హాజార్డ్స్ సెంటర్ 2008).మొత్తం మిషన్‌లోని ప్రణాళికలు సమాంతరంగా నడిచాయి.వీటికి అభివృద్ధి ప్రణాళిక(డిపి)తో ఇతరవాటితో సంబంధం లేకుండా పోయింది. అలాగే దీనికి చట్టబద్ధత కూడా లేకుండా పోయింది. ఇవి ఒక నిధుల సేకరణ ప్రహసనంగా మారాయి తప్ప ప్రజల అవసరాలు తీర్చే రూపాత్మకమైన ప్రణాళికలుగా రూపొందలేదు. పట్టణ పేదలకు అవసరమైన ఇళ్లు మరియు ప్రాథమిక సేవలు కల్పించడం ఈ మిషన్ యొక్క ముఖ్య లక్ష్యం. అయితే విద్యావేత్తలు, ప్రజలు జెఎన్ఎన్ఆర్‌యూఎం ఈ లక్ష్యాన్ని సాధించలేక పోయిందని విమర్శిస్తున్నారు. పెద్ద మౌలిక సదుపాయల ప్రాజెక్టులు ఎక్కువ నిధులను పొందినప్పటికి పేదలకే లక్షితమైన ప్రాథమిక సేవలకు నిధులు పొందలేకపోయాయి(మహాదేవి 2011). చాలా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పెద్ద ప్రాజెక్టుల వల్ల మురికివాడల ప్రజలు తరలించబడ్డారు, వీరు బలపూర్వకంగా నగర వెలుపలకు వెళ్లాల్సి వచ్చింది(సిటీజెన్ గ్రూప్ 2009). అభివృద్ధి ప్రణాళిక(డిపి) వలే నగర అభివృద్ధి ప్రణాళిక(సిడిపి) కూడా అసంఘటిత రంగానికి సరిపడవు.

మొత్తంగా ఈ మిషన్ మౌలిక సదుపాయాల కల్పన, నగర నిర్వహణలో సంస్కరణలు అనే తన లక్ష్యాలను అధిగమించడంలో విఫలమైంది. సాక్ష్యరూపితంగా చూస్తే దీనికి కారణం ఒకే సిద్ధాంతం అన్ని నగరాలను మార్పుచేయగలదని భావించడమే. వివిధ నగరాలకు వివిధ మౌలిక సదుపాయాల కల్పన, నిర్వహణ సంస్కరణల అవసరం ఉంది. ప్రస్తుతం ఉన్న వాస్తవిక నిర్వహణ వ్యవస్థ, వివిధ రకాలుగా ఉన్న రాజకీయ వాస్తవాలు, నగరాల చరిత్ర, వివిధ వర్గాల అవసరాలు దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంది.

**ముగింపు**

ఖచ్చింతంగా చెప్పాలంటే పట్టణ ప్రణాళిక, మాస్టర్ ప్లానింగ్ మరియు ఇటీవలి ప్రాజెక్ట్ బేస్డ్ ప్లానింగ్ స్వచలింతంగా మెరుగైన ప్రణాళిక యుక్త నగరాలను, జీవ నగరాలను ఇవ్వలేవు. నిపుణులచే నడుపబడ్డ ప్రణాళికలో ప్రణాళిక, జీవిత వాస్తవాలపై మార్పులు, సవాళ్లలను విభజిస్తోంది. అయితే కాలం చెల్లిన ప్రణాళిక వ్యవస్థ మరియు రాజకీయ వాస్తవాల మధ్య మనం ఖచ్చితమైన లక్ష్యాలను ఏలా సాధిస్తాం? మొదటిగా మనం ప్రణాళిక అధారిత వాస్తవమైన అచరణపై పునరాలోచన చేయాలి. సాంకేతిక మరియు రాజకీయ కోణాలమధ్య భావాత్మక ప్రణాళిక చర్చ, చట్ట బద్ధ, చురుకైన వ్యూహాత్మక పత్రాల రూపకల్పన, అనధికార రూపంలో ఉన్న సంప్రదింపుల వ్యవస్థ, అభివృద్ధి హక్కులపై ఉన్న సవాళ్లు మొదలైన అంశాలు. సంఘటిత, అంసంఘటిత వ్యవస్థల మధ్య చర్చలు జరగాలే తప్ప ప్రస్తుతం ఉన్న గత ఆచరణకు దూరంగా ఉండాలి. కేవలం నిపుణుల భాగస్వామ్యమే కాకుండా ప్రజల భాగస్వామ్యం కూడా ఉండేటట్టు చూడాలి.

రెండోవది, కేంద్రీకృత, రాజకీయేతర ప్రణాళిక అవశ్యకత. భూ కేటాయింపులో, ప్రణాళికల రూపకల్పనలో మరింత స్థానిక పజల భాగస్వామ్యం. ప్రస్తుతం యూఎల్‌బి యొక్క ప్లానింగ్ అథారిటీని 74వ రాజ్యాంగ సవరణ ద్వారా వీరు ప్రణాళిక రూపకల్పనలో సహాయకారిగా మాత్రమే వ్యవహారిస్తారు. ప్రజలకు జవాబుదారిగా చేశారు. ప్రజాప్రతినిధులకు ఇక మీదట ప్రణాళిక రూపకల్పనలో అజమాయిషి ఉండదు. అధికారిక జోక్యం తక్కువగా ఉండడంతో జవాబుదారి, నగర సమస్యలను విస్మరించి వీరు వ్యక్తిగత ప్రయోజనాలు పొందుతున్నారు. అయితే ప్రణాళిక అన్నది కేవలం సాంకేతిక పరమైన అంశమేకాకుండా వివిధ సందర్భాల్లో రాజకీయ ప్రయోగ అవశ్యకత కూడా ఉంది.


చివరిగా మనం గుర్తించాల్సిన విషయం ఏమిటంటే చాలా నగరాలు అభివృద్ధి ప్రణాళిక(డిపి) లేకుండా, ఇది రాకముందే అభివృద్ధి చెందాయి. డిపి అభివృద్ధికి ఒక ప్రమాణిక పత్రం మాత్రం కాదు. డిపి మరియు దీని వ్యవస్థ చట్టబద్ధత మరియు చట్టబద్ధతకాని వాటికి సరిహద్దులు నిర్ణయించడానికే పరిమితం కాకూడదు. చట్టబద్ధం, చట్టబద్ధం కాని విషయాలు వివిధ వర్గాల ప్రేరేపితమై ఉంటాయి. ఇది నగరం యొక్క కార్యశీలతను పెంచడానికి దృష్టిసారించాలి. ఒక ముఖ్యంగా అసంఘటిత రంగం జీవసామర్థ్యం పెంపొందించాలి. ఇది సంఘటిత రంగంలో ఉన్న చాలా మంది ప్రజల జీవన స్థితిని మెరుగుపర్చి దీనితో ముడిపడిఉన్న అసంఘటిత రంగం ఆర్థిక వ్యవస్థను మెరుగుపర్చాల్సి ఉంది. ■

# ఎబోలా మహమ్మారి

సుడాన్‌లోని జాకా అనే గ్రామంలోనూ, కాంగోలోని ఎబోల నది ఒడ్డున ఉన్న యంకుబు గ్రామంలోనూ 1976లో ఒకేసారి ఈ వ్యాధి బయటపడింది. దీనిని మొదటగా గుర్తించిన వాడు 'పీటెర్ పయటె' ఆఫ్రికాలోనే ఒక జాతిగబ్బిలంలో ఈ వైరస్ ఉంటుందని కనుగొన్నారు. వీటిని తిన్న మనిషి శరీరంలోకి మొదటి దశలోను, తర్వాత మనిషి నుండి మనిషికి వేగంగా విస్తరించింది. సార్స్ వ్యాధి వచ్చిన 8100మందిలో కేవలం 774 మంది మాత్రమే మరణిస్తే, ఎబోలా వచ్చిన 1780మందిలో 960మంది చనిపోయారు. ఈ వ్యాధిలో మరణాలు 60–90శాతం వరకు ఉన్నట్లు అంచనా! ఈ క్రిమి శరీరంలోకి వచ్చిన 21 రోజుల వరకు లక్షణాలేమి ఉండవు. శారీరక స్రావాలద్వారా మాత్రమే ఇతరులకు చేరుతుంది. ఈ వైరస్ సోకినపుడు ప్రధానంగా ఒంట్లోని రక్తాన్ని గడ్డకట్టించే లక్షణం పోతుంది. తద్వారా రోగి ముక్కు, చెవులు, కళ్ళు నవరంధ్రాల ద్వారా రక్తస్రావం జరిగి చనిపోతాడు. జ్వరం, తలనొప్పి, నీరసం, వాంతులు మొదలైనవి ఈ రోగానికి ప్రాథమిక లక్షణాలు. ఎబోలా పాజిటివ్ వ్యక్తులలో ఎనభైశాతం వరకు మరణాలు ఉండటంతో దీనిపై ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన చెలరేగుతున్నది.



### ఎబోలా వ్యాప్తి తీరు




ఆధారం : ప్రపంచ ఆరోగ్య సంస్థ

ప్రస్తుతం పరిస్థితి ఎంత తీవ్రంగా ఉన్నదంటే వ్యాధి తీవ్రంగా ఉన్న లైబీరియా, గినియా సియర్రాలియోన్ వంటి పశ్చిమ ఆఫ్రికా దేశాలలో రెడ్‌క్రాస్ వంటి సహాయక బృందాలు కూడా వెనక్కి వచ్చేస్తున్నాయి. లైబీరియన్ అధ్యక్షుడు ఎలెన్‌జాన్సన్ సర్లీఫ్, సియర్రాలియోన్ అధ్యక్షుడు ఎర్న్‌స్ట్ కొరోమాలు ఇద్దరూ తమ అమెరికా పర్యటనను రద్దు చేసుకుని తమ దేశాల సరిహద్దులను మూసివేసి సహాయక చర్యలలో తీవ్రంగా నిమగ్నులయ్యారు. మరణాలరేటు తీవ్రంగా ఉండటంతో ప్రజలు ఈ వ్యాధితో మరణించిన కుటుంబ సభ్యులను, బంధువులను రోడ్ల పైనే వదిలి వేస్తుండడంతో ప్రభుత్వమే సామూహిక ఖననానికి చర్యలు తీసుకుంటున్నది. ప్రజల అజ్ఞానంతో ఇది తాము గత జన్మలో చేసిన పాపాలకు దేవుడు విధించిన శిక్ష అని భావిస్తూ వ్యాధి ప్రబలకుండా తగిన రక్షణ చర్యలు కూడా తీసుకోవడంలేదు. సియార్రా లియోన్‌లోని ఇద్దరు అమెరికన్‌లు కూడా ఈ వ్యాధి బారినపడడంతో ఇపుడు అమెరికా కూడా ఈ వ్యాధి నియంత్రణ మీదే ఉంది.

బ్రిటన్, జర్మనీ, అమెరికా, ఫ్రాన్స్ వంటి పశ్చిమదేశాలు ఉత్తరాఫ్రికా ప్రయాణించే తమ దేశ పౌరులకు హెచ్చరికలు జారీ చేశాయి. వ్యాధి తీవ్రంగా ఉన్నా మూడు ప్రధాన దేశాలలో తక్షణ సహాయ చర్యలకోసం ఆఫ్రికా అభివృద్ధి బ్యాంకు, ప్రపంచబ్యాంకు కలిసి 260మిలియన్ డాలర్లను విడుదలచేశాయి.

---

**నాగశశాంక,** ఫ్రీలాన్సర్

అమెరికన్ పరిశోధనలలో పొగాకు మొక్క నుంచి వచ్చే ఒక రసము ఎలుకలనుంచి తీసిన యాంటీబాడీలు ఈ వ్యాధి నియంత్రణలో కొంతవరకు సఫలీకృతం అయినట్లు తెలుస్తుంది. అమెరికన్ రక్షణ శాఖ ఈ పరిశోధనలలో తీవ్రంగా నిమగ్నమై ఉంది. ఇలా మొక్కల నుంచి తీసిన మోనో క్లోనల్ యాంటీబాడీలను ప్లాంటీ బాడీస్ అని పిలుస్తున్నారు.

### 2014 ఎబోలా అవుట్‌బ్రేక్




ఎలుకలలో అభివృద్ధి చేసిన మోనోక్లోనల్ యాంటీబాడీలు వ్యాధిని ప్రాథమిక దశలో విజయవంతంగా అరికట్టగలిగినట్టు ఈ వ్యాధి బారినపడిన ఒక అమెరికన్ పై జరిపిన పరిశోధనలు తెలియచేశాయి. నేటి ఆధునిక కాలంలో వేగవంతమైన రవాణా సాధనాల కారణంగా ఈ వ్యాధి అతి తక్కువ కాలంలో ప్రపంచం లో ఏ మూలనైనా ప్రబలే ప్రమాదం ఉంది. ఎందుకంటే ఇరవై ఒక్కరోజుల వరకు ఈ వ్యాధి లక్షణాలు బయటకు కనబడవు కనుక. మన దేశంలో కూడా ఇటీవలే నైజీరియా నుంచి చెన్నై వచ్చిన ఒక వ్యక్తిలో ఈ వ్యాధి లక్షణాలు ఉన్నట్లు కలకలం రేగింది. పేదరికం, అజ్ఞానంతో కొట్టుమిట్టాడుతున్న ఈ ఆఫ్రికన్ దేశాలలో ఇటీవల తెల్లవారి ద్వారా ఈ వ్యాధి ప్రబలుతున్నదని, ఐరోపా దేశాల వారు ఈ వ్యాధి క్రిములను ఆఫ్రికన్ ప్రజలలో ప్రవేశపెట్టి పరీక్షలు నిర్వహిస్తున్నారన్న పుకార్లు ప్రబలడంతో వైద్య సహాయాలు అందచేస్తున్న పశ్చిమదేశాలు వైద్యుల మీద రెడ్‌క్రాస్ వంటి సహాయక సంస్థల సిబ్బందిపైన ప్రజలు దాడులు చేస్తుండడంతో వ్యాధి నియంత్రణకు తీవ్రమైన ఆటంకం ఏర్పడుతున్నది. ఇప్పటికీ ఈ మూడు దేశాలలో నిరక్షరాస్యత, తీవ్రమైన అనారోగ్యాలు, వజ్రాలు గనులకోసం, సామూహికంగా ఒకరినొకరు చంపుకోవటం వంటి కారణాలతో గత రెండు దశాబ్దాలలో నాలుగు లక్షలకు పైగా ప్రజలు మరణించారు. ప్రారంభంలో ఎబోలా హెమరేజిక్ ఫీవర్ గబ్బిలాల నుంచి మనుషులకు వ్యాపించింది. అంతకన్నా మూడు రెట్లు వేగంతో నేడు మనుషుల నుంచి మనుషులకు తీవ్రంగా వ్యాపిస్తున్నది. వైరస్ శరీరంలోకి ప్రవేశించిన రెండు రోజుల నుండి మూడు వారాల లోపు జ్వరము, తలనొప్పి,

యోజన

**అక్టోబరు 2014** ప్రత్యేక సంచిక **"అసంఘటిత రంగం"** ప్రత్యేకాంశంగాను, నవంబర్ 2014 సంచిక **"సాంకేతికత, సృజనాత్మకత మరియు విజ్ఞాన ఆర్థిక వ్యవస్థ"** అనే ప్రత్యేకాంశంగా వెలువడనున్నాయి.

యోజన (తెలుగు) పత్రిక చందా వివరాలు, చిరునామా మార్పు, పత్రిక చేరకపోవడం వంటి విషయాలపై ఫోన్ నెంబర్ 040–23310162 పై నేరుగా సంప్రదించవచ్చు. యోజన పత్రిక చందాకు సంబంధించిన వివరాల కోసం yojana_subscribe@yahoo.in కి మెయిల్ చేయగలరు.

**– *సీనియర్ ఎడిటర్***

కండరాల నొప్పులు, వాంతులు, విరేచనాలు, గొంతు, బొంగురుపోవటం వంటి లక్షణాలతో లివర్, మూత్రపిండాల పై దాడి చేస్తుంది. రెండవ దశలో శరీరంలో అంతర్గతంగాను కళ్ళు, ముక్కు, చెవుల నుండి తీవ్రంగా రక్తస్రావం జరిగి మనిషి చనిపోతాడు.

మన దేశంలో కేంద్రప్రభుత్వం ఈ వ్యాధి నివారణకోసం ఒక అత్యాయిక విభాగాన్ని మూడు 24×7 టెలిఫోన్ లైన్లను అందుబాటులో ఉంచింది. (011–23061469, 23063205, 23061302)

మెడిసిన్స్ సాన్స్‌ఫ్రాంటియర్స్ (ఎం.ఎస్.ఎఫ్) అనే అంతర్జాతీయ స్వచ్ఛంధ సంస్థ ఈ వ్యాధి పీడితులలో మరణాల రేటు తొంభైశాతంగా ఉందని దీని నివారణకు / నియంత్రణకు యుద్ధ ప్రాతిపదికన ప్రపంచ దేశాలన్నీ కలసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చింది. ఈ వ్యాధిలో ఇంతవరకు అయిదు రకాల ఉప వర్గాలను గుర్తించడం జరిగింది. ఈ వ్యాధి ప్రాథమిక లక్షణాలు మలేరియా, టైఫాయిడ్, మెనింజైటిస్, ప్లేగ్ వంటి వ్యాధుల లక్షణాలను పోలి ఉండటంతో నిపుణులు వ్యాధిని గుర్తించడంలో పొరపాటుపడే అవకాశం ఉంది. శరీరంపై ఎర్రటి దద్దుర్లు, కళ్ళు ఎర్రపడటం, తీవ్రంగా ఎక్కిళ్ళు రావడం, ఛాతీనొప్పి, ఆహారం త్రాగటం / తినటంలో ఇబ్బంది వంటివి కూడా ఈ వ్యాధి లక్షణాలే అని ఎంఎస్ఎఫ్ తెలియచేస్తున్నది. ట్రీట్‌మెంట్ చేస్తున్న వైద్యుడు వైద్యసిబ్బంది కళ్ళ అద్దాలను మెడికల్ మాస్కులను పూర్తిగా పాదాల వరకు కప్పి ఉంచే వస్త్ర ధారణ వంటి వాటితో రోగి శరారీక ద్రవాల, తుమ్ము, దగ్గు కూడా తుంపరలను తమ మీద పడకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలి. మన దేశం వంటి పేదరికం అధికంగా ఉన్న దేశాలలో, ముఖ్యంగా ప్రజలలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉంటున్నపుడు ఈ వ్యాధికి సంబంధించిన సమగ్ర అవగాహన ప్రజలకు కల్పించాల్సిన అవసరం ఎంతో ఉంది.




## జాతీయ గీతం




ఉరుగ్వే జాతీయ గీతం మిగతా ప్రపంచదేశాల జాతీయ గీతాలకన్నా అతిపెద్దది (105 మ్యూజిక్ బార్లు), పూర్తిగా గానంచేయడానికి ఏడు నిమిషాలు పడుతుంది. ఉగాండా జాతీయ గీతం అత్యంత చిన్నది. దీనికి కేవలం నిముషంకన్నా తక్కువ సమయం పడుతుంది. మనజాతీయ గీతానికి 52 సెకన్లు పడుతుంది.

## గెజిటెడ్ సంతకానికి చెల్లుచీటి



రోజువారీ అనేక విషయాలలో ప్రజలకు గెజిటెడ్ ఆఫీసర్ సంతకం తరచుగా అవసరపడుతూ ఉంటుంది. దీనికోసం ప్రజలు, ముఖ్యంగా గ్రామీణ / మారుమూల ప్రాంతాల వారు అనేక తిప్పలు పడుతుంటారు. ఈ సమస్యలకు చరమగీతం పాడుతూ ఎన్‌డిఎ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. రెండవ పాలన సంస్కరణల సంఘం 12వ నివేదిక సిఫారసు చేసినట్లు వ్యక్తులు ఇకపై తాము స్వయంగా సంతకం చేసినపత్రాలు సమర్పిస్తేచాలు. నోటరీ ఆఫిడవిట్ల విషయంలో కూడా ఇదే విధమైన నిర్ణయం పరిశీలనలో ఉన్నది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు లేఖలు రాసింది.

**కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నూతన ఛైర్మన్ :** రజనీ రజ్దాన్ యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీసన్ నూతన ఛైర్మన్‌గా ఆగస్టు 16వ తేదీన పదవీ బాధ్యతలు స్వీకరించారు. 1973 ఐఎఎస్ హర్యానా బ్యాచ్‌కు చెందిన శ్రీమతి రజ్దాన్ 2010లో కమిషన్ సభ్యులుగా నియమించబడ్డారు.



**ఐఎన్ఎస్ కోల్‌కతా:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆగస్టు 16న మన మొదటి దేశీయ యుద్ధనౌక ఐఎన్ఎస్ కోల్‌కత్తాను (ముంబాయిలో) ఆవిష్కరించారు. శత్రువుల సబ్‌మెరైన్లు, యుద్ధనౌకలు, నౌకలపై ప్రయోగించే మిస్సైళ్ళు, యుద్ధ విమానాలవంటి వాటినన్నింటినీ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిన ఈ యుద్ధనౌక సమర్ధంగా ఎదుర్కోగలదు. 4800 టన్నుల బరువుగల ఈ నౌకప్రపంచంలో అధునాతనమైనది.




**సాఫ్ట్‌వేర్ మేధావి :** మైక్రోసాఫ్ట్ ఆసోసియేషన్‌లో భాగమైన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ 2010లో మైక్రోసాఫ్ట్ పురస్కారాన్ని ఢిల్లీకి చెందిన 16 సంవత్సరాలు అరిజిత్ కన్సల్ గెలుపొందాడు. ప్రపంచవ్యాప్తంగా 130 దేశాల నుండి నాలుగు లక్షల మంది పోటీలో పాల్గొనగా కన్సల్ తుది విజేతగా 5వేల అమెరికన్ డాలర్ల బహుమతిని గెలుచుకున్నాడు.



**పోలియో :** పాకిస్తాన్ నుండి పోలియో వైరస్ ఇతర దేశాలకు వేగంగా విస్తరిస్తున్నదని ప్రపంచ ఆరోగ్య సంస్థ తన ఆందోళనను ప్రకటించింది. పాకిస్తాన్ నుండి ఇజ్రాయల్ ఇరాక్, సిరియా, పాలస్తీనాలకు ఈ వైరస్ ఇప్పటికే వ్యాప్తి చెందిందనీ, దీనివల్ల 2014 సంవత్సరం అంతానికి ఈ మహమ్మారిని ప్రపంచం నుండి సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యం నెరవేరదేమోనని డబ్ల్యుహెచ్ఓ తన అందోళనను వెలిబుచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి నివేదిక ప్రకారం మొత్తం ప్రపంచ దేశాలలో పాకిస్తాన్‌లోనే ఈ వ్యాధి ఇంకా ప్రబలిఉన్నది. దీనివల్ల ప్రధానంగా పొరుగుదేశాలకు అధిక ప్రమాదం.






**ఉపాధి హామీ పథకం :** ఇకపై మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సక్రమ అమలుకు అంతరిక్ష పరిజ్ఞానాన్ని వినియోగించనున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ ఈ మేరకు ఒక ప్రకటన చేస్తూ ఉపగ్రహాల ద్వారా పూర్తయిన పనిని విశ్లేషిస్తామన్నారు. దీనివల్ల ఉపాధి హామీ వేతనాలను శ్రామికులకు మరింత వేగంగా అందచేసేందుకు వీలవుతుందని ఆయన అన్నారు.

**న్యూ ఆర్మీ చీఫ్ :** జనరల్ దల్బీర్ సింగ్ సుహాగ్ భారత నూతన సైన్యాధిపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. శ్రీలంక శాంతి పరిరక్షణ దళంలో చురుకైన పాత్ర పోషించిన జనరల్ సుహాగ్ ఇంతకుముందు ఈస్టర్న్ ఆర్మీ కమాండర్‌గా ఉండేవారు.



ఆయన నూతన పదవిలో 30 నెలలు కొనసాగుతారు.

**నదుల అనుసంధానం :** రానున్న పది సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం దేశంలోని 30 నదుల అనుసంధాన ప్రక్రియను పూర్తిచేయనున్నది. ఆయా రాష్ట్రాల సహకారంతో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడం వల్ల అదనంగా 35 మిలియన్ హెక్టార్ల భూమిసాగులోకి వస్తుందని, 34 వేల మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని కేంద్రం జలవనరుల, నదుల అభివృద్ధి శాఖమంత్రి ఉమాభారతి అన్నారు.



**శవ దహనానికి నిబంధనలు :** ఇకపై మరణించిన వారిని శ్మశానంలో దహనం చేయడం అంత సులభం కాదు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం మృతుని గుర్తింపు పత్రాన్ని శ్మశానంలో దాఖలు చేయాలనే నిబంధన విధించింది. దీనివల్ల సంబంధితులకు డెత్ సర్టిఫికెట్‌కోసం ఎక్కువ శ్రమ పడాల్సిన అవసరంలేదు.





**పాల రైలు :** భారతదేశపు మొట్టమొదటి పాలరైలు కేవలం పాలు, పాలు ఉత్పత్తులను రవాణా చేసేందుకు పలన్‌పూర్ (గుజరాత్) కాన్పూర్ సమీపంలోని భీమ్‌సేన్ (ఉత్తరప్రదేశ్)ల మధ్య ప్రారంభమైంది. ఈ రైలు 19 వేగన్లతో ఐదు లక్షల లీటర్ల పాలను, 65 టన్నుల పాలపొడినీ, ఇతర పాడి ఉత్పత్తులను భీమ్‌సేన్‌కు రవాణా చేసింది. ప్రతినెలా ఇటువంటి 12,13 రైళ్లు పలన్‌పూర్ నుండి భీమ్‌సేనుకు పయనమవుతాయి. ఇలాంటి పాల రవాణాను అహ్మదాబాద్ – హౌరా, ఓఖా – ముంబై సెంట్రల్, పోర్‌బంద్ – హౌరా రైళ్ళకు కూడా జతచేస్తారు.

**మానవాభివృద్ధి నివేదిక :** ఐక్యరాజ్యసమితి రూపొందించిన మానవాభివృద్ధి నివేదిక 2013లో మన దేశం 135వ స్థానంలో నిలిచింది. ప్రపంచంలోని 187 దేశాల అభివృద్ధిని సూచించే ఈ నివేదికలో గత రెండు సంవత్సరాలుగా మన దేశం అదేస్థానంలో నిలిచింది.




**ప్రపంచంలో ఎత్తైన వంతెన :** లడఖ్‌లోయలోని ద్రాస్ – సురు నదుల మధ్యనున్న బ్రైలిబ్రిడ్జి ప్రపంచంలోనే ఎత్తైనది. ఆగస్టు 1982లో భారతీయ సైన్యం నిర్మించిన ఈ వంతెన 30 మీటర్ల (98 అడుగులు) పొడవు, 5,602 మీటర్ల (18,379 అడుగులు) ఎత్తులో ఉన్నది.



**ఫుడ్ కార్పొరేషన్ పునర్వ్యవస్థీకరణ :** భారత ప్రభుత్వ ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ)ను పునర్వ్యవస్థీకరించడానికి కేంద్రం ఒక సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఆహార ధాన్యాల ధరలనునియంత్రిస్తూ వృథాను అరికట్టే ఉద్దేశ్యంతోనే ఈ చర్యను చేపట్టారు. ప్రధాని నరేంద్రమోడీ ఎన్నికల వాగ్దానాలలో ఒకటైన ఈ చర్యలో భాగంగా ఎఫ్‌సిఐను ఆహార ధాన్యాల సేకరణ, నిర్వహణ, పంపిణీ అనే మూడు విభాగాలు చేస్తారు. కేంద్ర మాజీ ఆహార మంత్రి శాంతకుమార్ నేతృత్వంలోని ఈ కమిటీ మూడు నెలల్లో తన నివేదికను సమర్పిస్తుంది.




*యోజన సంపాదకవర్గం*




# విజ్ఞాన విపంచి

ప్రాతూరి పోతయ్యశర్మ

1. 68వ భారత స్వాతంత్ర్యదినోత్సవం నాడు ప్రకటించిన ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన వివరాలేవి?
(ఎ) పేదవారికి బ్యాంక్ అకౌంట్ తెరవడం కోసం (బి) డెబిట్ కార్డ్ కోసం (సి) రూ. ఒక లక్ష ఇన్సూరెన్స్ కవర్‌కోసం (డి) పైవన్నీ (దీన్ని ఫైనాన్షియల్ ఇన్‌క్లూషన్ అనవచ్చును.

2. భారతప్రధానమంత్రి నరేంద్రమోడీ లడక్ అభివృద్ధికి తోడ్పడేవి ఏవని చెప్పారు?
(ఎ) ప్రకాష్ (శక్తి) (బి) పర్యావరణ్ (పర్యావరణం)(సి) పర్యాటక (టూరిజం)(డి) పైమూడు

3. 16వ లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ ఎవరు?
(ఎ) ఎం. థంబిదురై (బి) కరియముండా
(సి) పి.జె. కురియన్ (డి) సి. కమల్‌నాథ్

4. "స్ట్రిక్ట్‌లీ పర్సనల్" పుస్తక రచయిత్రి ఎవరు?
(ఎ) దామన్ సింగ్ (బి) సంజయబారు
(సి) అనిరుధ్‌భట్టాచార్య (డి) హిల్లరీక్లింటన్

5. ఆరవ ఎకనామిక్ సెన్సస్ ఎప్పుడు నిర్వహించారు?
(ఎ) జనవరి 2013 – ఏప్రిల్ 2014
(బి) 2011 (సి) 2001 (డి) 1991

6. పశ్చిమ కనుమలలో (మహారాష్ట్రలో) ఉన్న మాలిన్ దుర్ఘటనకు ఏది కారణం అనుకుంటున్నారు?
(ఎ) 450 నుండి 600 మిల్లీమీటర్ల వర్షపాతం కురవడం (బి) లాండ్ లెవెల్లింగ్ కోసం భారీ యంత్రాలు వాడడం (సి) విండ్ మిల్స్ కోసం అటవీ భూమిని కేటాయించడం (డి) పైవన్నీ

7. 'ధింభే డ్యాం' ఎక్కడ ఉంది?
(ఎ) మహారాష్ట్ర (బి) గుజరాత్
(సి) రాజస్థాన్ (డి) హిమాచల్‌ప్రదేశ్

8. పశ్చిమకనుమలలో పర్యావరణ అధ్యయనం కోసం తయారు చేసిన రిపోర్టు ఏది?
(ఎ) డా. మాధవ్ గాడ్గిల్ యొక్క వెస్టర్న్ ఘాట్స్ ఎకాలజీ ఎక్స్‌పర్ట్ పానెల్ (డబ్ల్యుజిఇఇపి)రిపోర్ట్
(బి) సర్కారియా కమిషన్ రిపోర్టు
(సి) రంగరాజన్ కమిటి రిపోర్టు
(డి) ఇవేవీ కావు

9. భీమశంకర్ కొండలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
(ఎ) మహారాష్ట్ర (బి) కర్నాటక
(సి) కేరళ (డి) తమిళనాడు

10. ఛుక్ హెగెల్ ఏ దేశ డిఫెన్స్ సెక్రటరీ?
(ఎ) యుఎస్ఎ (బి) యుకె
(సి) ఫ్రాన్స్ (డి) చైనా

11. ఎబోలానది ఎక్కడ ప్రవహిస్తోంది?
(ఎ) ఆఫ్రికా (బి) జర్మనీ
(సి) రష్యా (డి) ఉక్రెయిన్

12. ఎబోలా వైరస్ ఏదేశాలలో వ్యాపించింది?
(ఎ) లైబేరియా (బి) సియారాలియోన్
(సి) గినియా (డి) పై అన్ని దేశాలలో

13. బేసిక్‌లో (BASIC)గల దేశాలేవి?
(ఎ) బ్రెజిల్ (బి) సౌత్ ఆఫ్రికా
(సి) ఇండియా, చైనా (డి) పైవన్నీ వరుసగా

14. 'మౌంట్ సింజార్' ఎక్కడుంది?
(ఎ) కువైట్ (బి) ఇరాక్
(సి) లిబియా (డి) దక్షిణాఫ్రికా

15. విదేశాలకు తేయాకు ఎగుమతి చేసి భారతదేశం ప్రతిఏటా ఎంత సంపాదిస్తుంది?(కోట్ల రూపాయలలో)
(ఎ) 1000 (బి) 800 (సి) 600 (డి) 400

16. భారతరాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో ప్రస్తుతం ఎన్ని భాషలున్నాయి?
(ఎ) 18 (బి) 22 (సి) 16 (డి) 14

17. ప్రపంచ ఇండిజినస్ పీపుల్ రోజు ఎప్పుడు?
(ఎ) ఆగస్టు 6 (బి) ఆగస్టు 9
(సి) ఆగస్టు 14 (డి) ఆగస్టు 29

18. వ్యవసాయంలో పేరు ప్రఖ్యాతులు గాంచిన అంకాపూర్ ఏ జిల్లాలో ఉంది?
(ఎ) నిజామాబాద్ జిల్లా(బి) వరంగల్ జిల్లా
(సి) నల్గొండ జిల్లా (డి) మెదక్ జిల్లా

19. భారతదేశంలో చెరకు బాగా పండించే రాష్ట్రం ఏది?
(ఎ) మహారాష్ట్ర (బి) కర్నాటక
(సి) కేరళ (డి) తమిళనాడు

20. నాడైన్ గార్‌డిమర్ ఏ దేశానికి సంబంధించిన రచనలు చేశారు?
(ఎ) దక్షిణాఫ్రికా (బి) ఈజిప్ట్
(సి) దక్షిణ కొరియా (డి) ఆస్ట్రేలియా

21. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) 'దిస్‌ప్లేస్' : అమితాభ బాగ్ ఛీ
(బి) డాటర్ బైకోర్ట్ : రత్నవీర (సి) దిక్రూక్‌డ్ మెయిడ్ : డాన్ వైలెటా (డి) పైవన్నీ

22. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) 60మినిట్స్ : ఉపేంద్ర నంబూరి
(బి) సన్స్ ఆఫ్ బ్రహ్మ : ధృబహజారికా
(సి) ఫైర్ ఆల్టార్ : కేకు దారూవాలా (డి)పైవన్నీ

23. 'అజ్నాలా' సంఘటన ఎప్పుడు జరిగింది?
(ఎ) 1-8-1857 (అజ్నాలా అమృతసర్ దగ్గరుంది) (బి) 1947 (సి) 1942 (డి) 1930

24. 'గిద్దా' నృత్యం ఏ రాష్ట్రంలో ప్రసిద్ధి?
(ఎ) పంజాబ్ (బి) పశ్చిమబెంగాల్
(సి) ఒడిషా (డి) అరుణాచల్ ప్రదేశ్

25. భారత్ బిల్‌పేమెంట్ సిస్టం (బిపిపిఎస్) వివరాలేవి?
(ఎ) దీన్ని ఆర్‌బిఐ ప్రతిపాదించింది
(బి) ఇంది ఎనీటైం ఎనీవేర్ (ఎప్పుడైనా ఎక్కడైనా) అనే పద్ధతిలో ఉంటుంది
(సి) బిబిపిఎస్ & బిఎబిపిఓయుఎస్ అనే పద్ధతిలో ఇది ఉంటుంది. ఇది ఇంటర్ ఆపరబుల్‌సిస్టం (డి) పైవన్నీ

26. రాబిన్ విలియమ్స్ నటించిన సినిమాలేవి?
(ఎ) గుడ్‌మార్నింగ్, వియత్నాం (1987)
(బి) గుడ్‌విల్ హంటింగ్ (1997)
(సి) వన్ అవర్ ఫొటో (2002) (డి) పైవన్నీ

27. భారతదేశానికి ఎంతమంది స్కిల్డ్ (నైపుణ్యం గలవారు) పనివారు కావాలని అంచనావేసి అప్రెంటిస్ బిల్‌పాస్ చేశారు? (అంకెలు లక్షల్లో)
(ఎ) 4.29 (బి) 23.75
(సి) 6.00 (డి) 800

28. ఎన్‌జెఎసి అమలు చేయటానికి భారతరాజ్యాంగ సవరణ చేయాల్సిన విధానం ఏది?
(ఎ) రాజ్యసభ, లోకసభలో 2/3వంతు సభ్యులుండాలి & ఓటు వేయాలి (బి) 50శాతం రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించాలి (సి) తర్వాత రాష్ట్రపతి ఆమోదానికి పంపాలి (డి) పైవన్నీ

29. భారత రాజ్యాంగ సవరణ 121 దేనికి సంబంధించినది?
(ఎ) నేషనల్ జుడీషియల్ అపాయింట్‌మెంట్స్ కమిషన్ బిల్ (బి) అధికార భాషలు (సి) లోక్‌సభ హక్కులు (డి) రాజ్యసభ హక్కులు

30. UPSC కొత్త చైర్మన్ ఎవరు?
(ఎ) రజని రాజ్‌దాన్ (బి) ఆర్ఎ మహేల్కర్
(సి) కె. నట్వర్‌సింగ్ (డి) వీరెవరు కారు

31. నేషనల్ జుడీషియల్ అపాయింట్‌మెంట్స్ కమిషన్ బిల్ 2014 ప్రకారం, కమిషన్‌లో ఎవరెవరు ఉంటారు?
(ఎ) చైర్మన్ (సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి) (బి) ఇద్దరు సభ్యులు (సుప్రీంకోర్టు న్యాయమూర్తులు) (సి) ఇద్దరు సభ్యులు ప్రముఖ వ్యక్తులు, న్యాయశాఖమంత్రి (డి) మొత్తం 6గురు (పైవివరాల ప్రకారం)

32. ప్రతిపాదిత నేషనల్ జుడీషియల్ అపాయింట్ మెంట్స్ కమిషన్ బిల్ 2014 విధులేవి?
(ఎ) న్యాయమూర్తుల నియామకం & బదిలీలో (బి) న్యాయ మూర్తుల జీతాలు (సి) న్యాయ మూర్తుల పర్సనల్ జీవితాలు (డి) ఇవేవీకావు

33. డబ్ల్యుటిఓ ప్రతిపాదిత ట్రేడ్‌ఫెసిలిటేషన్ అగ్రిమెంట్ (టిఎఫ్ఎ) వలన ఏ రకమైన ఉపయోగం ఉంది?
(ఎ) అంతర్జాతీయ వ్యాపారం చేయడం సులభం అవుతుంది (బి) వ్యాపార ఖర్చులు తగ్గుతాయి. (సి) ఎగుమతి దిగుమతి సుంకాలు తగ్గుతాయి (డి) పైవన్నీ

34. క్రోనికాపిటలిజం దేన్ని తెలుపుతుంది?
(ఎ) ధనికులు బాగా పేరు ప్రఖ్యాతులున్నవారు, ప్రభుత్వం నుండి భూములు, సహజవనరులు పొంది, రాజకీయ నాయకులకు కొంత సొమ్ము ముట్టచెపుతుంటారు (బి) కమ్యూనిజం (సి) సాంకేతిక విప్లవం (డి) హరిత విప్లవం

35. విస్తార అనే కొత్త విమానయాన సంస్థని ఎవరు ప్రారంభించారు?
(ఎ) జెట్ ఎయిర్‌వేస్ (బి) టాటా –ఎస్ఐఎ ఎయిర్ లైన్స్ లిమిటెడ్ (సి) ఇండియన్ ఎయిర్‌లైన్స్ (డి) ఎయిర్ ఇండియా

36. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) పోస్ట్‌హేట్ – కిం్టఎస్సెన్షియల్ ఇండియా : బి.జి. వర్గీస్ (బి) వాన్‌గార్డ్స్ ఆఫ్ గ్లోబలైజేషన్ : రీలాముఖర్జీ ఎడిటర్ (సి) గ్యాస్‌వార్స్ : పరంజయ గుహ ఠాకూర్తా (డి) పైవన్నీ

37. 2014 పిజిఎ ఛాంపియన్ ఎవరు?
(ఎ) రోరి మాకిల్ రాయ్ (బి) ఫిల్‌మికిల్‌సన్ (సి) హెన్రిక్ స్టెన్‌సన్ (డి) రికేఫౌలర్

38. సాసన్ గిర్ నేషనల్ పార్క్ ఎక్కడుంది?
(ఎ) గుజరాత్ (బి) రాజస్థాన్
(సి) మహారాష్ట్ర (డి) మధ్యప్రదేశ్

39. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) షిష్‌లాండింగ్ సెంటర్ (ఎఫ్ఎల్‌సి) దీన్నే మిని హార్బర్ అంటారు (బి) NOI : నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ (సి) EPRI : ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ & ట్రైనింగ్ & రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (డి) పైవన్నీ

40. పూర్తి భారతీయ సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన యుద్ధనౌకను ఇటీవలే విశాఖ పట్నంలో ఆవిష్కరించారు? దానిపేరుఏమిటి?
(ఎ) ఐఎన్‌ఎస్ క్రాంతి బి) ఐఎన్‌ఎస్ విక్రమాదిత్య (సి) ఐఎన్‌ఎస్ సూర్యదీప్ (డి) ఐఎన్‌ఎస్ కమోర్తా

41. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) GCF : గ్రీన్ క్లైమేట్ ఫండ్ (బి) LMDC : లైక్‌మైండెడ్ డెవలపింగ్ కంట్రీస్ (సి) COP : కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (డి) పైవన్నీ

42. జీబ్రాఫిష్‌లోని ఏ రకపు జీవ కణాలతో శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు?
(ఎ) హెమటోపోయిటి కో స్టెమ్ సెల్స్ ( HSC) (బి) ఎర్ర రక్త కణాలు (సి) తెల్ల రక్త కణాలు (డి) ఇవేవీ కావు

43. ఆర్‌బిఐలో కొత్తగా ప్రారంభించనున్న పదవి ఏది?
(ఎ) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సిఓఓ) (బి) జనరల్ మేనేజర్ (సి) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (డి) ఇవేవీకావు

44. ధ్యాన్‌చంద్ వివరాలేవి?
(ఎ) 29/8/1905 నాడు అలహాబాద్‌లో జన్మించారు, 16వ ఏట ఆర్మీలో చేరారు (బి) 1926లో న్యూజిలాండ్‌లో హాకీలో గెల్చారు, తన 23ఏట 1928లో ఒలింపియన్ అయ్యారు (సి) బెర్లిన్‌లో 1936లో మూడవసారి ఒలింపిక్ బంగారుపతకం సాధించారు (డి) పైవన్నీ

45. వరల్డ్‌గోల్డ్ కౌన్సిల్ (డబ్లుజిసి) అంచనాల ప్రకారం 2014లో భారతదేశానికి ఎంత బంగారం కావాల్సి ఉంటుంది? (టన్నుల్లో)
(ఎ) 850–950 మధ్యలో(బి) 16.4
(సి) 394.4 (డి) 200

46. ఏదేశ కరెన్సీని రిజర్వ్ కరెన్సీ అని పిలుస్తారు?
(ఎ) యుఎస్ డాలర్లు (బి) రూపాయి
(సి) యూరో (డి) జపాన్‌యెన్

47. చెస్ ఒలింపియాడ్ ఇటీవల ఎక్కడ నిర్వహించారు?
(ఎ) ట్రాంసో, నార్వే (బి) మాస్కో
(సి) లండన్ (డి) గ్లాస్‌గో

48. 13వ శతాబ్దంలో ఇజ్రాయిల్‌లోని గాజా ప్రాంతాన్ని ఎవరు పరిపాలించారు?
(ఎ) మామ్లుక్ వంశస్థులు (బి) ఒట్టమాన్ సామ్రాజ్యం వారు (సి) గ్రీకులు (డి) రోమన్లు

49. బ్రిటీష్‌వారు ఇజ్రాయిల్ / గాజా ప్రాంతాన్ని ఎప్పుడు తమ ఆధీనంలోకి తీసుకున్నారు?
(ఎ) క్రీస్తు శకం 1917 (బి) 1948
(సి) క్రీస్తుశకం 7వ శతాబ్దం (డి) క్రీస్తు పూర్వం 3,300 సంవత్సరం

50. అజ్జాం అల్ – అహమ్మద్ ఎవరు?
(ఎ) చీఫ్ పాలస్తీనా నెగోషియేటర్ (బి) ఇజ్రాయిల్ ప్రధానమంత్రి (సి) ఇజ్రాయిల్ రక్షణమంత్రి (డి) ఈజిప్ట్ అధ్యక్షుడు

51. శ్రీలంక ప్రెసిడెన్షియల్ కమిషన్ ఆన్‌మిస్సింగ్ పర్సన్స్ (జాడలేని వారి గురించి) చైర్మన్ ఎవరు?
(ఎ) మాక్స్‌వెల్ పరనాగామా (బి) నావిపిళ్ళై
(సి) మార్గరెట్ ఛాన్ (డి) వీరెవరూ కాదు

52. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) ఇన్సూరెన్స్ యాక్ట్ : 1938 (బి) జనరల్ ఇన్సూరెన్స్ బిజినెస్ (నేషనలైజేషన్ యాక్ట్ : 1972 (సి) IRDA Act : 1999 (డి) పైవన్నీ

53. రిపబ్లిక్ ఆఫ్ గినియా రాజధాని ఏది?
(ఎ) కోనాక్రీ (బి) మన్రోవా
(సి) కేప్‌టౌన్ (డి) ప్రిటో రియా

54. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) CAPART : కౌన్సిల్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ పీపుల్స్ యాక్షన్ & రూరల్ యాక్షన్ (బి) TISS : టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (సి) BII : బ్యాంక్ ఆఫ్ ఐడియాస్ & ఇన్నోవేషన్స్ (డి) పైవన్నీ

55. టర్కీ నూతన అధ్యక్షుడు ఎవరు?
(ఎ) రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ (బి) బెంజామిన్ నెట న్యాహూ (సి) జాకోబ్ జూమా (డి)వీరెవరు కారు

56. 'యాజిడిస్' ఏ ప్రాంతంలో నివసిస్తారు?
(ఎ) ఇరాక్ సరిహద్దుల్లో (బి) రష్యా
(సి) ఐర్లాండ్ (డి) కెనడా

57. నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ లెక్కల ప్రకారం పట్టణాలలో నివసించే ఆడపిల్లల్లో ఎక్కువ మంది ఏ కారణంచేత చేసే ఉద్యోగాలు మానేస్తున్నారు?
(ఎ) పెళ్లికావడం చేత (బి) విదేశాలకు వెళ్లడం (సి) ఆరోగ్యకారణాలవలన (డి) ఇవేవి కావు

58. ఎస్ఇబిఐ తయారు చేసిన రియల్‌ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌ల (ఆర్ఇఐటి) విధి విధానాలలో ప్రధాన అంశాలేవి?
(ఎ) కనీసం రూ. 2లక్షలు ఒక యూనిట్ సబ్‌స్క్రిప్షన్‌గా ఉండాలి (బి) స్టాక్ ఎక్ఛేంజ్‌లో లిస్ట్‌అయి ఉండాలి (సి) ఇవి కమర్షియల్ రియల్ ఎస్టేట్ ఎస్సెట్స్‌లో పెట్టుబడి పెట్టవచ్చును (డి) పైవన్నీ

59. దక్షిణ సిల్క్ రోడ్ గుండా ప్రయాణించి, గతంలో ఎవరు భారతదేశానికి వచ్చారు?
(ఎ) మాస్టర్ గ్జువాన్ జాంగ్ (లేక హుయిన్‌సాంగ్ (బి) గావో జెన్‌టింగ్ (సి) మానోసేటుంగ్ (డి) ఇల్‌టుట్‌మిష్

60. మేఘాలయలో గల వివిధ తెగలు ఏవి?
(ఎ) ఖాసి (బి) జాంటియా (సి) గారోస్ (డి) పైవన్నీ

61. సింధు సాధన వివరాలేవి?
(ఎ) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ వారి పరిశోధన ఓడ (బి) 13.5 నాట్స్‌వేగంతో ప్రయాణిస్తుంది (సి) రూ. 2.20 కోట్ల ఖర్చుతో దీన్ని నిర్మించారు (డి) పైవన్నీ

62. స్టీల్ పరిశ్రమలో వాడే క్రోమైట్ ఒడిషాలోని ఎక్కడి గనులలో లభిస్తుంది?
(ఎ) సుకిందాలోయ, (జాజ్‌పూర్ జిల్లా, ఒడిషా) (బి)ఖుద్రేముఖ్ (సి) గోవా (డి) సింగ్‌భూమ్‌జిల్లా

63. కోలం తెగవారు ఏ జిల్లాలో నివసిస్తున్నారు?
(ఎ) ఆదిలాబాద్ జిల్లా (బి) నల్గొండ
(సి) ఖమ్మం (డి) నిజామాబాద్

64. సంస్కృతం భాష మాట్లాడేవారు అత్యధికంగా 558 మంది ఏ జిల్లాలో ఉన్నారు?
(ఎ) సీతాపూర్ (యుపి) (బి) ఆదిలాబాద్ జిల్లా (సి) ఉన్నావో (యుపి) (డి)గోరఖ్‌పూర్

65. క్రీస్తు పూర్వం 1000 – 600 ఏళ్ళనాటి మెగాలిథిక్‌సిస్ట్ సమాధి (గూడు సమాధీ) ఇటీవల ఎక్కడ కనుగొన్నారు?
(ఎ) దాసారం గ్రామం, నేరేడుచర్ల మండలం, నల్గొండ జిల్లా (బి) గుంటూరు జిల్లా (సి) కర్నూలు జిల్లా (డి) కడప జిల్లా

66. బెక్కాలోయ ఏదేశంలో ఉంది?
(ఎ) లెబనాన్ (బి) ఇరాన్
(సి) ఇరాక్ (డి) ఈజిప్ట్

67. యుఎన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో భారతదేశస్థానం ఎంత?
(ఎ) 135 (బి) 187
(సి) 150 (డి) 6

68. యుఎన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం యొక్క మల్టిడైమన్షనల్ పాపర్టీ ఇండెక్స్ (ఎం.ఐ.ఐ) ప్రకారం ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) ప్రపంచంలో 1.2 బిలియన్ల మంది రోజుకు 1.25 డాలర్ల కన్నా తక్కువ ఆదాయంతో బ్రతుకుతున్నారు. (బి) 91 అభివృద్ధి చెందుతున్న దేశాలలో 1.5బిలియన్ల మంది ఆరోగ్యం , విద్య, ప్రమాణిక జీవితం లేకుండా గడుపుతున్నారు. (సి) 800 మిలియన్ల మంది ఏ క్షణమైనా పేరికంలోకి జారవచ్చును. (డి) పైవన్నీ

69. కోన్ సార్‌నాగ్ వివరాలేవి?
(ఎ) ఇది జె & కె లో ఉంది. (బి) 6వ శతాబ్దపు నిల్మత్‌పురాణ్‌లో దీన్ని క్రమసార అనిపిలిచారు (సి) దీన్ని విష్ణుపాదం అనికొలుస్తారు(డి) పైవన్నీ

70. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) 'ఐన్ఐ అక్బరీ : అబుల్ ఫజల్ (బి) కథాసంత్సాగర : సోమదేవ (సి) రాజతరంగిణి : కల్హాణ (డి) పైవన్నీ

71. భారతదేశ ప్రజల తలసరి కార్బన్ డయాక్సైడ్ విడుదల, ఒక సంత్సరంలో ఎంత? టన్నుల్లో?
(ఎ) 1.5 (బి) 4
(సి) 5 (డి) 6

72. సన్‌కోశి, సప్తకోశీ పేర్లతో ఉన్న కోశీనది ఏ దేశంలోని నది బీహార్ రాష్ట్రంలో వరదలకు కారణం అవుతుంది?
(ఎ) నేపాల్ (బి) చైనా
(సి) ఆఫ్ఘనిస్తాన్ (డి) కజకిస్తాన్

73. మల్టీసెన్సార్ మూరోడ్ అబ్జర్వేటరీ ఇండ్ ఆర్క్ ఎక్కడ పెట్టారు?
(ఎ) అంటార్కిటికా (బి) కాంగ్స్‌ఫ్ జోర్డ్ (ఆర్కిటికా) (సి) చంద్రమండలం (డి) ఇవేవికావు

74. భారతదేశంలో జూన్ 1 నుండి జులై 31,2014 మధ్యకాలంలో కురిసిన వర్షపాతం ఎంత? (మి.మీటర్లలో)
(ఎ) 461.7 (బి) 362.9
(సి) 591.3 (డి) 797.6

75. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) పివి సింధు : కాంశ్యపతకం (బి) పి. కాశ్యప్ : బంగారుపతకం (సి) ఆర్‌వి గురుసాయిదత్ : కాంశ్యపతకం (డి) పైవన్నీ (ఇటీవలి 20వ కామన్ వెల్త్ క్రీడలలో గెల్చుకున్నారు)

76. భారతదేశం నేపాల్ దేశంతో ఏర్పాటు చేసుకునే ఎనర్జీలింక్‌లో ఏవేవి ఉన్నాయి?
(ఎ) బీహార్‌లోని రాకాస్సల్ నుండి నేపాల్‌లోని అమ్లేఖ్‌గంజ్ వరకు పెట్రోలియం పైప్‌లైన్ నిర్మాణం (తొలిదశలో) (బి) రెండవ దశలో ఖాట్మాండు వరకు పైప్‌లైన్ పొడిగించడం (సి) డీజిల్, కిరోసిన్‌లుసరఫరా చేయడం (డి) పైవన్నీ

77. ఆక్సాయ్‌ఛిన్ ఎక్కడుంది?
(ఎ) ఇండియా – చైనా సరిహద్దుల్లో
(బి) ఇండియా – బర్మా సరిహద్దుల్లో
(సి) ఇండియా – శ్రీలంక సరిహద్దుల్లో
(డి) ఇవేవీకావు

78. కారకోరంపాస్ ఎక్కడుంది?
(ఎ) అరేబియా సముద్రంలో (బి) హిమాలయాలలో (సి) బంగాళాఖాతంలో (డి) హిందూ మహాసముద్రంలో

79. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) HTM: హెల్డ్ టు మె చ్యూరిటి(బి) NDTL : నెట్ డిమాండ్ & టైం లయ బిలిటీస్ (సి) SLR : స్టాట్యుటరీ లిక్విడిటి రేషియో(డి) పైవన్నీ

80. నేపాల్‌లో నరేంద్రమోడి చేసిన ప్రకటనలు ఏవి?
(ఎ) ఒక బిలియన్ డాలర్ల లైన్ ఆఫ్ క్రెడిట్ : మౌలిక సదుపాయాలు & ఎనర్జీ ప్రాజెక్టులకోసం (బి) సార్క్ ఉపగ్రహం ఆరోగ్యం, విద్యకోసం (సి) పంచేశ్వర్ మల్టీపర్పస్ ప్రాజెక్టు మొదలు పెట్టడం (డి) పైవన్నీ (హెచ్ఐటి : హైవేస్, ఇన్ఫర్మేషన్ వేస్ & ట్రాన్స్‌వేస్‌తో కలిపి)

81. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ & పాలసీ అంచనాలు ప్రకారం భారతదేశం నల్లధనం, జిడిపిలో ఎంత శాతం ఉంది?
(ఎ) 1980 దశకంలో : 71.8శాతం
(బి) 1990 దశకంలో : 57.8శాతం
(సి) 2000 దశకంలో : 44.9శాతం
(డి) పైవన్నీ

82. గోల్కొండ కోటను ఎవరెవరు అభివృద్ధి చేశారు?
(ఎ) సుల్తాన్ కులి (బి) జంషీడ్ కులి కుతుబ్‌షా (సి) ఇబ్రహీం కుతుబ్‌షా (డి) పై ముగ్గురూ వరుసగా

83. కాకతీయులు నిర్మించిన గోల్కొండ, బహమనీ సుల్తాన్‌లకు ఎపుడు దక్కింది?
(ఎ) క్రీస్తు శకం 1365 (బి) క్రీస్తు శకం 1687 (సి) క్రీస్తు శకం 1742 (డి) ఇవేవికావు

84. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) 'వన్ లైఫ్ ఈజ్‌నాట్ ఎనఫ్ : కె. నట్వర్‌సింగ్ (బి) మై ఇయర్స్ విత్ రాజీవ్ & సోనియా : ఆర్.డి. ప్రధాన్ (సి) ఇండియా విన్స్ ఫ్రీడం : మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ (డి) పైవన్నీ

85. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ రాసిన పుస్తకాలేవి?
(ఎ) తజీరన్ (బి) గుభీర్ –ఉ–ఖాతిర్
(సి) కహాని (డి)పైవన్నీ

86. XXI కామన్ వెల్త్ గేమ్స్, 2018లో ఎక్కడ నిర్వహిస్తారు?
(ఎ) గోల్డ్‌కోస్ట్, ఆస్ట్రేలియా (బి) కెనడా
(సి) దక్షిణాఫ్రికా (డి) శ్రీలంక

87. కామన్ వెల్త్ గేమ్స్ 2014లో ఇంగ్లాండ్‌కు వచ్చిన పతకాలెన్ని? (బంగారు, వెండి, కాంస్య, మొత్తం పతకాలు వరుసగా)
(ఎ) 58 + 59 + 58 = 178
(బి) 49 + 42 + 46 = 137
(సి) 32 + 16 + 42 = 82
(డి) 15 + 30 + 19 = 64

88. హెపటైటిస్ – బి కనుగొన్నదెవరు?
(ఎ) ప్రొఫెసర్ బరూఛ్‌శామ్యూల్ బ్లంబెర్గ్ (బి) రాబర్ట్ కోచ్ (సి) ఎడ్వర్డ్ జెన్నర్ (డి) రోనాల్డ్‌రాస్

89. హెపటైటిస్ వైరస్ ఎన్ని రకాలు?
(ఎ) హెపటైటిస్ ఎ & ఇ : కలుషిత ఆహారం, నీరు ద్వారా వస్తుంది (బి) హెపటైటిస్ బి (రక్తం ద్వారా మరియు లైంగిక సంబంధాల వల్ల) హెపటైటిస్ సి (రక్తం ద్వారా) (సి) హెపటైటిస్ డి (డి) పై అన్ని రకాలు

90. కార్మికేల్ బొగ్గు ప్రాజెక్టు ఏ దేశంలో ఉంది?
(ఎ) శ్రీలంక (బి) ఆస్ట్రేలియా
(సి) చైనా (డి) ఇండోనేషియా

91. ఈ క్రింది వాటిల్లో ఏవి ఆస్ట్రేలియా లో దగ్గర్లో ఉన్నాయి?
(ఎ) గెలిలి బేసిన్‌కోల్ ప్రాజెక్ట్ (బి) దిగ్రేట్ ఆర్టీషియన్ బేసిన్ (సి) దిగ్రేట్ బారియర్ రీఫ్ (డి) పైవన్నీ

92. జన్యుమార్పిడి పంటల ఫీల్డ్ టెస్టింగ్ కోసం ఎవరు అనుమతిఇస్తారు?
(ఎ) GEAC (జెనిటిక్ ఇంజనీరింగ్ అప్రోవల్ కమిటి) (బి) CCMB (సి) భారతీయ కిసాన్ యూనియన్ (డి) వీరెవరు కాదు

93. UNSC + జర్మనీ కలిసి ఇరాన్ దేశం మీద విధించిన ఆంక్షలు ఆరునెలల వరకు ఎంత మేరకు సడలించారు ? (బిలియన్ డాలర్లలో)
(ఎ) 7 (బి) 4 (సి) 3 (డి) 5

94. అటార్నీజనరల్ అభిప్రాయం ప్రకారం లోక్‌సభలో లీడర్ ఆఫ్ అపోజిషన్ పార్టీ కావటానికి ఎన్ని సీట్లుండాలి?
(ఎ) 55 (బి) 45 (సి) 34 (డి) 44

**జవాబులు (సెప్టెంబరు 2014)**

| | | | |
|---|---|---|---|
| 1 – డి | 25 – డి | 49 – ఎ | 72 – ఎ |
| 2 – డి | 26 – డి | 50 – ఎ | 73 – బి |
| 3 – ఎ | 27 – బి | 51 – ఎ | 74 – బి |
| 4 – ఎ | 28 – డి | 52 – డి | 75 – డి |
| 5 – ఎ | 29 – ఎ | 53 – ఎ | 76 – డి |
| 6 – డి | 30 – ఎ | 54 – డి | 77 – ఎ |
| 7 – ఎ | 31 – డి | 55 – ఎ | 78 – బి |
| 8 – ఎ | 32 – ఎ | 56 – ఎ | 79 – డి |
| 9 – ఎ | 33 – డి | 57 – ఎ | 80 – డి |
| 10 – ఎ | 34 – ఎ | 58 – డి | 81 – డి |
| 11 – ఎ | 35 – బి | 59 – ఎ | 82 – డి |
| 12 – డి | 36 – డి | 60 – డి | 83 – ఎ |
| 13 – డి | 37 – ఎ | 61 – డి | 84 – డి |
| 14 – బి | 38 – ఎ | 62 – ఎ | 85 – డి |
| 15 – ఎ | 39 – డి | 63 – ఎ | 86 – ఎ |
| 16 – బి | 40 – డి | 64 – ఎ | 87– ఎ |
| 17 – బి | 41 – డి | 65 – ఎ | 88 – ఎ |
| 18 – ఎ | 42 – ఎ | 66 – ఎ | 89 – డి |
| 19 – ఎ | 43 – ఎ | 67 – ఎ | 90 – బి |
| 20 – ఎ | 44 – డి | 68 – డి | 91 – డి |
| 21 – డి | 45 – ఎ | 69 – డి | 92 – ఎ |
| 22 – డి | 46 – ఎ | 70 – డి | 93 – ఎ |
| 23 – ఎ | 47 – ఎ | 71 – ఎ | 94 – ఎ |
| 24 – ఎ | 48 – ఎ | | |

**ప్రత్యేక వ్యాసం**

# గంగానది - భారత, బంగ్లాదేశ్ డెల్టాలలో జీవావరణ సుస్థిరత

దక్షిణాసియాలోని గంగా-బ్రహ్మపుత్ర నదీతీరానికి ఆనుకొని ఉన్న ఇరుగుపొరుగు దేశాల మధ్య సహకార లేమికన్నా విషమ సమస్య మరేదీ లేదు. దేశాల భవిష్యత్తుతో ముడిపడిన ఈ అంశంపై సహకారం వల్ల ఒనగూడే అద్భుత ప్రయోజనాలు మినహా మరేమీ ఉండవు. అలాగే సహకారం లోపిస్తే చెల్లించాల్సిన మూల్యం అత్యంత హెచ్చుగా ఉంటుందనడంలోనూ సందేహం లేదు.- జగన్ మెహతా

భారత-బంగ్లాదేశ్‌ల పరిధిలో గంగానది దిగువ ఆయకట్టు మొత్తానికీ సంబంధించి హుగ్లీ-భగీరథి, గంగా/పద్మ-బ్రహ్మపుత్ర నదీ వ్యవస్థలలోకి పర్యావరణ జల ప్రవాహం వేగంగా క్షీణిస్తోంది. ఉప ఖండంలోని ఆయకట్టులో సుస్థిర జీవావరణం సాధ్యం కావాలంటే ఈ నదీ వ్యవస్థలలోకి పర్యావరణ అనుకూల ప్రవాహ పునరుద్ధరణ దిశగా సంపూర్ణ రీతిలో ఆత్మశోధన, అనువైన కార్యాచరణకు ఉపక్రమించాల్సిన అవసరం ఎంతో ఉంది. జలధర్మ విరుద్ధ ధోరణిని అరికట్టే దిశగా గంగా పునరుజ్జీవానికి తగిన చర్యలు తీసుకోవడం ప్రథమ కర్తవ్యం. పర్యావరణ అనుకూల ప్రవాహ పునరుద్ధరణకు వీలైనంత వేగంగా తీసుకోగల అత్యంత ముఖ్యమైన చర్య ఇదేనని చెప్పవచ్చు. దీనివల్ల కాలక్రమంలో సుస్థిర జీవావరణంతోపాటు మెరుగైన జీవన ప్రమాణాలకూ అవకాశం ఉంటుంది పర్యావరణ అనుకూల ప్రవాహంలో జల నాణ్యత మాత్రమే కాకుండా సామాజిక-సాంస్కృతిక, భూభౌతిక నిర్మాణ, జీవవైవిధ్య పరమైన అంశాలు కూడా అంతర్భాగం కావచ్చు. ఆయా నదులవల్ల ఆయా ప్రాంతాల ప్రయోజనాలపరంగా వాటిని ఎలా పరిగణిస్తున్నారన్న అంశంపైనా ఇది ఆధారపడి ఉంటుంది. మొత్తంమీద భారత ప్రభుత్వ కేంద్ర జల సంఘం రూపొందించ తలపెట్టిన 'జలవనరుల సమగ్రాభివృద్ధి, నిర్వహణ'లోఇది ప్రధానమైనది. భారత దేశంలో



ప్రత్యేకించి గంగానది ఎగువనగల జల విద్యుత్ కేంద్రాలు, సాగునీటి ఆనకట్టలు నదిలోకి పర్యావరణ ప్రవాహాలను ప్రభావితం చేస్తున్నాయి. ప్రవాహ నిష్పత్తికి అనుగుణంగా నీటి వాడకం నిబంధనలు ప్రణాళికల రూపకల్పన సమయంలో ఏకపక్షంగా రూపొందుతున్నాయి. గంగానది పొడవునా ఇలా జల వినియోగంవల్ల తలెత్తే ప్రభావాలపై అంచనాలకు ఆలస్యంగా ప్రయత్నాలు చేసినా, అవేవీ పటిష్ఠంగా లేవని ప్రపంచ వన్యమృగ నిధి (డబ్ల్యుడబ్ల్యుఎఫ్)-భారత విభాగం స్పష్టం చేయడం గమనార్హం. **మితిమీరిన జల వినియోగం, జల కాలుష్యం ఫలితంగా ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న ప్రపంచంలోని 10 అతిపెద్ద నదుల జాబితాలో గంగానది కూడా చేరింది.** గంగా నదివల్ల ఒనగూడే వివిధ ప్రయోజనాలపై డబ్ల్యుడబ్ల్యుఎఫ్- అంతర్జాతీయ విభాగం, స్విట్జర్లాండ్‌కు చెందిన 'గ్లాండ్' నిర్వహించిన సమగ్ర అధ్యయనం ఆధారంగా రూపొందిన నివేదిక ఈ వాస్తవాన్ని స్పష్టం చేస్తోంది. ఈ నేపథ్యంలో వివిధ రాష్ట్రాలగుండా ప్రవహిస్తూ పశ్చిమబెంగాల్‌లోని ఫరక్కా బ్యారేజికి చేరేదాకా గంగానది జలాల్లో అధికభాగాన్ని వినియోగించుకుంటున్న భారత్ పాత్ర ప్రధానంగా అధ్యయనం చేయడం కీలకం. బెంగాల్ దక్షిణ భాగంతోపాటు బంగ్లాదేశ్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల తప్పిదాలు నదిపై ఎంతటి దుష్ప్రభావం చూపుతున్నాయో

**హెచ్.ఎస్.సేన్ మరియు దీపాంకర్ ఘోరై**

సెంట్రల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జూట్ & అలైడ్ ఫైబర్స్, బారక్‌పూర్, పశ్చిమ బెంగాల్.

ఈ వ్యాసం విశ్లేషిస్తుంది. ఈ దుస్థితిని తప్పించాలంటే రెండు దేశాల ప్రభుత్వాలు పరస్పర ఒప్పందాలద్వారా సంపూర్ణ కార్యాచరణ ప్రణాళికను చేపట్టడం అవసరం.

**ఫరక్కా బ్యారేజి... భారత్-బంగ్లాదేశ్ ఒప్పందం**

గంగానదిపై బ్యారేజి నిర్మించి భగీరథివైపు మళ్లించాలని సర్ ఆర్థర్ కాటన్ 1853లో తొలిసారి ప్రతిపాదించారు. దీనికి పశ్చిమ బెంగాల్‌లోని ఫరక్కా పేరిట నామకరణం చేశారు. ఈ బ్యారేజిద్వారా 17 కిలోమీటర్లు సాగే ప్రవాహం హుగ్లీ-భగీరథిలోకి ప్రవేశించి, భారత్‌లో సాగుతూ బంగ్లాదేశ్‌లో పద్మ-బ్రహ్మపుత్ర-మేఘన వాటి ఉప నదులద్వారా పయనించి చివరకు బంగాళాఖాతంలో కలుస్తుంది. అయితే, బ్యారేజి నిర్మాణానికి అనువుగా రూపొందించిన జలచలన అంచనాలు అటు బురద, మట్టిని తరలించడానికిగానీ, ఇటు కోల్‌కతా రేవువైపు జలరవాణాకుగానీ తగిన విధంగా లేవు. అలాగే ప్రవాహం మందగించే కాలంలో రెండు దేశాల పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా ఈ ప్రణాళిక ఉండాలన్న ఉద్దేశమూ నెరవేరలేదు.

బంగ్లాదేశ్‌కు 1971లో స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత తమ దేశంలో పద్మ-బ్రహ్మపుత్ర-మేఘన నదీ వ్యవస్థ ఉన్నప్పటికీ ప్రవాహం తగ్గడాన్ని పాలకులు గుర్తించారు. ఈ సమస్యను పరిష్కరించే దిశగా రెండు దేశాలు కొన్ని స్వల్పకాలిక ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ మేరకు 1974లో కుదిరిన తొలి ఒప్పందం మూడేళ్లపాటు అమలైంది. అటుపైన మళ్లీ 1977లో ఒకటి, 80వ దశకంలో మరో రెండు ఒప్పందాలు కుదిరినా ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. దీంతో నదిలో నాలుగు దశాబ్దాల (1948-1988) సగటు ప్రవాహం ఆధారంగా గంగా జలాల భాగస్వామ్యంపై 30 ఏళ్లపాటు అమలయ్యేలా 1996లో మరో ద్వైపాక్షిక ఒప్పందం కుదిరింది. అయితే, 1977లో లెక్కించిన ప్రవాహ పరిమాణానికి, ఫరక్కావద్ద వాస్తవంగా ఉన్నదానికి మధ్య పొంతన లేకుండా పోయింది. తదుపరి దశాబ్దాల్లో బ్యారేజికి ఎగువన అనేక జల విద్యుత్ కేంద్రాలు, సాగునీటి ప్రాజెక్టులకు నీటి మళ్లింపు భారీగా కొనసాగడమే ఇందుకు ప్రధాన కారణం.

**జల విద్యుత్ కేంద్రాలు, సాగునీటి ప్రాజెక్టుల జాబితా-జల నాణ్యత**

సౌత్ ఏషియా నెట్‌వర్క్ ఆన్ డ్యామ్స్, రివర్స్ అండ్ పీపుల్ గంగానది పరిధిలోని భగీరథి, అలకనంద నదుల పరీవాహక ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో పుట్టుకొచ్చిన జల విద్యుత్ కేంద్రాలు, సాగునీటి ప్రాజెక్టులను గుర్తించారు. దీనికి అనుగుణంగా గంగా ప్రవాహ మార్గం పొడవునా ఇప్పటికే నిర్మించిన, ఇంకా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల గురించి ఓ పటం కూడా సిద్ధం చేశారు (సౌత్ ఏషియా నెట్‌వర్క్ ఆన్ డ్యామ్స్, రివర్స్ అండ్ పీపుల్, నేషనల్ రివర్ కన్జర్వేషన్ డైరెక్టరేట్, 2009). గంగా జల వనరులను భారీస్థాయిలో వాడుకుంటున్న కారణంగా అలకనంద, భగీరథి, వాటి ఉపనదుల పరీవాహక ప్రాంతంలో అధికశాతం ప్రతికూల పరిస్థితులున్నది వాస్తవం. ఒక్క ఉత్తరాఖండ్ రాష్ట్రంలోనే గంగా నదిపై అత్యధిక సంఖ్యలో జల విద్యుత్ కేంద్రాలు ఉండటం ఇందుకో ఉదాహరణ. ఇవి కాకుండా అనేక ప్రత్యక్ష, పరోక్ష కాలుష్య కారకాలను కూడా గుర్తించారు. పర్యావరణ ప్రవాహానికి సంబంధించి ఇవి కూడా ముఖ్యమైన పరిగణనాంశాలు కావచ్చు. గంగ ప్రవాహం పొడవునా జల నాణ్యత దిగజారిందని కరాఖండీగా చెప్పేందుకుగల ఆధారాలను నిపుణులు పొందుపరిచారు. దీంతోపాటు ఈ వివరాలను పరిశీలిస్తే గంగా ప్రక్షాళనకు భారత ప్రభుత్వం అమలు చేసిన వివిధ పథకాల (1985లో గ్యాప్1, 1993లో గ్యాప్-2, నేషనల్ రివర్ కన్జర్వేషన్ ప్లాన్ ఇన్ 1996) గురించి కూడా తెలుస్తుంది. అయితే, వీటివల్ల మిశ్రమ ఫలితాలు మాత్రమే కనిపించడంతో భవిష్యత్తులో మరిన్ని చర్యలు అవసరమని స్పష్టమైంది. వీటన్నిటికీ మించి పర్యావరణ ప్రవాహ అంశాలపై కాలానుగుణ వాతావరణ మార్పు అసాధారణ ప్రభావం చూపుతోంది. భూ తాపం పెరుగుతున్న కారణంగా హిందూకుష్, హిమాలయ పర్వత సానువుల్లోని మంచు కొండలు కరిగిపోతున్నాయి. దీని ఫలితంగా ఈ శతాబ్దం చివరినాటికి మంచు కొండలనుంచి నదుల్లోకి చేరే జల ప్రవాహం అంచనాలకన్నా 25 నుంచి 50 శాతం తగ్గిపోనుంది. ఖాట్మండు కేంద్రంగా అంతర్జాతీయ సమగ్ర పర్వత అభివృద్ధి కేంద్రం (ఐసీఐఎంవోడీ) నిర్వహించిన అధ్యయనంలో ఈ వాస్తవం వెల్లడైంది.

జాతీయ నదీ సంరక్షణ సంచాలక విభాగం (ఎన్ఆర్‌సీడీ) పేర్కొన్న వివరాల (2009) ప్రకారం, గంగా కార్యాచరణ ప్రణాళిక (గ్యాప్) కాలానికి ముందు నాటితో పోలిస్తే నీటిలో కరిగిన ప్రాణవాయువు, జీవరసాయన ప్రాణవాయు సరఫరాల పరంగా నదీ జల నాణ్యతలో స్పష్టమైన మెరుగుదల కనిపించింది. అయితే, జనాభా విస్ఫోటం, తదనుగుణమైన సేంద్రియ కాలుష్య స్థాయిలో పెరుగుదల నేపథ్యంలో జల నాణ్యత అంశాన్ని పరిశీలించాలి. ప్రస్తుతం అమలవుతున్న పథకాలు, పనులు పూర్తి కావడంతోపాటు వ్యర్థ జలాల విడుదలను నియంత్రించగలిగితే నదీ జల నాణ్యత మరింత మెరుగుపడే అవకాశం ఉంది. అయితే, గ్యాప్‌కు ముందు- ఆ తర్వాత నాణ్యతను మూడు కీలక ప్రమాణాల (డీవో, బీవోడీ, కోలిఫార్మ్-సూక్ష్మజీవ ఉనికి) పరంగా పరిశీలిస్తే గాని ఫలితాలు సంతృప్తికరమేనని చెప్పగల పరిస్థితి లేదు. నానాటికీ తగ్గిపోతున్న ప్రవాహం, క్షీణిస్తున్న జల నాణ్యత ప్రజా జీవనాన్ని అనేక విధాలుగా ప్రభావితం చేస్తోంది (ఘొరై అండ్ సేన్, 2014).

**గంగకు దిగువన జీవావరణంపై ప్రతికూల ప్రభావం**

బంగ్లాదేశ్‌ను దాటుకుంటూ సముద్రంలో కలిసే 57 నదులు-ఉపనదులలో ప్రధానమైన అతిపెద్ద నది గంగసహా 54

భారత్‌గుండానే ప్రవహిస్తాయి. మిగిలిన మూడు నదులు మయన్మార్ మీదుగా వెళ్తాయి. అందువల్ల జలాలు కీలకపాత్ర పోషించే మన పొరుగు దేశవాసుల సుస్థిర జీవనానికి అనుగుణంగా పర్యావరణ ప్రవాహ నిర్వహణ బాధ్యత అధికశాతం భారత్‌దే. గంగపై ఫరక్కా బ్యారేజి నిర్మాణం ద్వారా నదీ గమనాన్ని భారత్ ప్రభావితం చేసిందనడం వాస్తవం. దీనివల్ల అనేక ప్రతికూలతలు, సమస్యలు తలెత్తాయి. నీటిమట్టం-ప్రవాహంలో మార్పులు, బురద కదలిక, నదీగర్భం వాలు-హెచ్చుతగ్గులు ఇందులో భాగమే. రాజ్‌మహల్ నుంచి ఫరక్కా వరకు ఎగువన, ఫరక్కా నుంచి బహుదూరం దిగువకు ఈ సమస్యలు, ప్రతికూలతలు ప్రభావం చూపుతున్నాయి. బ్యారేజికి కుడివైపున పేరుకుంటున్న శిథిలాల గుట్టలవల్ల ఎగువన ఎడమవైపు లోతైన కాలువలు తయారవుతున్నాయి. అంతేకాకుండా ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షాలవల్ల తీరం విపరీతమైన కోతకు గురవుతూంటుంది. బంగ్లాదేశ్‌లోనూ గంగ-పద్మ నదులలో బురద చేరిక ప్రత్యక్ష, పరోక్ష ప్రభావం చూపుతుంది. దీంతో నదిలో పూడిక పెరగడం, తీరం కోతకు గురికావడం, నదీగర్భం, ఒడ్డు స్వరూపాలు మారిపోయి, విరూపంగా మారటం వంటి పరిణామాలు తలెత్తుతాయి. బురద, శిథిలాలు పేరుకున్న నదీ గర్భాల మీదుగా భారత పాలనా యంత్రాంగం అభివృద్ధి పేరిట సుందరబాన్స్ రక్షిత అటవీ ప్రాంతంలో రహదారులు నిర్మిస్తూ జీవావరణాన్ని విస్మరించి నిర్లక్ష్యంగా వ్యవహరించడం మరో విపరిణామం.

ఫరక్కా-రాజ్‌మహల్ మధ్య (జార్ఖండ్‌లో 53 కిలోమీటర్ల మేర) పరీవాహక ప్రాంతంలో అనేక చోట్ల నదీ గమనం తాత్కాలికంగా పక్కకు మళ్లింది. దీనివల్ల నది వాస్తవ స్వరూప ప్రమాణాలే మారిపోయాయి. దీంతో నదికి రెండువైపులా ఒడ్డు కోతకు గురికావడం, పరిసరాలను వరదలు ముంచెత్తడం తదితర పరిణామాలపై 1955-2005 మధ్య కాలానికి సంబంధించి విస్తృత అధ్యయనం చేపట్టారు. ఇందుకోసం "ల్యాండ్ శాట్"తోపాటు భారత రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం (ఐఆర్ఎస్) ఈ 53 కిలోమీటర్ల పొడవునా తీసిన చిత్రాలను ఆధారం చేసుకున్నారు. నది ఒడ్డున మట్టి పొరలు పేరుకుపోవడం, గట్టి రాతినేల ప్రాంతం ఉండటం (రాజ్‌మహల్), మడ్డి-బురద అధికంగా ఉండటం, ఫరక్కా బ్యారేజి నిర్మాణం, ఇసుక తవ్వకం వంటివన్నీ గంగానది సహజ ప్రవాహానికి అడ్డంకులుగా పరిణమించాయని ఈ అధ్యయనంలో తేలింది. ఇలాంటి అనేక విపరిణామాల పర్యవసానంగా పశ్చిమబెంగాల్‌లోని మాల్డా జిల్లాలోగల మణిచక్, కాలియాచక్-2, కాలియాచక్-3, రతువా-1 సమితుల ప్రజలు అత్యధికంగా నష్టపోయారు. ఈ సమితులలోనే కాకుండా మూర్షిదాబాద్ జిల్లాలోని అనేక ప్రాంతాల్లోనూ 1977 నుంచి దాదాపు 1,670 హెక్టార్ల వ్యవసాయ భూమిని వారు కోల్పోయారు. దీంతో తరచూ అధికస్థాయిలో అంచులు కోసుకుపోవడం, వరద పోటెత్తడం, వీటిని తట్టుకోలేక గ్రామాలనుంచి ప్రతి ఏటా ప్రజలు వలస వెళ్లిపోవాల్సి రావడం వంటివి భారత్‌పరంగా భారీగా సహజ సంపదకు నష్టం వాటిల్లడం ఆనవాయితీగా మారింది. ఇక బంగ్లాదేశ్‌లోనూ మడ్డి, బురద అధిక స్థాయి ప్రవాహంలో కలవడం, వ్యర్థ జలాల పారుదల ప్రాంతాల్లో, తీర పరిధిలోని నదీగర్భంలో అత్యధిక నీటికోత తదితరాలు నమోదైనట్లు ఇస్లామ్ ఎట్ అల్ నివేదిక (1999)పేర్కొంది ఈ కారణంగానే దేశంలో తరచూ గంగానదికి వరదలు వస్తున్నట్లు తెలిపింది.

**జీవ వైవిధ్యానికి నష్టం**

భారత్, బంగ్లాదేశ్‌లలో గంగానది ప్రవాహం తగ్గిపోతున్న కారణంగా దిగువ ఆయకట్టులో ప్రత్యేకించి రెండు దేశాల్లో విస్తరించిన సుందరబన్స్ అటవీ ప్రాంత జీవ వైవిధ్యంలో మార్పులు చోటుచేసుకోవడంపై తరచూ ప్రశ్నలు వినిపిస్తుంటాయి. ఇప్పుడిక జీవావరణ వ్యవస్థ ఎప్పటికప్పుడు మారిపోతూ, దాంతోపాటు జీవ వైవిధ్యం వేగంగా క్షీణిస్తూ అడవులలోని కొన్ని జీవజాతులు అంతరించిపోయాయి. అయినప్పటికీ సుందరబన్స్ అనేక రకాల విశిష్ట వృక్ష, జంతుజాలానికి ఆలవాలంగా ఉంది. మొత్తం ఆయకట్టులో జీవ వైవిధ్యం అంతరించపోవడానికి అనేక ఇతర కారణాలను కూడా కాలక్రమంలో గుర్తించారు. వివిధ రకాల విపరిణామాలకు పూర్తిగా ఇవే కారణమని చెప్పే అవకాశం లేకపోయినా, గంగానదిలో ప్రవాహం తగ్గిపోవడానికి మానవ సంబంధ ప్రభావంతోపాటు దానికి అనుసంధానిత ఇతర కారణాలూ దారితీశాయన్నది మాత్రం వాస్తవం.

**జల ప్రవాహం, బంగ్లాదేశ్ లవణీయత ప్రవేశం: కీలక విశ్లేషణ**

ఫరక్కా నుంచి గంగా జలాల మళ్లింపువల్ల తమ దేశంలో వివిధ అంశాలకు సంబంధించి తలెత్తుతున్న పరిణామాలు, జీవావరణంపై వాటి ప్రభావం గురించి బంగ్లాదేశ్ చూపుతున్న గణాంకాలలో అధికశాతం అంచనాలతో కూడుకున్నవే. అవేవీ శాస్త్రీయ విశ్లేషణలకు లోబడి తీసినవి కాకపోవడమే ఇందుకు కారణం. మరోవైపు భారత్ అంచనాలు బ్యారేజి నిర్మాణానికి ముందు కొన్ని ఊహాత్మక అంశాల ఆధారంగా రూపొందించినవి కాబట్టి, ఆ విశ్లేషణలు ఫరక్కా నుంచి నీటిని తీసుకోవడంవల్ల కలిగే ప్రభావాన్ని తక్కువ చేసి చూపుతున్నాయి. ఈ దృష్టితో చూస్తే బంగ్లాదేశ్‌లో దిగువ ఆయకట్టుపై దుష్ప్రభావం ఊహించినదానికన్నా ఎక్కువేనని, దానిపై మరింత శ్రద్ధ చూపాల్సి ఉందని అర్థమవుతుంది. ఫరక్కా బ్యారేజి నిర్మాణం తర్వాత 1970-2011 మధ్య గంగానదిలో ప్రవాహ గణాంకాలను పరిశీలిస్తే, జల చలనం మందగించే సమయం (నవంబర్-మే)లో ప్రవాహం 82 శాతం మేర తగ్గిపోయిందని తెలుస్తున్నది.

## భవిష్యత్ విధానాంశాలు-ముగింపు వ్యాఖ్య

భారత్ (ఫరక్కాకు దక్షిణంగా), బంగ్లాదేశ్ (దక్షిణ-పశ్చిమ)లలో గంగానది దిగువ ప్రాంతంలో ఒకే విధమైన జీవావరణం ఉంది. ఫరక్కా బ్యారేజి మీదుగా జల మళ్లింపు క్షీణిస్తుండటంతోపాటు ఎగువన భారత్‌లోని అనేక ప్రాంతాల్లో జల నాణ్యత తగ్గిపోతున్న కారణంగా రెండు దేశాల పరిధిలో జీవావరణానికి ముప్పు పొంచి ఉంది. ఇది ఉమ్మడిగా ఆందోళనకర అంశం కావడం వల్ల ఉభయ దేశాలు దీనిపై సమగ్ర, సంపూర్ణ స్థాయిలో దృష్టి కేంద్రీకరించాల్సి ఉంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా దిగువ చేసిన సూచనలను తక్షణం అమలు చేయడం అవశ్యం. అవేమిటంటే:

- ఫరక్కా బ్యారేజి స్వరూపాన్ని పునపరిశీలించాల్సిన అవసరం ఉంది. దాంతోపాటు గంగా నదిలో ఎగువ ప్రవాహంపై దీర్ఘకాలిక అంచనాలతో రెండు దేశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జల ప్రవాహం, పంపిణీ నిబంధనలను అవసరమైతే తాజాగా రూపొందించుకోవాలి.
- టిబెట్‌వైపు నుంచి మొదలయ్యే గంగ-బ్రహ్మపుత్ర నదీ వ్యవస్థలో జల ప్రవాహాన్ని కచ్చితంగా అంచనా వేయాలి. ఇందుకోసం కరుగుతున్న హిమనదీ నదాలు, వాతావరణ మార్పులవల్ల ఇతర ప్రమాణపరమైన అనిశ్చిత పరిస్థితులపై తగిన నమూనాల ఆధారంగా కూలంకష అధ్యయనం చేయాలి. భిన్నమైన కాలావధులలో ఫరక్కా మీదుగా జల పంపిణీపై వీలైనంత మేర అత్యంత కచ్చితమైన, నిర్దిష్ట భవిష్యత్ నిబంధనలను రూపొందించుకోవాలి.
- గంగా నదిపై భారత్‌లో కొత్తగా చేపట్టే జల విద్యుత్ కేంద్రాలు, నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో జాగ్రత్తగా పరిశీలన చేయాలి. ఎగువ నుంచి గంగా జలాల సక్రమ విడుదలకు వీలుగా కఠినమైన విధానాన్ని అవలంబించాలి. ఇలా చేస్తేనే పరీవాహక ప్రాంతంలో జీవావరణం చెదిరిపోకుండా చూడటం సాధ్యం.
- నీటి విడుదలకు సంబంధించి ఇప్పటికే ఉన్న జలవిద్యుత్, నీటిపారుదల ప్రాజెక్టులకు విధించిన నిబంధనలను అవసరమైతే సవరించి, మరింత కఠినతరం చేయడంపై యోచించాలి.
- భారత్ పరిధిలో ప్రైవేటు సంస్థలు గంగా జలాలను అక్రమంగా, విచక్షణరహితంగా మళ్లించకుండా పాలనపరమైన పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయాలి.
- భారత్‌లో గంగాజలాల నాణ్యతను ఏడాది పొడవునా నిర్వహించేలా గట్టి నిఘా ఉంచాలి. ఇందుకోసం పరీవాహక ప్రాంతం పొడవునా స్థల ప్రాధాన్య ప్రధానంగా వ్యూహాత్మక ప్రదేశాల్లో సమగ్ర జల నిర్వహణ, అభివృద్ధి పథకాలను వివిధ కాలావధులలో అమలు చేసేవిధంగా సిద్ధం చేయాలి. అలాగే ఈ కార్యకలాపాలలో స్థానిక ఆవాసాలలోని ప్రజలకు సముచిత భాగస్వామ్యం కల్పించాలి.
- భారత్‌లో ప్రత్యేకించి వివిధ వ్యూహాత్మక ప్రదేశాల్లో గంగకు దిగువన జల ప్రవాహంపై సమగ్రంగా దశలవారీ పంచవర్ష ప్రణాళికల అమలు, పర్యవేక్షణ చేపట్టాలి. ఈ దిశగా నీరు-మట్టిలో లవణీయత, ప్రవాహ నిష్పత్తి, జల చలన విస్తరణ-హెచ్చుతగ్గులు, బురద-పూడిక పేరుకోవడం/జలసంబంధ ప్రమాణాలు, నదీ రవాణా, కోల్‌కతా రేవు, భూగర్భ జలమట్టం-నాణ్యత, జీవవైవిధ్య ప్రధానాంశాలు, ఇతర సంబంధింత కొలబద్దల ఆధారంగా ఇది రూపొందాలి. దీని అమలు కోసం శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాధికారులు, స్థానిక ప్రజలు భాగస్వాములుగా కార్యాచరణ బృందాన్ని ఏర్పాటు చేయాలి. ఈ బృందం చేపట్టే చర్యలు, విధానాలను ఎప్పటికప్పుడు ప్రజా సమాచారం నిమిత్తం అందుబాటులో ఉంచాలి. బంగ్లాదేశ్ వైపునుంచి కూడా ఇదే విధమైన ప్రణాళికను అమలు చేయవచ్చు. అటుపైన రెండు దేశాల కీలక సభ్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, పరస్పరం చర్చించుకుంటూ నిర్దేశిత లక్ష్యాల సాధనలో పురోగతిని ఏడాదికొకసారి పర్యవేక్షిస్తూ ప్రణాళికలను మెరుగుపరచుకోవచ్చు.

ఉభయ దేశాల్లోనూ గంగా పరీవాహక సంబంధిత దిగువ ప్రాంతంలో అధికశాతం సముద్ర తీరానికి చేరువనే వాస్తవాన్ని గమనంలో ఉంచుకోవాలి. వాతావరణ మార్పుల వల్ల సంభవించే ప్రకృతి వైపరీత్యాలు దీనిపై విపరీత ప్రభావం చూపటం సహజం. దీనికితోడు గంగా నదీ వ్యవస్థలోకి పర్యావరణ ప్రవాహ క్షీణతవల్ల ఆయా ప్రాంతాల్లో నివసించే స్థానికులకు ఎదురయ్యే కష్టనష్టాలనూ పరిగణనలోకి తీసుకోవాలి. ఏతావాతా చెబుతున్నదేమిటంటే, రెండు దేశాల్లోనూ గంగా పరీవాహ ప్రాంత ఆవాసాలలోని ప్రజల సుస్థిర జీవనోపాధికి, జీవావరణం మెరుగుపరచడానికి అడ్డదారులేవీ లేవు... ఉండవు. ఫరక్కా బ్యారేజీ మీదుగా పర్యావరణ ప్రవాహాలకు హామీ పడటం మాత్రమే ఇందుకుగల ఏకైక మార్గం. అందువల్ల మా సూచనలను రెండు దేశాలు జాగ్రత్తగా పరిశీలించాల్సి ఉంది. ■

**సామాజిక అనుసంధాన వేదిక**
**ఫేస్‌బుక్‌లో యోజన మాసపత్రిక లభ్యమవుతోంది.**
ఈ పత్రిక విశేషాలు, వ్యాసాలు, వ్యాసకర్తల వివరాలు
**https://www.facebook.com/pages/Yojana-Journal/181785378644304?ref=hl**
ఫేస్‌బుక్ అడ్రస్‌లో చూడవచ్చును.

# భారతీయ నగరాలకు ఆర్థిక ప్రోత్సాహం

**భా**రత దేశంలో మున్సిపాలిటీల వనరులు అంటే ఇంత వరకూ కొరత అనే అర్థం ఉంది. రాజ్యాంగ 74వ అధికరణ స్థానిక సంస్థలకు అధిక స్వాతంత్ర్యం ప్రసాదించినప్పటికీ, వనరుల కేటాయింపులుగా ఈ వెసులుబాటు కలుగలేదు. ఈ రాజ్యాంగ సవరణ ద్వారా 18 విధాలను స్థానిక సంస్థలకు కేటాయించినప్పటికీ అందుబాటులో ఉన్న వనరులు వాటిలో సగాన్ని కూడా నిర్వహించేందుకు అవకాశమివ్వటం లేదు. అంతేకాదు, చాలా స్థానిక ప్రభుత్వాలకు తాము స్వంతగా పన్నులు విధించే అధికారంలేదు. ఆర్థిక అధికారాలన్నీ రాష్ట్ర ప్రభుత్వాల వద్దే కేంద్రీకృతం కావడంతో అవి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన సందర్భాలు కూడా కద్దు. ఉదాహరణకు రాజస్థాన్, హర్యానా ప్రభుత్వాలు స్థానిక సంస్థలను సంప్రదించకుండానే ఆస్తిపన్నును రద్దు చేశాయి. పంజాబ్ ప్రభుత్వం మూడు వంతులు ఆస్తిపన్ను మినహాయిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే మన దేశంలో మున్సిపాలిటీల సమస్యలన్ని రాష్ట్ర ప్రభుత్వాల వల్లనే మాత్రం కాదు. స్థానిక సంస్థలు అందుబాటులో నున్న వనరులను వినియోగించుకోవడంలోనూ, వసూలు లోను విఫలమైన సందర్భాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు 13వ ఆర్థిక సంఘం మున్సిపాలిటీల పన్ను వసూలు సామర్థ్యాన్ని 37శాతంగా అంచనావేసింది.

భారతీయ నగరాల ఈ అసమర్థతవల్ల పౌరులకు కనీస సౌకర్యాలను కూడా అందచేయలేని స్థితికి వాటిని నెట్టింది. ఉదాహరణకు హైదరాబాద్ నగరంలో 40శాతం ప్రజలకు కూడా తాగునీటి సౌకర్యం అందటంలేదు. బెంగుళూరు నగరంలో 50శాతం ఇళ్ళకు కూడా సరైన డ్రైనేజి సౌకర్యంలేదు. భారతదేశంలో నగరాల అభివృద్ధి అంటే అందరి దృష్టి మెట్రో నగరాలపై మాత్రమే ఉన్నది. కర్ణాటకలోని శ్రీరంగి పట్టణాలలాంటి చిన్న నగరాలలో 39శాతం ప్రజలకు కూడా చెత్తను పారవేసే ఏర్పాటు సౌకర్యం లేదు. సరైన రోడ్లు 57శాతం పట్టణాలకు కూడా లేదు.

అందుచేత ఇక్కడ మనకు ప్రధాన సమస్య ఏమంటే నగరాలు / పట్టణాలు చిన్నవైనా, పెద్దవైనా రానున్న 15 సంవత్సరాలలో ప్రజా సౌకర్యాల కల్పనకు మదుపు ఎలాగన్నదే!

**నగరాలకు ఆర్థిక వనరుల మార్గాలు :** మున్సిపాలిటీ వనరులు సేకరణకు రెండు మార్గాలున్నాయి. ఒకటి వాటికి అందుబాటులో నున్న వనరులన్నింటినీ సమర్థంగా వినియోగించుకోవడం, రెండు తమ పైనున్న ప్రభుత్వాలు మంజూరు చేసిన మార్గాల నుండి పూర్తిగా రాబట్టటడం, అంతేకాదు, కొన్ని కార్యక్రమాలు / పథకాలు నిర్వహణకు కూడా స్థానిక సంస్థలకు ఆర్థిక సహాయం అందుతుంటుంది. ఉదాహరణకు గృహ నిర్మాణం పథకాలు, ఉపాధి హామీ పథకం వంటివి.

దేశంలోని పట్టణ వ్యవస్థలకు రెండు విధాలైన పెట్టుబడులు అవసరం. మొదటిది కనీస సౌకర్యాల కల్పనలో పెండింగులో ఉన్న ప్రతిపాదనలకైతే, రెండవది పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సౌకర్యాలను విస్తరించడానికి. భారతీయ పట్టణ వ్యవస్థాపన సౌకర్యాల కల్పనపై 2011లో రూపొందించిన ఒక నివేదిక ప్రకారం 2012 నుండి 2031 సంవత్సరాల కాలానికి పట్టణ ప్రాథమిక సౌకర్యాల కల్పనకు రూ. 40లక్షలకోట్లు (2009–10 ధరల ప్రకారం) అవసరమవుతాయి. బ్యాంకుల మద్దతున్న జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ పథకం వంటి అంశాల్లో ప్రభుత్వాలోని ఉన్నతస్థాయిలపై ఒత్తిడి అధికంగా ఉంటున్నది. ఈ నేపథ్యంలో భారతీయ నగరాలు, పట్టణాలు తమ స్వంత వనరులను అధికంగా కూర్చుకోవడం అనివార్యమే కాదు. అత్యవసరం కూడా!

**అంతర్గత వనరుల సమీకరణ :** మున్సిపాలిటీల వనరుల సమీకరణపై ఏ చర్చ అయినా, ప్రాథమిక అవగాహనతో మొదలుపెట్టాలి. ఎందుకంటే ప్రాథమికంగా వనరులు సమీకరణ అంటే స్థానిక సంస్థల పనితనం మీద ఆధారపడి ఉంటుంది. అంటే పాలన ఎంత సమర్థంగా ఉంటే వనరుల సమీకరణ అంత గరిష్టంగా ఉంటుందన్నమాట. పన్నెండవ ఆర్థిక సంఘం అంచనాల ప్రకారం 2001 – 02 సం.లో స్థానిక సంస్థల స్థానిక వనరుల సేకరణ స్థూలదేశీయోత్పత్తిలో 0.67శాతం మాత్రమే! ఇదే బ్రెజిల్ వంటి మనకన్నా తక్కువగా అభివృద్ధిచెందుతున్న దేశాలతో పోల్చినా కనాకష్టంగా ఉంది. ఆదేశ స్థూలదేశీయోత్పతిలో ఈ శాతం 2.6గా ఉంది.

**ఆనంద్ సహస్రానామన్,** ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఐఎఫ్ఎంఆర్, ఫైనాన్స్ ఫౌండేషన్ e-mail.anand.s@ifmr.co.in
**విష్ణు ప్రసాద్,** ఐఎఫ్ఎంఆర్, ఫైనాన్స్ ఫౌండేషన్, e-mail.vishnuprasad@ifmr.co.in

**ఆస్తి పన్నులు** : ఆస్తిపన్ను అనేది మున్సిపాలిటీలకు అత్యంత ప్రధాన ఆదాయవనరు. పదమూడవ ఆర్థిక సంఘం ఆస్తిపన్ను వసూళ్ళను జిడిపిలో 0.16 శాతం నుండి 0.24 శాతాల మధ్య ఉన్నట్లు అంచనావేసింది. పన్నుమదింపు సమర్థత 56శాతం కన్నా తక్కువ ఉండటం దీనికి కారణం. ఒక మంచి ఆస్తిపన్ను విధానం ప్రధానంగా గుర్తించడం, అన్నింటినీ లెక్కించడం, మదింపు చేసుకోవడం, వసూళ్ళ మరియు అమలు యంత్రాంగం అనే ఐదు మూలస్థంభాలపై ఆధారపడిఉన్నది. ప్రతి స్థానిక సంస్థ తమ పాలన పరిధిలోగల అన్ని ఆస్తులను సమగ్రంగా లెక్కించడానికి భౌగోళిక సమాచార సాంకేతిక వ్యవస్థ (జిఐఎస్)ను ఉపయోగించాలి. మొత్తం దేశంలో అహ్మదాబాదు, బెంగుళూరు, హైదరాబాద్ నగరాలుమాత్రమే ప్రస్తుతం ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నాయి.

ఆస్తిపన్ను మదింపు విషయానికి వస్తే జెఎన్ఎన్‌యుఆర్ఎం పథకం ప్రారంభించిన తర్వాత ఆశావహమైన ప్రగతి కనిపిస్తుంది. నూతన విధానం ప్రకారం ఆస్తిపన్నును దాని అద్దెవిలువనూబట్టి కాక మార్కెట్ విలువ ప్రకారం నిర్ణయిస్తారు. ఈ విధానాన్ని దేశంలోని అన్ని నగరాలకు, పట్టణాలకు వర్తింపచేయాలి.

మనదేశంలో ప్రస్తుతమున్న జిడిపిలోని 0.20శాతం నుండి ఆస్తిపన్ను వసూళ్ళను 0.50శాతం పెంచిన వనరులు ప్రస్తుతమున్న రూ. 8,0000కోట్లు స్థాయి నుంచి 20,000 కోట్ల రూపాయలకు పెరుగుతాయి.

ఆస్తిపన్ను విషయంలో మరో ప్రధానమైన విషయం ఏమిటంటే ఆస్తి విలువను స్థానిక నగరాలుకాక, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయిస్తాయి. ఇది సరైన పద్ధతి కాదు. అదే దక్షిణాఫ్రికాలో అయితే అన్ని నగరాలు / పట్టణాలలోను ఆస్తి విలువ మదింపునకు ప్రత్యేక ఏర్పాటులున్నాయి. ఇవి ప్రతి ఐదు సంవత్సరాలకు తమ అంచనాలను సవరిస్తూ ఉంటాయి.

**వినియోగ చార్జీలు :** స్థానిక సంస్థలకు అందుబాటులో ఉన్న వినియోగ రుసుము అంటే నీటిపన్ను, చెత్తపారవేయడానికి వసూలుచేసే మొత్తాలు మొదలగునవి. అయితే ఇప్పటి వరకు ఇలాంటి వసూళ్ళు మన దేశంలో చాలా తక్కువ స్థాయిలో ఉన్నాయి. ప్రాథమిక సౌకర్యాలను మరింత పటిష్ఠం చేయాలంటే ఈ రుసుములను సవరించకతప్పదు. స్థానిక సంస్థలు తమ నిర్వాహణ వ్యవయం మొత్తానికి సరిపోయేటట్లు ఈ సవరణ ఉండాలి. జెఎన్ఎన్‌యుఆర్ఎంలో దీనిపై కొంత దృష్టి సారించినప్పటికీ కేవలం పది నగరాలు మాత్రమే ఈ రుసుములను పూర్తిస్థాయిలో వసూలుచేయగలుగుతున్నాయి. అనేక సందర్భాలలో ఇలాంటి నిర్ణయాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి అవసరం అవ్వడంలో కాలయాపన జరుగుతుంది. ఈ నిర్ణయాధికారం స్థానిక సంస్థలకే ఉండటం సబబు. అంతేకాదు. సేవలకు అందించడానికి అవుతున్న వ్యయంలో పెరుగుదల కారణంగా ఈ రుసుములను సమయానుకూలంగా సవరించే వెసలుబాటు కూడా ఉండాలి. అయితే ఈ పెరుగుదల అందచేస్తున్న సేవలకు అనుగుణంగానే ఉండాలి. మన దేశంలోనూ, ప్రపంచ వ్యాప్తంగానూ, వినియోగదారులు సమర్థవంతమైన సేవలకు తగు రుసుము చెల్లించడానికి సిద్ధంగానే ఉన్నారు. దీనిలో రాయితీలు, ఇతరత్రా మినహాయింపులు ఏవైనా ఉండాల్సి వస్తే అవి మొత్తం నిర్వహణావ్యవయానికి తగ్గకుండాను, వర్గాల వారీగానూ ఉండవచ్చు. ఇలాగే ఆస్తిపన్ను, రుసుములు వసూళ్ళ కనీసం బ్రెజిల్ లాంటి దేశాలకు సమాన స్థాయిలో ఉన్న నేటి మన స్థానిక సంస్థల ఆదాయాలు ఏడు రెట్లు అధికంగా ఉండేవి.

**మార్కెట్ నుండి సేకరణ :** స్థానిక సంస్థల సొంత వనరుల సేకరణ సక్రమంగా ఉన్నట్లయితే భవిష్యత్ అవసరాలకోసం, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సౌకర్యాల విస్తరణకోసం మార్కెట్ నుండి నిధుల సేకరణ చేయవచ్చు. అయితే ఇందుకోసం బయట ఋణాల చెల్లింపు కూడా సమర్థవంతంగా ఉండాలి. సౌకర్యాల కల్పనకు నగరాలకు రుణాలను అందచేయగలిగితేమరీ మంచిది.

**మున్సిపల్ బాండ్లు :** ఇది మన దేశానికి కొత్తేమీకాదు. అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1998లో నీటిసరఫరా మెరుగుపర్చడం కోసం బాండ్లను జారీ చేయడంతో మన దేశంలో ఈ విధానం మొదలైంది. క్రమేణా , హైదరాబాద్, నాగపూర్, చెన్నై ఇండోర్, మధురై, లుధియానా మరియు విశాఖపట్నం నగరాలలో ఇలాంటి బాండ్లు జారీ చేయడం ప్రారంభించాయి. 2000సం.లో పన్ను రహిత బాండ్ల జారీ మొదలవ్వడంతో మొత్తం రూ. 900కోట్లు వసూలయ్యాయి. ప్రస్తుతం ఈ మున్సిపల్ బాండ్ల మార్కెట్ ప్రతిభావంతంగా ఉంది కానీ, జెఎన్ఎన్‌యుఆర్ఎం పథకం ప్రారంభించడంవల్ల ఈ బాండ్ల జారీకి అంతగా అవసరపడలేదు. ఏమంటే జెఎన్ఎన్‌యుఆర్ఎంలోనే రూ. 1.15లక్షల కోట్లు అనగా 53శాతం వరకు ఆర్థిక సహాయం కేంద్రప్రభుత్వం నుండే వస్తున్నది. అయితే నూతన ప్రతిపాదనలైన స్మార్ట్ సిటీ వంటి పథకాలకు మార్కెట్ నుండి సేకరణ అనివార్యమే!

ఈ మున్సిపల్ బాండ్ మార్కెట్‌కూడా కేంద్రీకృత విధానం వంటి నూతన ఆలోచనల ద్వారా నూతన వనరుల అవకాశాలు ఏర్పడడమేకాక మిగులు నిధులు కూడా ఉంటాయి. ఇలా వనరులను కేంద్రీకరించడం వల్ల ఇంకా అనేక నగరాలు, పట్టణాలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని సౌకర్యాలను విస్తరించగలుగుతున్నాయి. తమిళనాడు కర్ణాటక, రాష్ట్రాలలో ఈ విధానం బాగా విజయవంతమయ్యింది.

ప్రస్తుతం భారతీయ వ్యవస్థాపనా మార్కెట్లో సేకరించిన రుణాలకు ఆయా అమలు చేసే సంస్థలను బాధ్యులుగా చేసేవిధానం ఉంది. దీన్ని ప్రోత్సహించడానికి వాణిజ్య బ్యాంకుల నుంచి ఋణ సేకరణ, చిన్నమొత్తాలలో కూడా బాండ్ల రూపాలలో ఋణాల సేకరణ తద్వారా ప్రైవేటు పెటుబ్బడులకు ప్రోత్సాహం వంటి చర్యలు ఉపకరిస్తాయి. దక్షిణాఫ్రికాలో అయితే ఇలాంటి కార్యక్రమాలన్నీ దక్షిణాఫ్రికా అభివృద్ధి బ్యాంక్ ద్వారా జరుగుతాయి. మనదేశంలో ఇలాంటి కార్యభారాన్ని వహించుటలేదు. దీని కార్యకలాపాలను విస్తరించాల్సిఉంది.

మొత్తంమీద మన నగరాలలో ప్రాథమిక సౌకర్యాల కల్పనకు వనరుల లభ్యత తగినట్టుగా లేకపోతే పట్టణీకరణ వల్ల అందాల్సిన ఫలాలు కూడా అందవు. కనుక మన భారతీయ నగరాలు మరిన్ని అధిక నిధుల సేకరణకు మార్గాలను అన్వేషించి సేవలను మరింత విస్తరించగలగాలి. ■

# భారతదేశం టిఎఫ్ఎను ఆమోదించాలా? వద్దా?

ప్రపంచ దేశాలలోకెల్లా భారతదేశం ఒక బాధ్యతాయుతమైన దేశం. ప్రపంచ వాణిజ్య సంస్థల్లో సభ్యత్వమే దీనికి రుజువు. బయటి ప్రపంచంలో ఉండే సమస్యలుఅంతర్గత బాధ్యతలు మధ్య సమతూకం పాటించడం ఏ ప్రజాస్వామ్య దేశానికైనా అంత సులభమేమీ కాదు. ప్రపంచీకరణ విధానంలోనే సవాళ్ళు, కఠిన నిర్ణయాలు కూడా ఉంటాయన్నది తెలిసిన విషయమే.

డిసెంబర్ 2013లో జరిగిన తొమ్మిదవ డబ్ల్యుటిఓ మినిస్టీరియల్ సమావేశానంతరం జరిగిన బాలి డిక్లరేషన్‌లో భాగమైన ట్రేడ్ ఫెసిలిటేషన్ అగ్రిమెంట్ (టిఎఫ్ఎ) ప్రకారం ఆహారం ఒక వ్యాపార వస్తువుగా పరిగణించడాన్ని ఆమోదం పొందవలసి ఉంది.

టిఎఫ్ఎ ఒప్పందంపై సంతకం చేయడం అంటే పారదర్శకమైన సులభతరమైన విధానాలు అవలంభించడం. వీటితో భారతదేశానికి ఎలాంటి ఇబ్బందిలేదు. అయితే ఈ నిర్ణయం ఎంతో సున్నితమైన అంశమైనటువంటి ఆహార సేకరణలో సబ్సిడీలకోత, సంప్రదాయ ఆహార పంటల నిల్వలపై దీని దుష్ప్రభావం ప్రజావసరాల రీత్యా ఆహార భద్రతకై ఆహారాన్ని నిలువచేయడం వంటి వాటిపై సమావేశం తీసుకొన్న మినిస్టీరియల్ నిర్ణయం ఇది. ఈ విధంగా ఆహారాన్ని నిలువ చేయడం, ఆహారాన్ని దిగుమతి చేయడం దేశాల ఆహార భద్రతకు ముప్పు. నిల్వ చేసిన ఆహారాన్ని తక్కువ ధరలకు తర్వాత అమ్మినపుడు రైతులకు ఇబ్బందిగా పరిణమిస్తుంది. థాయ్‌లాండ్, ఇండోనేషియాలలో ఇలా ఆహార నిలువ చేయడం మనం గమనించవచ్చు. టిఎఫ్ఎ ఒప్పందంపై భారతదేశం సంతకం చేయడం మన దేశానికి రాజకీయంగా ముప్పు ఏర్పడుతుందని సర్వత్రాభయం వెలిబుచ్చడం జరిగింది.

**ఆహార విధానంపై పునరాలోచించవలసిన తరుణం**

భారతదేశం డబ్ల్యుటిఓలో సభ్యత్వం పొందినపుడు వ్యవసాయంపై ఒప్పందం (ఎఓఎ) షరతులు అంత సంక్లిష్టంగా అగుపించలేదు. ఏగ్రిగేట్ మేజర్ ఆఫ్ సపోర్టు (ఎఎంఎస్) గరిష్ట పరిమితికి లోబడే ఉంది. విదేశీ మారక చెల్లింపుల విషయంలో భారతదేశానికి మినహాయింపులు ఇచ్చారు. ఇది ఊరట కలిగించే విషయం. అయితే ఆహార ధాన్యాల నిలువ విధానం పట్ల వ్యతిరేకత పెనుముప్పుగా ఉంది. ఆహార నిల్వలకై సబ్సిడీలను సూత్రప్రాయంగా ఎఓఎ తన వాణిజ్యేతర వర్గీకరించబడిన గ్రీన్‌బాక్స్ (జిబి) మినహాయింపు భత్యం క్రింద అనుమతించినప్పటికీ, గ్రీన్‌బాక్స్‌లో గల ఇతర ఆహార పదార్థాలకు వర్తించే భత్యంతో పోలిస్తే ఎంతో వ్యత్యాసం ఉంది. సబ్సిడీలను లెక్కించే విధానం వలన కొంతకాలం పిమ్మట ఆహార సేకరణకు వర్తించే సబ్సిడీలు ఆచరణయోగ్యం కాకపోయే ప్రమాదం ఉంది. ఈ అంశంపై ప్రత్యేక దృష్టికై అభివృద్ధి చెందే జి-33 దేశాలు గట్టిగా ప్రతిపాదించినప్పటికీ సభ్యదేశాలు పరిష్కారం కనుకొనడానికి విధించే గడువుపై ఏకీభవించలేదు.

ఆహారభద్రత అవసరాన్ని అందరు సభ్యులూ అంగీకరించినప్పటికీ ఈ అంశంపై పరిష్కారం మాత్రం దొరకలేదు. సబ్సిడీలు లెక్కించే విధానంలో భారతదేశానికి సమస్యలు ఉన్నందున ఈ దేశం ఒక శాశ్వత పరిష్కారం కనుగొనేవరకు టిఎఫ్ఎ విషయంలో తొందరపడదలచుకోలేదు.

భారతదేశంలో సగం మంది జనాభా వ్యవసాయంపై ఆధారపడిన వారే. వ్యవసాయ భూమిలో 37శాతం విస్తీర్ణంలో వరి, గోధుమలను పండిస్తారు. గతకొన్ని దశాబ్దాలుగా భారతదేశ ఆహార విధానం, కనీస మద్దతు ధరలకు ఆహార సేకరణ చుట్టూ తిరుగుతోంది. అంతేకాక అవసరాన్ని మించి నిలువ చేసుకోవడం, ఆహారాన్ని ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయుటం వంటి విధానాలు అమలులో ఉన్నాయి. ఇటీవలే ఆహార భద్రతా చట్టాన్ని రూపొందించారు. తద్వారా ఆహారాన్ని అందరికి అందుబాటులోకి తేవాలని సంకల్పం.

ఆర్థిక సంస్కరణలు అమలు చేసేవిధానంలో భాగంగా కనీస మద్దతు ధర, ప్రజాపంపిణీ విధానాలపై విమర్శలు వెల్లువెత్తాయి.

**నీలాబ్జ ఘోష్,** అసోసియేట్ ప్రొఫెసర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్, ఢిల్లీ. e-mail.nila@iegindia.org

సిద్ధాంతపరమైన, రాజకీయ కారణాల వలన ఈ విమర్శలు చోటు చేసుకున్నాయి. ఫలితంగా వచ్చిన మార్పులూ, చేర్పులూ విమర్శకులను సంతృప్తిపరచలేదు. పేదరికాన్ని ఎదుర్కోవడం, ఆహార భద్రత కల్పించడం అనే అంశాలు భారతదేశ ఆహార విధానానికి మూల స్థంబాలుగా ఉన్నాయి. టిఎఫ్ఎకు వ్యతిరేకంగా అవలంభించిన వైఖరి మూలంగా చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడింది. దేశ అంతర్గత అవసరాలరీత్యా ఇటువంటి వైఖరి అవలంభించడం అవసరమైంది. ఇతర దేశాల వైఫల్యాలు, మోసపూరిత విధానాలు, మన సిద్ధాంత పరమైన సార్వభౌమాధికారంపై దాడి, దేశంలోని అంతర్గత ఇబ్బందులను బయటి నుండి తోడ్పాటుతో స్థిరంగా ఎదుర్కోవడం వంటి అంశాలను పక్కనపెడితే, గత నాలుగు దశాబ్దాలుగా అమలవుతున్న విధానాల వలన మనకు కలిగిన ప్రయోజనం ఏమిటి అన్న అంశంపై ఆత్మపరిశీలన చేసుకోవాలి. మనం అమలు చేస్తున్న వ్యూహాల కారణంగా ఎదురైన సమస్యలను చర్చించడం వివిధ పార్శ్వాలు కలిగిన బహుళస్థాయి సందిగ్ధావస్థను అంచనావేయడం ఈ వ్యాసం యొక్క ఉద్దేశ్యం.

**భారతదేశం అవలంభించిన కఠిన వైఖరికి అనుకూల వాదం**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దరిమిలా ఏర్పడిన తీవ్ర ఆహార సంక్షోభం నుండి మన దేశ ఆహార విధానం రూపుదిద్దుకుంది. అదృష్టవశాత్తూ ఆహార విధానం ఆధునిక వ్యవసాయ సాంకేతిక విజ్ఞానాన్ని అనుసరించింది. దీనితోడ్పాటుతో ఏ రైతు లైతే ఈ సాంకేతిక విజ్ఞానం, ప్రోత్సాహకాలు పొంది అమలు చేశారో వారికి పంటల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. డబ్ల్యుటిఓ దేశాలలో అధిక సంఖ్యాకులు అవలంభించిన వైఖరినే భారతదేశం అవలంభించడానికి గల కారణం ఆహార భద్రత అవసరం. వాణిజ్య మంత్రి బీదరైతులకు కనీస ఆదాయం సమకూర్చవలసిన అవసరాన్ని గుర్తించినప్పటికీ, దీని ప్రభావం ఆహార భద్రత, బీద వినియోగదారులపై తీవ్రంగా ఉంటుంది. చాలామంది వినియోగదారులు నగరాలలో నివసిస్తున్నారు, వీరు తమ ప్రయోజనాలపై గళం విప్పి, ప్రసార సాధనాల దృష్టిని ఆకర్షించే అవకాశం ఉంది. **ఆహార భద్రత అంటే కేవలం జాతీయ స్థాయిలో చాలినంత ఆహారం సమకూర్చడం మాత్రమేకాదు. జాతీయ స్థాయిలో ప్రతి ఇంటికి ఇంటిలో ప్రతి సభ్యునికి ఆహార భద్రతోపాటు, సరిపడినంత ఆహారం లభ్యమయ్యేటట్లు చూడడం మాత్రమే కాదని తెలుస్తోంది.** విస్తారమైన దేశంలో ఆహార పంపిణీ, వినియోగదారులలో హెచ్చుశాతం మందికి గల అత్యల్ప కొనుగోలు శక్తిరీత్యా ఆహారాన్ని ప్రతి ఇంటికి అందుబాటులోకి తేవడం వీలుపడడటంలేదు. పెద్దఎత్తున పంపిణీ చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వం గణనీయమైన ప్రణాళికలు రచించవలసి ఉంటుంది. ప్రైవేటు వ్యాపార వర్గాల వారికి ఎంతోకొంత లాభాన్ని సమకూర్చి వీరి ద్వారా ఆహారం పంపిణీ చేయాలంటే ఉత్పత్తి ధర, పంపిణీ ఖర్చులు లాభాలు కలిసి ఉంటే మార్కెట్ ధరలు అందరూ భరించగలిగేవిగా ఉండవు. అయితే ఈ విజయం సాధించడం వెనక కనీస మద్దతు ధర, తద్వారా రైతులకు లభించే భరోసాను గుర్తుంచుకోవాలి. ఈ మద్దతు ధర వలన రైతులకు లభించే ధర సమతైల్య ధరలకంటే హెచ్చుగానే ఉంటుంది. రైతులు బీదవారైన కారణంగా రిస్క్ తీసుకోవడానికి సాహసించరు. అందువలన వ్యవసాయానికి ఉపయోగించే ఉపకరణాలపై రాయితీలు అవసరం. పంటల బీమా, వ్యవసాయ ఆదాయంపై బీమా, వాతావరణ బీమా, ఫ్యూచర్స్ ట్రేడింగ్ వంటి ప్రయోగాలు స్పష్టమైన ఫలితాలు ఇవ్వలేదు. లాభదాయకమైన ప్రత్యామ్నాయం లేనపుడు అమలౌతున్న సేకరణ విధానాన్ని ఎత్తివేయడం ప్రమాదకరం. దీనిని తోడు వాతావరణం అనుకూలించకపోవడం అన్న సమస్య ఉండనే ఉంది. గత కొద్ది దశాబ్దాలుగా ప్రకృతి దేశాన్ని కరుణించినప్పటికి గత అనుభవాల దృష్ట్యా వరుసగా ఋతుపవనాలు ఆశాజనకంగా లేకపోవడం అనే అంశాన్ని పూర్తిగా కొట్టిపారవేయలేం. వాతావరణమార్పులు వలన వర్షపాతంలో హెచ్చుతగ్గులు, వానాకాలంలో వర్షాలు పడే క్రమం వ్యవసాయాన్ని దెబ్బతీయగలవు. ఆహార దిగుమతులకు అవకాశం ఉన్న చోట ఆహార భద్రత కేవలం చాలినంతగా ఆహారం లభించడం మాత్రమే కాదని కొందరు వాదించవచ్చు. ఇతర ఆహార ఉత్పత్తి దేశాలు కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటునట్లయితే వాణిజ్యం ద్వారా ఒనగూడే ప్రయోజనం ఏమీ ఉండదు.

భారతదేశం కేవలం ఒక ఏకీకృత మార్కెట్ మాత్రమే కాదు. వ్యాపారస్తులకు వారి వారి ప్రయోజనాలు ఉంటాయి. చాలామంది వినియోగదారులకు కొనుగోలు శక్తి ఉండదు. రాష్ట్రాల గుండా రవాణా చేయాలంటే అనుకున్నంత ప్రయోజనకరం కాదు. రాష్ట్ర తోడ్పాటుతో జరిగే పంపిణీని పూర్తిగా కాదని చెప్పలేము. ఈ అవసరాలదృష్ట్యా ఆహార ధాన్యాల నిల్వలు, పంపిణీల కొరకు సేకరణ అనివార్యం. ఆహార భద్రత సమాజానికి మేలు చేసే చర్య. దీనిని పూర్తిగా మార్కెట్ శక్తులకు వదిలివేయలేం. సామాజిక వనరుల వినియోగం కారణంగా సమర్థనీయం. డబ్ల్యుటిఓ ఆంక్షలు విధించినప్పటికి ఇది సమర్థనీయం.

**ప్రభుత్వ వైఖరి ఎందుకు మొత్తబడాలంటే?**

ప్రభుత్వం వ్యతిరేక ధోరణి అవలంభించడానికి పైన పేర్కొన్న కారణాలు కొత్తేమీ కాదు. పేదరికం, చిన్న చిన్న కమతాలు, అత్యల్ప వ్యవసాయ ఆదాయం, ఋతుపవనాల ఆటుపోట్లు, స్థిరమైన ఆదాయం లేకపోవడం, ఉద్యోగ, రవాణా సదుపాయాలు లేకపోవటం వంటి కారణాలు ఎపుడూ చెబుతున్నవే. గృహాలకు ఆహారం చేరవేయుటలో ఏర్పడిన ఇబ్బందులు వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతి వ్యక్తికీ అవసరమైన ఆహార పరిమాణాన్ని గుర్తించడం, సాధికారత వంటి చర్యల ద్వారా అధిగమించవచ్చును. అయితే దేశం ఆహారాన్ని భౌతికంగా మధ్యాహ్న భోజన పథకం, సమీకృత శిశు అభివృద్ధి సేవలు అన్నపూర్ణ పథకాల లక్ష్యాలతో మేళవించి పంపిణీ చేస్తోంది. అయితే పేదలనే లక్ష్యంగా చేసుకుని అమలు చేసే కార్యక్రమాలు, ప్రజాపంపిణీ విధానంతో సహా, బడ్జెట్‌లో ఖర్చును తగ్గించడమేగాక అక్రమంగా


జరిగే ఆహార లీకేజీలను అరికట్టి బలహీనుల ఆహార భద్రతను పరిరక్షిస్తుంది. అవినీతిని అరికట్టడం, సరికొత్త తప్పులను చేయడాన్ని నివారించడం వంటి దిద్దుబాటు చర్యలు ఏ మేరకు విజయం సాధించాయంటే చెప్పడం ప్రశ్నార్థకమే. అందరూ దారిద్ర్యరేఖకు పైన ఉండని కారణంగా పేదలకు ఆహారాన్ని అందించే క్రమంలో మార్చడానికి వీలులేని నిబంధనల కారణంగా, ఆహారం పేదల కనీస అవసరాన్ని తీర్చడానికి బదులు ఇతర మార్గాల ద్వారా దుర్వినియోగం అవుతుంది. ఆహారభద్రతా చట్టం రూపకల్పన ఆర్థిక, రాజకీయ ఒడిదుడుకులతో కూడుకొంది. దీన్ని సమర్ధవంతంగా అమలు చేయాలంటే మరింత స్పష్టమైన లక్ష్యాలు ఏర్పరచుకోవాలి. ఆహార కొరత తీవ్రతను గుర్తించాలి. దారిద్ర్యరేఖను నిర్థిష్టంగా పేర్కొనాలి. అదంతా ఒక సంక్లిష్టమైన విధానం. మరో పెను సవాలు ఏమంటే ఆహారభద్రతా చట్టాన్ని ఎఓఎ కు అనుగుణంగా తీర్చిదిద్దే ప్రక్రియలో సబ్సిడీలకు కోత విధించాలి.

సెప్టెంబరు 2013లో చేసిన చట్టం ప్రకారం ఒక ప్రాధాన్యతావర్గం, ఒక పేదవర్గం (అంత్యోదయ) ఉండాలి. ఈ పేదవర్గానికి హెచ్చు ఆహార కేటాయింపులు జరపాలి. ఈ నిబంధనలను అమలు చేయాలంటే దేశంలో ఆహార నిల్వలు అందుబాటులో ఉండాలి.

చివరిగా జాతీయ స్థాయిలో ఆహారం చాలినంతగా ఉండాలనే లక్ష్యాన్ని విస్మరించలేం. హరితవిప్లవం కారణంగా ఆహార ఉత్పత్తి గణనీయంగా పెరిగి హెచ్చు నిల్వలకు వీలయింది. ఆహార దిగుమతులు తగ్గి ఎగుమతులు పెరిగాయి. నిజానికి 2012 - 13లో భారతదేశం 10 మిలియన్ టన్నుల వరిని, 6 మిలియన్ నట్నుల గోధుమలను ఎగుమతి చేసింది. భారతదేశాన్ని ఆధునీకరించడంలో అభివృద్ధి పథంలో నడిపించడంలో బలహీన అంశాలు గుర్తించి డబ్ల్యుటిఓ పట్ల భారత వైఖరిని పునఃసమీక్షించుకోవాలి. పైన పేర్కొన్న కారణాలు ఏ మేరకు అర్థవంతం అని ఇటీవల జరిగిన అభివృద్ధి ప్రశ్నిస్తోంది. ఆహార రీత్యా కలిగే అంటువ్యాధులు, ఆహార కొరత, జీవనశైలి వంటి వాటికి ప్రాముఖ్యత పెరుగుతున్నందున ఆహారం అంటే ఏమిటో తెలిపే నిర్వచనాన్ని మరింత విస్తృతపరచాలి. కేవలం కేలరీల కొద్దీ శక్తిని అందించే ఆహారంతోపాటు పళ్లు, కూరగాయలు పప్పులు పాలు, మాంసం వంటి వాటిని ఈ నిర్వచనంలోకి చేర్చాలి. కొత్త అర్థవంతమైన నిర్వచనం ఇతర పోషకాహారం గురించి తెలిపే నిర్వచనం కావాలి.

ఏదో ఒక సాంకేతిక పరిజ్ఞానం విజయం సాధించటం వల్ల పక్షపాత ధోరణితో కూడినటువంటి కనీస మద్దతుధర, వాణిజ్య సరళిలో జరగనటువంటి పండ్లతోటల సాగు వంటి కారణాల వలన కొన్ని తృణధాన్యాలు మాత్రమే భారతీయుల ఆహారంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. ఆహార వినియోగం సమాచారం ప్రకారం ఆహార ప్రాధాన్యతలు మారుతున్నాయి. అయితే మన ఆహార విధానం ఈ రెండింటి పైనే ఆధారపడి ఉంది.

అడ్డు అదుపు లేని సేకరణకు వ్యతిరేకంగా వినిపించే వాదన ఏమిటంటే విలువైన వనరుల నష్టం. లాభాపేక్షకై పనిచేసే వ్యాపారస్తులను నిందించవలసిందే. అయితే ప్రభుత్వం తన అత్యున్నత సామర్థ్యం మేరకు పనిచేయలేదు. 1995-96, 2012-13 మధ్య కాలంలో వరి, గోధుమల నిల్వలు జనవరిలో 3.2శాతం, 4.2శాతం వరుసగా పెరిగాయి. నిల్వలపెరుగుదల జనాభా పెరుగుదల కంటే హెచ్చుగా ఉంది.




ప్రకారం ఈ మేరకు నిల్వలు ప్రభుత్వ గిడ్డంగులకు చేరుకున్నాయి. కరువురీత్యా 2002-03లో 60 మిలియన్ టన్నులు బలవంతంగా వినియోగాలోనికి తేబడిన కారణ:గా 2003-04 , 2008-09 మధ్యకాలంలో ఆహార నిల్వలు గణనీయంగా పడిపోయినాయి. అయితే 2009-10లో నిల్వలు పెరిగి 67 మిలియన్ టన్నులకు చేరుకున్నాయి. బఫర్‌స్టాక్ స్థాయిని మించి నిల్వలు పెరిగి గణనీయ పరిమాణంలో ధాన్యాలు పాడైనాయి. ఈ నష్టం సహజవనరులైన నీరు, అడవులు, పచ్చిక బయళ్లు, నేల స్వభావం, శిలాజ ఇంధనం, నదులలో ఇసుకమేట వంటి అంశాలలో కూడా ప్రతిబింబిస్తుంది. నిల్వలకారణంగా ఇటువంటి నష్టాలను భరించడం అవసరమా అని మనం ఇపుడు విశ్లేషించాలి.

తప్పుల తడకలతో కూడుకున్న సబ్సిడీ విధానం చిన్న, సన్నకారు రైతులకు మాత్రమే వర్తింపచేయడం ఏ మేరకు సమంజసం అన్న ప్రశ్న తలెత్తుతోంది. మొత్తం రైతులలో 80శాతం మంది సన్నకారు రైతులే. సబ్సిడీలు చిన్న సన్నకారు రైతులకు అందుతున్నప్పటికి సేకరణ మాత్రం కొన్ని రాష్ట్రాలకే పరిమితమైంది. ముఖ్యంగా గమనించాల్సిందేమిటంటే ఒడిషా, పశ్చిమబెంగాల్ లేవీ సేకరణకు ధాన్యాన్ని అందిస్తున్నాయి. సేకరణలో పంజాబ్, హర్యానా, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లు కీలకమైపాత్రపోషిస్తున్నాయి. పంటలను పండించడం వలన వారి ప్రయోజనాలను వారే దెబ్బతీసుకుంటున్నారు. నీటి వినియోగంలో ప్రయోజన కారికానప్పటికీ స్థానిక ఆహారపు అలవాట్లకు వ్యతిరేకంగా పంజాబులో వరి పండిస్తున్నారు. అయితే ప్రస్తుతం అమలులో ఉన్న విధానం వలన ప్రత్యామ్నాయ వ్యవసాయ కార్యకలాపాలు స్వాభావికంగా ప్రయోజనకరమైనప్పటికి పూర్తిస్థాయిలో చేపట్టే వీలులేదు. పెరుగుతున్న పండ్ల ధరలుకూడా ఇబ్బందికరంగా పరిణమిస్తున్నాయి.

**సమతుల్యత సాధించుట :**

సేకరణకు అనుకూల ప్రతికూల వాదాలు చెలామణిలో ఉన్నప్పటికీ, ప్రభుత్వం బృహత్తరమైన సవాలును ఎదుర్కొంటున్నది. ఏడు దశాబ్దాల ప్రణాళికాయుత అభివృద్ధి, రెండు దశాబ్దాల డబ్లుటిఓ ఒప్పందం అనంతరం కూడా, స్వేచ్ఛా విపణివైపు భారత ప్రయాణం ఇంకా ఒడిదుడుకులతోనే ఉన్నది. మరొక సందేహాస్పద అంశం భారతదేశం ఆహార భద్రతా చట్టానికి కట్టుబడటం, అయితే ఈ చట్టం అమలుకు ఇపుడు సేకరించిన 72 మిలియన్ టన్నుల కంటే అదనంగా సేకరించే పనిలేదు. సుమారు 36శాతం వ్యవసాయక ఉత్పాదనలను సేకరించి నిలువచేసుకున్నాం. సబ్సిడీలను నిర్వచించే సూత్రం మారనపుడు అదనంగా సేకరణ జరపవలసిన అవసరం లేదు. డబ్ల్యుటిఓతోపాటు సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం భారతదేశం యొక్క అంతర్జాతీయ అవసరం. అయితే విధానాన్ని మార్చాలంటే క్రమంగా మార్చాలి. చర్చజరగాలి. ఒక్కసారి విధానాన్ని మారిస్తే ఎన్నికల ఫలితాలు వ్యతిరేకంగా వచ్చే ప్రమాదమున్నది. ప్రపంచ వ్యాప్తంగా తప్పుడు సంకేతాలు వెళతాయి. రెండువైపులా ఆలోచించి, భారతదేశంలో ఉన్న పరిస్థితుల రీత్యా తనకు తాను విధించుకున్న పరిధిని దాటి క్రమంగావ్యూహాత్మకంగా బయటకు రావాలి. ప్రస్తుత తరుణంలో ఇది చాలా అవసరం. సమాఖ్యాపరమైన సహకారంతో మెరుగైన వసతులతో అంతర్గత స్వేచ్ఛావాణిజ్యాన్ని ఏర్పాటు చేసి అంతర్జాతీయ సమాజాన్ని ఎటువంటి సందేహాలకు తావులేకుండా చేరుకోవాలి. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి, విపత్తుల నివారణలో సాధించిన అభివృద్ధి దరమిలా వాతావరణ అనిశ్చితిని తట్టుకునే చర్యలు చేపట్టడం. అసాధ్యంకాదు. వ్యవసాయం లాభదాయకంగా మారాలి. ప్రస్తుతం అమలులో ఉన్న సేకరణ, విధానంలో సేకరణ నిల్వలు యాజమాన్య సమస్యలను సృష్టిస్తున్నాయి.

వరుసగా ఋతుపవనాల వైఫల్యం, ప్రపంచ ఉత్పత్తిలో అనూహ్యపరిణామాలు, భూ భౌతిక వైపరీత్యాలు, స్వేచ్ఛా వాణిజ్యం జరుగకపోవుట వంటి కారణాల వలన అత్యల్ప స్థాయిలో విధాన జోక్యం ఉంటుంది. మారుతున్న ఆర్థిక విధానంలో ఆహార భద్రతను పోషకవిలువల భద్రతగా పరిగణించాలి. ఆహార సమతుల్యతపై ఇది ఆధారపడి ఉంటుంది. అంటే నిలువ ఉంచాల్సిన ఆహార పదార్థాలు కేవలం వరి, గోధుమలు మాత్రమే కాదు. అంటే పాడైపోయే ఆహార పదార్థాలను పండ్లరసాలు, పాలపొడి వంటి పదార్థాలను సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకొని నిలువచేసుకోవాల్సి ఉంటుంది.

పశ్చిమదేశాల ఆహార సబ్సిడీలకు కొలబద్ద గ్రీన్‌బాక్స్. ప్రమాణాలతో నిల్వలను సేకరించడం అనేది సమంజసం కాదు. అంతేకాక ఈ సబ్సిడీలను నిజంగా బీదరైతులకు అందించవలసి ఉంటుంది. వీరిని సరిగ్గా గుర్తించవలసి ఉంటుంది. కొంత కాలం తరువాత రాష్ట్రం తన పాత్రను మార్కెట్‌ను నియంత్రించడానికి మార్కెట్ సదుపాయాలు ఏర్పరచడానికి మాత్రమే పరిమితం చేసుకోవాలి. తద్వారా వారి వారి ఆహార అలవాట్లు అనుసరించి అందరికీ తగినంత ఆహారం అన్ని వేళలా లభ్యం అయ్యేటట్లు చూడాలి. ప్రభుత్వం ప్రత్యక్షంగా అత్యవసర తోడ్పాటునందిస్తుంది. వ్యాపారులు ధరలను సరసంగా ఉంచడంతోపాటు సరకుల రవాణా, వివిధ లావాదేవీలు, నిల్వలపై పారదర్శకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ■

# మీకు తెలుసా ?

## అంతర్జాల తటస్థ స్థితి



కొలంబియాలో ప్రొఫెసర్ టీమ్ ఊ చెప్పినట్లు అంతర్జాలంలో వివిధ అంశాలపై సమాచారం పూర్తి తటస్థస్థితిలోనే గమ్యాలను చేరుతుంటుంది. నేడు ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాల వినియోగం భావప్రకటన హక్కులో భాగం కనుక, ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాల వినియోగదారులు ఈ మాధ్యమంకూడా సంపూర్ణంగా తటస్థంగా ఉండాలని తద్వారా స్వచ్ఛమైన పోటీకి నూతనత్వానికి ప్రాతిపదిక కావాలనీ ఆశిస్తున్నారు. అయితే అంతర్జాల సేవలను అందించేవారు మాత్రం తాము అందించే సేవలు ఎలా అందచేయాలి అనే విధానాన్ని, దానికి రుసుము వసూలు చేసే నిర్ణయాన్ని తమకే వదిలి వేయాలని కోరుతున్నారు. ఈ డిమాండును అంతర్జాల తటస్థ స్థితికి సవాలుగా పేర్కొనవచ్చు. ఇంతవరకూ ఇలా ధరలను నిర్ణయించే అధికారము ఐఎస్‌పిలకు లేదు. ఈ సేవలు చాలా వరకు ఉచితంకావడంతో అంతర్జాల రద్దీ తీవ్రమైంది. అయితే ఇపుడు ఐఎస్‌పిలు మాత్రం ఇది స్వేచ్ఛ ప్రపంచంకావడంతో తాము తటస్థంగా ఉండలేమని విధిస్తున్నారు.

ఏది ఏమైనా అంతర్జాలంలో తటస్థ స్థితిని ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది ఆహ్వానిస్తున్నారు. అనేక దేశాలు దీనికోసం ఎన్నో చట్టాలు కూడా చేశాయి. ఉదాహరణకు ఎవరైనా ఒక వ్యక్తి ఒక రకమైన సమాచారాన్ని పంపడానికి కానీ, పొందటానికి గానీ ఉన్న హక్కును ఐఎస్‌పిలు ఆటంకపరచడాన్ని లేదా నియంత్రించడాన్ని నిషేధిస్తూ చిలీ చట్టాన్ని చేసింది. డెన్మార్క్‌లో కూడా ఇలాంటిదే ఒక చట్టం అమలులో ఉంది. అంతేకాదు ఐఎస్‌పిలు తమ ప్రకటనలను, కుక్కీలను ఎవరైనా ఒక ఖాతాదారుని పేజిలో ఉంచేందుకు అతని అనుమతి తప్పనిసరి! మనదేశంలో మాత్రం ఇటువంటి చట్టమేదీ ఇంతవరకు లేదు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) లైసెన్సుల జారీలో వివక్షలేని విధానాన్ని సమర్థిస్తుంది కానీ, దీనికి చట్టపరమైన రక్షణ ఏదీ లేదు. ఐఎస్‌పిలు వాణిజ్య లక్ష్యాలతో అంతర్జాల తటస్థ స్థితిని భంగం చేస్తే సమాచార సాంకేతిక చట్టం ఏమీ చేయలేదు. ■

# సేవల మెరుగులో పౌర భాగస్వామ్యం: బిఆర్‌టిఎస్ అహమ్మదాబాద్ అనుభవం

వినియోగదారులతో, పౌరులతో చేతులు కలిపి, ప్రజాహితమే ధ్యేయంగా 'జన్‌మార్గ్' గా పేరుతెచ్చుకున్న కేంద్రీ కృతమైన ఒక నగర సామూహిక రవాణాసంస్థ అహమ్మదాబాద్ బస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఎబిఆర్‌టిఎస్)ని అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్స్, (ఎ.ఎం.సి). అభివృద్ధి చేసిన విషయాన్ని ఈ వ్యాసం వెలుగులోకి తెస్తోంది.

మన దేశంలోని ఎన్నో స్థానిక ప్రభుత్వాలు చేపట్టిన పట్టణాభివృద్ధి ప్రణాళికల రూప కల్పనలోనూ, వాటిని అమలు చేయడంలోనూ పౌరుల పాత్ర పరిమితంగానే ఉంటున్నది. అశోక్ శ్రీనివాస్ (2011, పుణే మెట్రో వ్యవస్థ విషయంలో, సి. రామ చంద్రయ్య (2009) హైదరాబాద్ మెట్రో వ్యవస్థ చేసిన అధ్యయనాలు, చాలా వరకు నగర స్థానిక సంస్థలు (అర్బన్ లోకల్ బాడీస్ (యుఎల్‌బిఎస్) తీసుకున్న నిర్ణయాలు, పౌరుల భాగస్వామ్యం పారదర్శకత లేకుండా, తాత్కాలిక పద్ధతిలో జరిగినవేనని తేల్చాయి. ఢిల్లీ కి చెందిన 'బిఆర్‌టిఎస్' కూడా, వినియోగదారుల ప్రమేయంలేక పొవడంతో, సమధికంగా వుపయోగపడకపోవడానికి ఒక నిదర్శనం.

అహమ్మదాబాద్ కి చెందిన 'బిఆర్‌టిఎస్' విజయవంతంకావడం, ముఖ్యంగా ఆ రాష్ట్రం సమర్థవంతంగా, అర్థవంతంగా వినియోగ దారులతో సహా, పౌరుల భాగస్వామ్యాలు రూపొందించడం వల్లనే సాధ్యమైంది. దేశంలోని ఇతర నగరాలలో చేపట్టిన భాగస్వామ్య విధానం అవలంబించని ఇదే విధమైన పథకాలవల్ల కలిగిన అనుభవం వల్ల, ఈ పథకానికి ఎంతో లాభం చేకూరింది. సామాజిక లక్ష్యాలు సాధించడం కోసం నిర్దేశించిన ఏ పథకాలకైనా, అటువంటి భాగస్వామ్యాలు, ఆయా పథకాల రూపకల్పన, నిర్మాణ, కార్యకలాపాల స్థాయిలో పౌరులకి,రాష్ట్ర ప్రభుత్వ సంస్థలతో, కలిసికట్టుగా పనిచేయడానికి ఒక నిర్దిష్టమైన విధానం రూపొందిస్తుంది. అహమ్మదాబాద్‌కి చెందిన 'బిఆర్‌టిఎస్' కూడా, అలాంటి పథకాలలో, నగరవాసుల భాగస్వామ్యం, వాళ్ళ యాజమాన్యత్వ లక్షణాలనీ, స్థాయిలనీ, మెరుగు పరచడానికి పనిచేస్తాయని వాస్తవంగా నిరూపించడంతో బాటు, ప్రజలలో పౌరసత్వ భావన ప్రగాఢంగా నాటుకుపోవడానికి కూడా దోహదం చేసింది.

**సైద్ధాంతిక అవలోకనం: పౌరుల భాగస్వామ్యం**

పౌరులని, కేవలం ఓటర్లుగానో, ఖాతాదారులుగానో మాత్రమేకాక, 'సారథులుగా, రూప శిల్పులు'గా గుర్తించడమే, పరస్పర, సమగ్ర పరిపాలన వుద్దేశం. రాష్ట్రం తన సిద్ధాంతాలని విస్తరించి, వాటి అమోద యోగ్యతని ఇనుమడింపజేసి, పౌరులతో కలుపుగోలుతనం వల్ల, ప్రజా సేవలని మెరుగు పరచవచ్చు. ఈ విధమైన పారస్పరిక ఆధారిత వ్యక్తుల పరిపాలనా వైవిధ్య సరళులు, 'విలువలు నిర్దేశించడం కోసం', సైద్ధాంతికమైన ఎంపికలుగా పరిణమించి, ఆసక్తుల బహుధాత్వంతో బాటు, ఆ రూప శిల్పుల ఒక సమన్వయ చర్యగా రూపొంది, ఆయా వ్యక్తుల ఆమోద యోగ్యత సంతరించుకుంటుంది. (కోహ్లెర్ – కోచ్ అండ్ ఐసింగ్, 1999:3)

పౌరులతో సన్నిహిత భాగస్వామ్యాలు వినియోగదారుల పట్ల ప్రభుత్వం ప్రతిస్పందనని కూడా ఇనుమడింపజేస్తుంది. ఇది ప్రభుత్వ బాధ్యతని నిర్ధారించడానికి ఒక సమర్థవంతమైన విధానంగా పనిచేస్తుంది. ప్రస్తుతం అమలులో వున్న నీటైన, ధీటైన (వర్టికల్) బాధ్యతకి అనుబంధంగా, ప్రజలు ప్రత్యక్షంగా కీలకమైన ప్రభుత్వ కార్యకలాపాలలో పాలుపంచుకోవడమే, ఎంతో సమగ్రమైన 'సమాంతర (హారిజాంటల్)' బాధ్యతగా పేరుతెచ్చుకుంటుంది. ఇది రాష్ట్ర అధికారిక పరిపాలన గుత్తాధిపత్య పర్యవేక్షణని అధిగమించడమే కాక, ప్రభుత్వ సంస్థల సూక్ష్మ స్థాయి బాధ్యతనీ, ప్రతిస్పందననీ బలపరుస్తుంది.

అలాంటి భాగస్వామ్యాలు ప్రజాస్వామ్య భావాలని కూడా బలపరుస్తాయనే ఒక వాదం వుంది. పౌరుల సహాయ సహకారాలతో, సరిపడవని భావించే, 'ప్రసారక క్రియ' ప్రాతినిధ్య ప్రజాస్వామ్య సంక్షోభాత్మక చట్ట భద్రతనికూడా అధిగమిస్తాయనీ. సమాజంలోని అన్నివర్గాల ఎలాంటి లోప భూయిష్టమైన దురాక్రమణల అభిప్రాయాలనీ, ప్రాధాన్యతలనీ లేదా చర్చలలో విఫలమైన ఇష్టాయిష్టాలనీ నెరవేర్చడంలో సఫలమౌతాయనీ విధితమౌతోంది. (న్యూమాన్ 2005: ప్రకారం), పరస్పర విధానాలు 'సున్నిత ప్రయోజనాల విభేదాల కంటే, గుర్తింపు

**డాక్టర్ మనీషా వర్మ,** మాంచెస్టర్ విశ్వ విద్యాలయానికి చెందిన ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెవలప్‌మెంట్ పాలసీ అండ్ మేనేజ్‌మెంట్(ఐడిపిఎం), యు.కె. e-mail.v.manisha@gmail.com

లకంటే, ఎక్కువగా ప్రతిస్పందన కలుగజేస్తాయి (అహమ్మాదాబాద్ బిఆర్‌టిఎస్). (ఎబిఆర్‌టిఎస్( ఒక విజయవంతమైన, ప్రజారంజకమైన బస్‌లతో కూడిన ఒక సామూహిక రవాణా వ్యవస్థని ఏర్పాటు చేసినందుకు, ఎన్నో జాతీయ అంతర్జాతీయ పురస్కారాలని కైవసం చేసుకుంది. న్యూయార్క్‌కి చెందిన, ఐటిడిపి అనే అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థ నుంచి, 2010లో, అత్యుత్తమ సామూహిక రవాణా వ్యవస్థగా పురస్కారం పొందిన ప్రప్రథమ దక్షిణ ఆసియా నగరంగా అహమ్మదాబాద్ పేరుతెచ్చుకుంది. 2010లో ఇంటర్నేషనల్ ట్రాన్స్‌పోర్ట్ ఫోరమ్ (ఐటిఎఫ్), ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ (యుటిఐపి) అనే రెండు సంస్థల పురస్కారాలలో, 'ఔట్‌స్టాండింగ్ ఇన్నొవేషన్ ఇన్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్' పురస్కారంకోసం సంయుక్తంగా 'రన్నర్ అప్' గా, ద్వితీయ స్థానంలో నిలిచింది. 2010లో నగర రవాణాలో విశిష్టతకీ జాతీయ పురస్కారం(నేషనల్ అవార్డ్ ఫర్ ఎక్సెలెన్స్ ఇన్ అర్బన్ మొబిలిటీ), 2011లో వినూత్న వనరులూ, వసతుల (ఇన్నొవేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్)కీ, అహమ్మదాబాద్‌కి జాతీయ పురస్కారం లభించింది.

2000లో, గుజరాత్ ప్రభుత్వం అహమ్మదాబాద్ నగరానికి మెరుగైన నగర రవాణా ఏర్పాటు చేయడంకోసం 'ఎబిఆర్‌టిఎస్'ని రూపొందించింది. 2005లో దీని అమలును 'ఎఎమ్‌సి' కి అప్పగించింది. స్త్రీలనీ, బాలలనీ, వరిష్ఠ పౌరులనీ ప్రత్యేకంగా దృష్టిలో వుంచుకుని అహమ్మదాబాద్ నగర ప్రజలందరికీ, వాళ్ల ప్రయాణ సమయాన్నీ, రాకపోకల రద్దీనీ తగ్గించడానికీ, వాహనాల నిలుపుదల కోసం (పార్కింగ్), పాదచారులకీ, సైకిళ్ళ మీద వెళ్ళే వాళ్లకీ, దారి పక్కన అమ్మకాలు జరిపే వాళ్ళకీ, చిల్లర వ్యాపారస్తులకీ వెసులుబాటుకోసం అనువైన స్థలాలు కేటాయించడానికీ, నగరంలోని దారుల, భూముల ఉపయోగాన్ని మెరుగు పరచడానికీ, ఒక సుభద్రమైన సామూహిక రవాణా ఏర్పాటు చెయ్యడానికి 'ఎబిఆర్‌టిఎస్' సమాయత్తమైంది. ప్రణాళికలో రూపకల్పన చేసిన 88.8 కిలోమీటర్ల పొడవైన 'ఎబిఆర్‌టిఎస్' రవాణా వ్యవస్థలో, 86 కిలోమీటర్ల పొడవైన మార్గం 2010 మార్చి నెల నాటికి పూర్తి చేసింది సుమారు 1.5 లక్షలకి పైబడిన ప్రయాణీకులు ప్రతిరోజూ 60 ఎయిర్ కండీషన్డ్ బస్సులతో సహా 160 బస్సుల సేవలని వినియోగించుకుంటారు. సులువైన, సుఖప్రదమైన, సుభద్రమైన, సమయబద్ధమైన, వేగవంతమైన, ప్రయాణ వసతి, ఆధునిక సౌకర్యాలుగల బస్సులలో, సరసమైన టికెట్ ధరలకే 'ఎబిఆర్‌టిఎస్' అందిస్తోంది. రద్దీ ఎక్కువగా వుండే సమయాలలో, ఎబిఆర్‌టిఎస్ బస్సుల వేగం గంటకి 24-26 కిలోమీటర్లు ఉంటుంది. రద్దీ తక్కువగా వుండే సమయాలలో గంటకి 28-30 కిలోమీటర్లు. దేశంలోని నగర రవాణా బస్సులలో ఇదే అత్యంత వేగవంతమైన వ్యవస్థగా భావిస్తారు. ఏ యితర బస్-స్టాండ్‌లోనూ లేని విధంగా, అన్ని వాతావరణాలకీ అనువుగా వుండేలా, ప్రవేశానుకూలమైన బస్ స్టేషన్స్‌కి ఎబిఆర్‌టిసి రూపకల్పన చేసింది. వయసుపైబడిన వాళ్ళకీ, భౌతికంగా, కంటి చూపు సరిగాలేని వారికి కూడా నెట్టుబాట్లూ, తోపుడులూ లేని వాతావరణంలో, సుభద్రమైన, ఈ రవాణా వ్యవస్థ విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రయాణీకులకి సుఖప్రదమైన సీట్లతో, పగలూ, రాత్రీ ప్రయాణించే వాళ్ళకి భద్రతా సిబ్బంది (సెక్యూరిటీ గార్డ్స్)లో రక్షణగా ఉండి ఈ బస్సులు నడుపబడుతున్నాయి. నవరాత్రి వంటి పండుగలకు పని దినాల్లో నగర ప్రజలు స్వంత వాహనాలకంటే, ఈ రవాణా వ్యవస్థమీదే ఎక్కువగా మక్కువ చూపడంతో, బిఆర్‌టిఎస్ ఎక్కువ గంటల పాటు, బస్సులు నడుపుతోంది. పాఠశాలలకీ, కళాశాలలకీ వెళ్ళే పిల్లలని కూడా ఈ రవాణా ఎంతగానో ఆకట్టుకుంటోంది.

ఈ వ్యవస్థ రూపకల్పనలో, అమలులో, వివిధ స్థాయిలలో, సలహా, సంప్రదింపులు జరపడంకోసం, పౌరులతో 'ఎఎమ్‌సి' భాగస్వామ్యం వహించక పోతే ఎబిఆర్‌టిఎస్ సాఫల్యం, ప్రాచుర్యం కష్టతరమయ్యేది.

**ఎబిటిఎస్ ప్రణాళిక, రూపకల్పన**

ఎఎంసి ప్రణాళికా రూపకర్తలకి, ఈ పథకం ప్రారంభలోనే రెండు పెద్ద సమస్యలుఎదురయ్యాయి. ఒకటి, 'బిఆర్‌టి' వ్యవస్థలు సరికొత్తవి కావడంతో, అవి అనుకరించడానికి దేశంలో, ఎలాంటి విజయవంతమైన పథకాల ఉదాహరణలూ లేవు. రెండవది, ఈ 'బిఆర్‌టి' వ్యవస్థ విషయంలో, దాని ప్రయోజనాల గురించి నగర వాసులకి అవగాహన తక్కువగా వుండడంవల్ల, వారిలో ఎక్కువ మందికి ఎన్నో భయాందోళనలకి దారితీసింది. ఢిల్లీలోని 'బిఆర్‌టిఎస్' కేవలం, ఒక పాయింట్స్ సమీపంలోనే కార్యకలాపాలు నిర్వహించే బస్-లేన్ కావడంవల్ల, ఒక విజయవంతమైన నమూనా (మోడల్) కాలేక పోయింది. అది నగరంలోని రవాణా వ్యవస్థలకి ఒక పరిష్కారం చూపలేక పోయింది. అహమ్మదాబాద్ ప్రజలూ, విద్యావంతులలోని ఒక భాగం, రవాణా నిపుణులూ, గతంలోని అవే తప్పులే పునరావృతమౌతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు, 'బిఆర్‌టిఎస్' కాకపోయినా, 'మెట్రో రైల్ వ్యవస్థ (సిస్టమ్)', నగరంలోని రవాణా సమస్యలని పరిష్కరిస్తుందని భావించారు. కొందరైతే, రాకపోకల(ట్రాఫిక్) లోని బాధలు కేవలం రవాణా నిర్వహణ లోపాలేనని భావించారు. రహదారులు విశాలం చేయడం, ప్రస్తుతం అమలులోవున్న ప్రజల రవాణా వ్యవస్థని సక్రమంగా నిర్వహించడం అనేవి, రద్దీనీ, రాకపోకల సమస్యలనీ నివారిస్తాయని భావించారు.

'ఎఎమ్‌సి' నిర్వహిస్తున్న అహమ్మదాబాద్ మునిసిపల్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్ (ఎఎమ్‌టిఎస్), ఎన్నో సంస్థాగతమైన, కార్యకలాపాల సమస్యలలో కూరుకుపోయి ఉంది. తత్ఫలితంగా, అతి తక్కువ నిర్వహణా సామర్థ్యం కలిగివుండడంతో ఇంతటి ప్రతిష్ఠాత్మక పథకం విజయవంతంగా పూర్తిచేయగలదా అనే ఒక సార్వజనీనమైన అనుమానం ఎఎమ్‌సి సామర్థ్యాలమీద కలిగింది. ఒకే రకమైన మౌలిక వనరులతో, వసతులతో పాత పథకానికి నకలుగా రూపొందే , ఏ విధంగానూ ప్రయోజనాత్మకంకాని వేరొక పథకం చేపట్టడంకంటే, 'ఎఎమ్‌టిఎస్' కార్యకలాపాలనే మెరుగు పరచ వచ్చుననే అభిప్రాయం సర్వే సర్వత్రా చోటు చేసుకుంది.

ఈ సమస్యలని ఎదుర్కోవడానికి తొలిమెట్టుగా, ఎఎమ్‌సి బృందం, ఏ కారణాల వల్ల ఢిల్లీ కి చెందిన 'బిఆర్‌టిఎస్' తను ప్రకటించిన ఎన్నోలక్ష్యాలని సాధించడంలో విఫలమైందో అవగాహన చేసుకోవడానికి విస్తృతంగా అధ్యయనం చేసి, అవే పొరపాట్లు పునరావృతం కాకుండా, ప్రణాళిక స్థాయిలోనే నివారించడానికి పూనుకుంది. ఢిల్లీ నమూనా(మోడల్) విఫలం కావడానికి కీలకమైన కారణం, నగర వాసుల రవాణా అవసరాలనీ, వినియోగదారుల ప్రాధాన్యతలకి అనుగుణంగా తమ వ్యవస్థ రూపకల్పన చేయలేక పోవడమేనని తెలుసుకుంది. ప్రజల భాగస్వామ్యం ప్రోత్సహించే యంత్రాంగం మృగ్యమై పోయింది. అందువల్ల, పౌరులు తమకి ఎంతగానో ఇష్టమైనా, అవసరమైనా, ఈ పథకంలో పాలుపంచులేక పోయారు. అది ప్రజల మీద బలవంతంగా రుద్దే ఒక వ్యవస్థగానే రూపొందింది. ఇక, 'ఎబిఆర్‌టిసి' కోసం, నగర 'బిఆర్‌టిఎస్' అభివృద్ధిలో, దాని సామర్థ్యాన్ని పెంపొందించడానికీ, ఆవిధంగా దాని ఆమోదయోగ్యతని ఇనుమడింపజేయడానికీ వినియోగదారులనీ, తదితర పౌరులనీ, 'ఎఎమ్‌సి' కేవలం నిష్క్రియాత్మక వాటాదారులు (పాసివ్ స్టేక్ హోల్డర్స్)గా కాక, క్రియాశీలక భాగస్వాములుగా పరిగణించింది.

**వినియోగదారులకీ, వాటాదారులకీ కార్య గోష్టులు (వర్క్ షాప్స్):**

'ఎఎమ్‌సి' బృందం సృజన స్థాయినుంచి అమలు చేసే స్థాయిదాకా, పౌరులతో అలోచనాత్మకమైన, సలహా, సంప్రదింపులపూర్వకమైన విధానాన్ని అవలంబించింది. వినియోగదారులకీ, ఉదా: చక్‌డాల, ఆటో రిక్షాల, బస్సుల వంటి ప్రైవేట్ యాజమాన్యంలోని ప్రజా రవాణా సేవల వాహనాల, నాలుగు చక్రాల, రెండు చక్రాల శకటాల యజమానులనేకాక ఎఎంటిఎస్, గుజరాత్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పరేషన్ (జి.ఎస్.టి.సి) రాష్ట్రంలోని వివిధ వాటాదారులకీ ఎన్నో కార్య గోష్టులు (వర్క్ షాప్స్) నిర్వహించింది. ప్రజా బృందాల ప్రతినిధులకీ, విద్యావేత్తలకీ, నగర మౌలిక సదుపాయాల (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్), కొత్త ఢిల్లీ,గుజరాత్ రవాణా నిపుణులకీ, వ్యవస్థని మెరుగుపరచడంలో, వాళ్ళ మెళకువలు (ఇన్‌సైట్స్) కోరడానికి కూడా కార్యగోష్టులు(వర్క్ షాప్స్) నిర్వహించింది. ఈ కార్య గోష్టులలో ప్రజలు నగర రవాణా మీద వ్యూహ కర్తల (ప్లానర్స్) తో, నిపుణులతో కలిసి ప్రజలు పరస్పరాభిప్రాయాలు పంచుకున్నారు. ఇలా పరస్పరం అభిప్రాయాలు తెలియజేసుకోవడం బహుళార్ధసాధకమయ్యింది. 'బిఆర్‌టిఎస్' రూపొందించిన వినూత్న ప్రక్రియనీ, దాని ప్రయోజనాలనీ వాటాదారులకి పరిచయం చేసి, విభిన్న విభాగాల ప్రజల అవసరాల గురించిన ప్రత్యక్ష జ్ఞానం 'ఎఎమ్‌సి' గడించింది. 'ఎఎమ్‌సి', ఇతర వ్యాపార రవాణా విధానాల యజమానుల మద్దతుకూడా కోరి వాళ్ళు 'బిఆర్‌టి'తో తమ సంపాదన దెబ్బతింటుందనే దురభిప్రాయంతో, బిఆర్‌టిని వ్యతిరేకించకుండా చేసుకుంది, 'బిఆర్‌టి', నగర రవాణా వ్యవస్థలో అంతర్భాగంగానేకాని, ఒక ప్రత్యేక స్వతంత్ర వ్యవస్థగా భావించక పోవడవల్ల, ఇది ఎంతో కీలకమైన విషయంగా 'ఎఎమ్‌సి' భావించింది. సహాయక సేవలు(ఫీడర్ సర్వీసెస్)గా ఇతర రవాణా విధానాలని, కలిపివేసే విషయాలని వివరంగా చర్చించడం జరిగింది.

**బస్ మార్గాలు ఎంచుకోవడం, నడవల (కారిడార్స్) రూప కల్పన:**

'ఎఎమ్‌సి', తన తొలి దశకి, బస్ దారి (రూట్) రూపొందించాల్సి వచ్చిన సందర్భంలో, అది ముందుగా ప్రజల అభిప్రాయ సేకరణ జరిపింది. మిశ్రమ విభాగాల వినియోగదారులకి ప్రయోజనం కలిగేలా, విద్యా సంస్థల ద్వారా, నివాస స్థలాల ద్వారా, వ్యాపార ప్రాంతాల ద్వారా దారి(రూట్) రూపకల్పన జరిపింది. ఈ దారి పాదచారులకీ, సైకిలిస్ట్‌లకీ, వాహనాలు నిలిపే (పార్కింగ్) స్థలాలకీ వేరు వేరు దారుల వసతులు కల్పించింది. దారి పక్కనే ఉన్న ఆక్రమణలకి గురై, వ్యర్థంగా ఉన్నభూమి ఉత్పాదకతని మెరుగుపరిచింది. ఇలా చేయడం వల్ల, వినియోగదారులు తక్షణం ప్రయోజనాలు పొందడంతో, వాళ్ళ అంగీకారం విశేషంగా లభించింది. అన్ని బస్సులూ, బస్–లేన్స్‌ని వినియోగించుకోవడంతో, కలగలిసిపోయిన రాకపోకలు గందరగోళం సృష్టిస్తున్న ఢిల్లీకి చెందిన 'బిఆర్‌టి' నుంచి కనుగొన్న విషయాల ఆధారంగా, 'ఎఎమ్‌సి' కేవలం 'బిఆర్‌టి' కోసమే ప్రత్యేకించిన ఒక మధ్యస్థమైన నడవ (మీడియన్ కారిడార్)ని ఎంచుకుంది. ఇది, ఢిల్లీలోని బహిరంగ వ్యవస్థ (ఓపెన్ సిస్టమ్)లా కాకుండా, 'బిఆర్‌టిఎస్' ని ఒక 'అంతర్గత వ్యవస్థగా(క్లోజ్డ్ సిస్టమ్)గా తయారు చేసింది. ఇతర మిశ్రమ రాకపోకల జోక్యం లేకపోవడంతో, 'బిఆర్‌టిఎస్' నిశ్చితమైన, వేగవంతమైన ప్రయాణ సౌకర్యం కలుగ జేస్తోంది. పైపెచ్చు, తరచుగా(ఫ్రీక్వెన్సీ) బస్సుల రాకపోకలూ, వాటి సమయం, వేగం, సునిశితంగా పరిశీలించవచ్చుకూడా. అంతేకాక, 'బిఆర్‌టి' బస్సులు, ఓపెన్ (రూట్) దారిలో, 'ఎఎమ్‌సి'తో పోటీ పడడం జరిగితే, అది చాలా హానికరం అయివుండేది. వాటి కోసం ప్రత్యేకించిన నడవలో కేవలం 'బిఆర్‌టి' బస్సులు మాత్రమే పయనించడంతో బస్ స్టేషన్స్ 'లెవెల్ బోర్డింగ్'తో రూపకల్పన చేయడంతో, బస్‌లో ప్రవేశించడం సులువైంది. బస్ ఎక్కడానికి పట్టే సమయం తగ్గిపోతుంది. అదీకాక, వైకల్యాలు వున్న ప్రయాణీకులు ఎలాంటి కష్టం లేకుండా బస్ ఎక్కగలిగేలా చేస్తుంది. కార్య గోష్టులలో(వర్క్ షాప్స్) ముందుగా సేకరించిన సమాచారం ఫలితంగా, 'బిఆర్‌టిఎస్' బస్ స్టేషన్స్ లోని 'ర్యాంప్స్', బస్ స్టేషన్స్ చేరుకోవడానికీ, బస్ స్టేషన్స్‌లోపలావున్న 'గ్రోవెల్డ్ యాక్సిస్ పాత్స్' కంటి చూపులేని ప్రయాణీకులకి మార్గదర్శకమౌతాయి.

**భాగస్వామ్యాల ద్వారా మెరుగైన నిర్మాణ, కార్యాచరణ వ్యవస్థలు:**

పరస్పరం పాలుపంచుకునే విధాన రూపకల్పనని అవలంబించిన 'ఎఎమ్‌సి' మొదట్లో నిర్మించిన కొద్దిపాటి స్టేషన్స్‌ని (బస్ కార్యకలాపాల ప్రారంభానికి ముందుగా), 6 నెలల పాటు ప్రజలు సందర్శించి, వాటిని మరింతగా సుఖప్రదంగా తీర్చిదిద్దడానికి అనువుగా, వాళ్ళ సలహాలు ఇవ్వడంకోసం ప్రజలకు అందుబాటులో ఉంటుంది. సందర్శకులని, బస్ స్టేషన్‌లోని వివిధ అంశాల మీద తమ నివేదికలు సమర్పించమని కోరడం జరిగింది. స్టేషన్స్‌లో వున్న 'ఎఎమ్‌సి' అధికారులు వాళ్ళు ముందుగా అందించిన సమాచారాలనీ, సలహాలనీ ప్రత్యక్షంగానైనా, సూటిగానైనా కాని. స్టేషన్స్‌లో వుంచిన రిజిస్టర్స్‌ద్వారా కాని నమోదు చేసుకోవడం జరిగింది. ఈ సాధన (ఎక్సర్‌సైజ్) ద్వారా, ఎన్నో

లోపాలనీ, అవకతవకలనీ సరిదిద్దడంకూడా జరిగింది. ఉదాహరణకి, బస్ స్టేషన్స్ లోని తగరపు (టిన్) పైకప్పులు, అహమ్మదాబాద్ లోని మండు వేసవిలో, భరించలేనంతగా, వేడెక్కి పోయేవి. ముందుగా తెలిసిన ఈ సమాచారం ఆధారంగా, వాటిని కాంక్రీట్ పైకప్పులతో భర్తీ చేశారు. అదే విధంగా, వేసవిలో వేడిగా, శీతాకాలంలో చల్లగా వుండే స్టీల్ సీట్లని, స్థానిక వాతావరణ పరిస్థితులకి సరిపడే చెక్కతో తయారుచేసిన కుర్చీలతో భర్తీ చేయడం జరిగింది.

అదే విధంగా, 2010 జూన్ నెలనాటికల్లా తొలి విస్తరణ (స్ట్రెచ్) సిద్ధమైన తరుణంలో మూడు నెలల పాటు తమ సేవలని ఎటువంటి ఛార్జీలూ వసూలు చెయ్యకుండా, వుచితంగా అందించాలని 'ఎఎమ్‌సి' నిర్ణయించింది. ఈ దశలో, 1.5 లక్షలకి మించిన ప్రజలు 'ఎబిఆర్‌టిఎస్'లో ప్రయాణించారు. పారిశ్రామికవేత్తల, పాత్రికేయుల, విద్యార్థుల, విద్యావేత్తల, వైద్యుల, రాజకీయవేత్తల, మతాధిపతుల, వరిష్ఠ పౌరుల, ప్రభుత్వాధికారుల, ప్రముఖ పౌరుల. పార్లమెంట్ సభ్యుల, రాష్ట్ర శాసన సభా సభ్యుల ప్రత్యేక బృందాలకి కూడా, ప్రత్యేకమైన చిన్ని ప్రయాణాలు(ట్రిప్స్), 'ఎఎమ్‌సి' నిర్వహించింది. 'ఎఎమ్‌సి' ఈ కాల వ్యవధిని, ఈ వినూత్న వ్యవస్థ ప్రయోజనాలని ప్రదర్శించి, ఈ సేవలోని నాణ్యతని మెరుగుపరిచే విధంగా, వినియోగదారులని, కలుపుకు పోవడానికి వుపయోగించుకుంది. ఈ దశలో 'ఎఎమ్‌సి', డ్రైవింగ్‌లో సురక్షితంగా బస్ నిలపడంలోనూ బస్ లోపల ఏర్పాటు చేసిన జి.పి.ఎస్. కన్‌సోల్స్‌ని వుపయోగించడం, తదితర కార్యకలాపాల వ్యవస్థలని వినియోగించడంలో డ్రైవర్ల సాంకేతిక సామర్థ్యాలని అంచనా వేసింది. ఈ పైలట్ వాహనాలు, 'ఎబిఆర్‌టిఎస్'ని ఢిల్లీ నమూనాతో బేరీజు వేసి, వైఫల్యాన్ని ఊహించి చెప్పే ఎంతోమందివిమర్శకులకి సరైన అవగాహన కల్పించి వాళ్ళు మౌనం వహించేలా చేయడానికి దోహదం చేశాయి.

**అభిప్రాయ సేకరణ అవలోకనాలు (సర్వేలు):**

'ఎఎమ్‌సి' మొట్టమొదట పైలట్ రన్‌ద్వారా ప్రతిరోజూ ప్రయాణించే ప్రయాణీకుల సంఖ్య, ఒత్తిడిగా వుండే విస్తారమైన దారులు, అత్యధికంగా రద్దీ వుండే గంటలు, అత్యధికంగా ప్రయాణీకులు ఎక్కి దిగే చోట్లు, సమయం వారీగా ప్రయాణీకుల వివరాలూ, సాధారణంగా సేవలలో జరిగే లోటుపాట్ల వంటి విషయాల మీద అభిప్రాయ సేకరణ (ఒపీనియన్ సర్వే) జరిపింది. సేవలు మెగుగు పరచడానికి, పురపాలక సంఘ కమిషనర్ ముందుగా సేకరించిన ఈ సమాచారం (ఫీడ్ బ్యాక్) వినియోగించుకున్నారు. ముందుగా సమాచార సేకరణ ప్రాధాన్యతనీ ప్రయోజనానీ ్తెలుసుకోవడం వల్ల, 'ఎబిఆర్‌టిఎస్' పూర్తిగా కార్యకలాపాలు నిర్వహించే సమయంలో కూడా, 'ఎఎమ్‌సి' ఈ సమాచార సేకరణలని తమ సేవలలో అంతర్భాగంగా పొందుపరిచింది. వాటిని మరింత విస్తృతం చేసి, ప్రయాణీకుల వివరాలు (ప్రొఫైల్స్), చేరుకునే వివరాలూ,, బయలుదేరే విధానాలూ, యితర రవాణా సౌకర్యాల నుంచి వాళ్ళు మారే తీరు తెన్నులూ, నెలవారీ ప్రమాదాల సంఖ్య, బస్సులు యాంత్రిక కారణాల వల్ల దారిలో నిలిచిపోవడం (బ్రేక్‌డౌన్స్) వంటి వాటి మీద కూడా సమాచార సేకరణకి పూనుకుంది. 'ఎఎమ్‌సి', ఒక టోల్ ఫ్రీ సంఖ్య ద్వారా, ఫిర్యాదులు కూడా స్వీకరిస్తోంది. ఈ సర్వేలు, బస్సులు ఎక్కే వాళ్ళ సంఖ్య, ఆదాయ సేకరణ, డ్రైవింగ్, బస్ స్టేషన్స్‌లో బస్సులు ఆగివుండడం, బస్సుల, స్టేషన్స్ శుభ్రత, బస్సులలోనూ, బస్ స్టేషన్స్ లోనూ ప్రజా సమాచార వ్యవస్థ పని చేసే తీరు తెన్నులూ, డ్రైవర్ల, టికెటింగ్ సిబ్బంది ప్రవర్తన, వాళ్ళు యూనిఫార్మ్‌లో వున్నారా లేదా అనే అంశం, అతివేగంగా, నిర్లక్ష్యంగా బస్సులు నడుపుతున్న సంఘటనలు ఉన్నాయా లేదా అనే విషయం, ప్రజలు బస్సులు ఎలా చేరుకుంటారు అనే విషయం గురించిన సమాచారంరాబట్టింది. అలాగే వాళ్ళ ప్రయాణ పద్ధతులు, 'బిఆర్‌టిఎస్' బస్సులలో ఎక్కడానికి స్టేషన్స్ చేరుకోవడానికి వాళ్ళు ఎంచుకునే రవాణా విధానం, చివరికి బస్సు దిగిన తరువాత గమ్యం చేరుకునే విధానం వంటి వివరాలుకూడా సేకరిస్తాయి. ఈ సమాచారం 'ఎఎమ్‌సి'కి వినియోగదారుల రవాణా అవసరాలనీ, ప్రాధాన్యతలనీ అవగాహన చేసుకోవడానికి దోహదం చేసింది.

**ముగింపు**

మనకి విస్తృతంగా ఆమోదయోగ్యమైన, సమగ్రమైన భాగస్వామ్య నిర్ణయాల పరిపాలన అవసరం ఎంతైనా వుందని తెలిసినా భారత దేశంలోని ఎన్నెన్నో 'యుఎల్‌బి'లు ఇప్పటికీ వాటిని సిద్ధాంతాల రూపకల్పనలో సమగ్రమైన భాగంగా అవలంబించలేదు. అహమ్మదాబాద్‌కి చెందిన 'బిఆర్‌టిఎస్' విషయంలో సేవలని అందించడాన్నీ వినియోగదారులనీ, తదితర వాటాదారులనీ , సేవలని మెరుగు పరచే వివిధ స్థాయిలలో క్రియాశీలకంగా వినియోగించుకో వచ్చుననే విషయం వాస్తవికంగా నిరూపించింది. నగర స్థానిక సంస్థల వివిధ సంస్థాగత లోపాలని సేవల వినియోగదారుల విశేష భాగస్వామ్యంతో సమర్థవంతంగా పరిష్కరించవచ్చునని, 'ఎఎమ్‌సి' వాస్తవరూపంలో ప్రదర్శించింది. ప్రభుత్వాలలోని సంప్రదాయికమైన వ్యవస్థలూ, యంత్రాంగాలూ, తగినంతగా ఒడంబడికలని ప్రోత్సహించడానికి అనువుగా లేకపోయినా, ప్రజా సేవలని అందించడంలో, అర్థవంతంగా పౌరులు పాలుపంచుకునేలా చేయడం, వినూత్నమైన, నిర్దిష్టమైన విధానాలు రూపొందించ వలసిన బాధ్యత రాష్ట్ర సంస్థలదే. అంతేకాక, ఆయా పథకాలలో పాలుపంచుకునేలా, స్థానిక సంస్థలు పౌరులలో కలుగజేసిన సౌహార్దత ఫలితంగా, తదితర రాష్ట్ర పథకాలమీద కూడా వాళ్ళలో అచంచలమైన విశ్వాసం, సౌహార్దత కలుగచేయడానికి దోహదం చేయవచ్చు. అలాంటి భాగస్వామ్యాలలో సానుకూలమైన అనుభవం, తదితర పథకాలలో కూడా వినియోగదారులతో, పౌరులతో పాలుపంచుకోవడానికి స్థానిక సంస్థలని ప్రోత్సహించడంతో, అవి ఇనుమడించిన పౌరుల సమన్వయతతో మరింతగా ప్రయోజనకరం కావచ్చు. ■

# గృహ నిర్మాణంలో వస్తున్న మార్పుల నేపథ్యంలో : రాజీవ్ ఆవాస్ యోజన నుంచి నేర్చుకుంటున్న పాఠాలు!

కేంద్రంలో నూతన ప్రభుత్వం అధికారం చేపడుతున్న వేళ, గత ప్రభుత్వ విధానాలు అనిశ్చితిలో పడినప్పుడు వాటిలో ఏవి కొనసాగుతాయి, ఏవి ఆగిపోతాయన్నది ఆసక్తికరంగా మారింది. ఈ మారుతున్న క్షణాల్లో రాజీవ్ ఆవాస్ యోజన వంటి ఒక విధానాన్ని మదింపు చేయడమే ఈ వ్యాసం ముఖ్యోద్దేశ్యం. ఇందులో, నేనడుగుతున్నది... '2020 నాటికి అందరికీ గృహాలు' అన్న నూతన ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడానికి రాజీవ్ ఆవాస్ యోజన నేర్పుతున్న పాఠాలేంటి అని.

మన నగరాల్లో గృహాలను అందరికీ అందుబాటులోకి తీసుకొని వచ్చే గత ప్రభుత్వ విధానమే జేఎన్ఎన్‌యూఆర్ఎమ్, దీనికి అనుబంధంగా 'పట్టణ పేదలకు ప్రాథమిక సేవలు' (బీఎస్‌యూపీ)తో పాటు రాజీవ్ ఆవాస్ యోజన కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ పేదరిక నిర్మూలన మంత్రిత్వశాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. వీటిల్లో ప్రముఖమైంది రాజీవ్ ఆవాస్ యోజన! మురికి వాడలు లేని నగరాల ఆకాంక్షలకు అత్యంత దగ్గరగా, తలదాచుకోవడం ఒక హక్కుగా ఆచరణాత్మక నిర్వచనాన్ని రాజీవ్ ఆవాస్ యోజన ఇచ్చింది. ఇందులో గుర్తించిన మురికివాడలు, గుర్తించని మురికి వాడలను, అందులో నివసించే ప్రజలతో సహా రాజీవ్ ఆవాస్ యోజనలో చేర్చడం జరిగింది. అయితే చివరికి, అల్ప ఆదాయ వర్గాలకు గృహాలను నిర్మించి ఇవ్వడం, వాటిని వారికి అందచేయడంలో వైఫల్యాన్ని కూడా గత ప్రభుత్వమే గుర్తించింది.

అల్ప ఆదాయ వర్గాలైనా, కాకపోయినా నగరాలకు వలస రావడానికి, పని చేసుకోవడానికి, జీవించడానికి ప్రతి ఒక్కరికీ హక్కు ఉంది. ప్రతి ప్రభుత్వం కూడా దీన్ని ఒక హక్కుగా కాకుండా నగరాల్లో ప్రతి ఒక్కరు హుందాగా జీవించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కల్పించాల్సి ఉంటుంది.



పేదరిక నిర్మూలన అన్నది ఒక నినాదంగా కాకుండా దాని కోసం ప్రభుత్వాలు వెచ్చించే వ్యయం.. మన నగారాల మొత్తం ఆర్థిక, సామాజిక స్థితిని మెరుగు పర్చడానికి, దీని కోసం సమీకృత, సమాన అభివృద్ధి పునాదిని ఏర్పరుస్తూ ఒక తరం ప్రజలు దారిద్ర్యం నుంచి బయటపడటానికి ఉపయోగపడుతుందని భావించాలి.

ఈ లక్ష్యాన్ని సాధించడానికి రాజీవ్ ఆవాస్ యోజన చేసిన కృషి ఏంటి? జన సమూహాల లోతైన ప్రాతినిధ్యంతో పునరావాసం కాకుండా, యథాతథస్థితిని మెరుగు పర్చడంపై దృష్టి కేంద్రీకరిస్తూ, ఆస్తిహక్కు ఒప్పందాల అవసరాలను నెరవేర్చడానికి కావాల్సిన సమాచారాన్ని సేకరించడం, సాంకేతిక పటాన్ని రూపొందించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వాలు, నగరాల పరిమాణాన్ని బట్టి ప్రాజెక్టు వ్యయంలో 50 నుంచి 80 శాతాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చగా మిగిలిన వ్యయాన్ని పట్టణ స్థానిక సంస్థలు, ఆవాసితులు సమకూర్చుకున్నారు. ఇందులో ప్రతి ఒక్కదానికి విడిగా మదింపు

**డా. గౌతమ్ భన్,** అధ్యాపకుడు, ఐఐహెచ్ఎస్. e-mail : gbhan@berkeley.edu

చేయాల్సిన అవసరం ఉంది. ఉన్న పరిమితుల్లో వీలైనంత క్లుప్తంగా ఈ వ్యాసంలో రాజీవ్ ఆవాస్ యోజన యొక్క మూడు కీలక అంశాలపై చర్చించడానికి పరిమితం అవుతాను. అందులో ఒకటి (ఎ) 'ఆస్థి హక్కు'కు రూపం ఇవ్వడం, (బి) ఒక మెట్టు పైకి తీసుకెళ్లడం కన్నా పునరావాసం, పునర్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం, (సి) అర్థ రహితంగా ప్రజా సమూహాల ప్రాతినిథ్యం.

**'ఆస్తిహక్కు' అంటే ఏంటి?**

ఏ అందుబాటులో ఉన్న గృహ నిర్మాణ పథకాలకైనా కీలక మైనది. ఆస్తిహక్కు ఇక్కడ 'ఆస్తిహక్కు" అంటే ఏంటనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. అది యాజమాన్య హక్కా? కొని విక్రయించే హక్కా? వినియోగ హక్కా? లేదంటే ఇల్లు ఖాళీ చేయాల్సిన అవసరం లేని హక్కా? ఇది వ్యక్తిగతమైన హక్కుగా ఉంటుందా? మతపరమైనదని లేదా సమష్టిపరమైందా? కిరాయిదారు భద్రతకు సంబంధించినంత వరకు 'ఆస్తిహక్కు" (ఇవి చాలా రకాలుగా అల్ప ఆదాయ వర్గాలకు యాజమాన్య హక్కును సంప్రాప్తించేవి) ఆచరణ సాధ్యమేనా?

వ్యక్తిగత ఇంటి హక్కు కిరాయిదారుకి భద్రత కల్పిస్తుంది. అయితే ఇక్కడ ముఖ్యమైంది, అనేక హక్కుల్లో ఇది ఒకటి మాత్రమే అని! ఏ గృహ నిర్మాణ పథకానికైనా ముఖ్యమైంది మురికివాడల్లో జీవించేవారి అభివృద్ధి, వారికి సాధికారత ఇవ్వడం అనుకుంటే, ఇంటిపై వ్యక్తిగత హక్కు... కిరాయిదారుకు భద్రత కల్పించడానికి కీలకమైంది కాదని స్పష్టంగా అర్థం అవుతుంది. ఈ దిశలో అనేకానేక అంతర్జాతీయ అనుభవాల్లో ముంబై మురికివాడల పునరావాస పథకం కీలకమైంది. ఈ పథకాల ద్వారా ఇంటి హక్కు పొందిన పేదలు కాలక్రమంలో వాటిని విధాయకమైన భూమి కొరత కారణంగా మరో ప్రాంతానికి వెళ్లాల్సి వచ్చింది. మురిక వాడల పునరావాస పథకం కింద దాదాపు ఒక లక్ష గృహాలను నిర్మించినా, నగరానికి వలస వచ్చే వారి శాతం గణనీయంగా తగ్గిపోయినా గత దశాబ్దిలో ముంబై మురికివాడల జనాభాలో మార్పు రాలేదు.

ఎందుకిలా జరిగింది? సొంత హక్కుతో నూతన గృహాలను నిర్మించినప్పుడు, విపరీతమైన పోటీ ఉన్న రియల్ ఎస్టేట్ మార్కెట్‌లోకి ప్రవేశించినట్టైంది. పెరిగిన కిరాయి, స్థలాల ధరల కారణంగా కొత్తగా నివాసయోగ్యమైన భూమిని రియల్ ఎస్టేట్ మార్కెట్ ఖచ్చితంగా ప్రభావితం చేస్తుంది. దీనికి బుల్ డోజర్లు అవసరమే లేదు. సొంత ఇంటి దారులైన పేదలు మార్కెట్ రేటుకు అనుగుణంగా విక్రయించుకొనే హక్కు కలిగి ఉండడం చెడ్డ విషయమూ కాదు. ఇక అనేక వక్రీకరణలు పొందిన స్థల మార్కెట్ నేపథ్యంలో చట్టపరంగా సొంత ఇంటి కలను నెరవేర్చుకోవడం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారడంతో మరోచోట సొంత ఇంటిని సమకూర్చుకోవడం కనాకష్టంగా మారుతుంది. దీంతో, ఒకసారి ఇంటిని విక్రయిస్తే వారు చట్ట వ్యతిరేకమైన గృహ మార్కెట్‌ను ఆశ్రయించాల్సి వస్తుంది. ఈ పథకం లేదా సమీకృత గృహ నిర్మాణాల దీని ఫలితంగా సరికొత్త గృహ వ్యవస్థను తయారు చేస్తాయి, సహజంగానే వీటిలో తిరిగి అల్పాదాయ వర్గాలకు చోటు ఉండదు.

ఇందులో చేయడానికి ఏముంది? ఒకలా ఆలోచిస్తే 'ఆస్తిహక్కుల"పై మనం విశాల దృక్పథంతో ఆలోచించాల్సి ఉంటుంది. కిరాయిదారు భద్రతపై మనం దృష్టి సారిస్తే, దాన్ని సాధించడానికి వ్యక్తిగత ఆస్థి హక్కు కల్పించడం అన్నది ఎంత ఉపయోగకరంగా కనిపించినా కేవలం అది ఒక మార్గంగానే ఉంటుంది. అయితే ఇతర మార్గాలేంటి? ఇంటి హక్కు కల్పించడంలో అనేక మార్గాలున్నాయి. వ్యక్తిగత హక్కు కల్పిస్తూనే నిర్ణీత కాలంలోగా విక్రయించడాన్ని నియంత్రించడం లేదంటే అంతే తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలకు మాత్రమే అమ్మడం వంటి షరతులు పెట్టడం. ఇలాంటి నిబంధనలను జోడించడం ద్వారా ఆల్పాదాయ వర్గాలకు అందుబాటు ధరల్లో సొంత ఇంటి కలను సజీవంగా ఉంచవచ్చు. ఒక్కరే అల్పాదాయ వర్గాలకు కేటాయించిన గృహాలను కొనుగోలు చేయడంపై నిషేధం విధించడంతో పాటు వాటన్నింటిని కలిపి ధనిక వినియోగదారుల కోసం ఆధునీకరించడంపై ఆంక్షలు విధించాలి. ఇవే కాకుండా ఆస్థి హక్కులను ఉమ్మడిగా సామూహిక పరం చేయడం లేదా కుల కట్టుబాట్ల కిందకు తీసుకొని రావడం, దీర్ఘ కాలిక రుణాలు ఇవ్వడం ద్వారా వాటిని అభివృద్ధి చేసిన వారి ఒత్తిడి తగ్గడంతో వ్యక్తిగత కుటుంబాలు విక్రయాలకు పాల్పడకుండా నిరోధించవచ్చు. సమష్టి యాజమాన్య హక్కు కూడా వ్యక్తిగత గృహాలను సముదాయాలుగా మార్చడానికి, విడిగా విక్రయించడానికి అడ్డు కట్ట వేస్తుంది. వెనిజులాలోని 'ఫెవెలా బారియో' పథకం ఈ దిశగా సత్ఫలితాలు సాధించింది. అక్కడ సామూహిక యాజమాన్య హక్కును కల్పించడంతో పేదలు నిర్వాసితులు కాకుండా కాపాడడం జరిగింది. అదే థాయ్‌లాండ్‌లోని 'బాన్ మాన్‌కాంగ్' పథకం కూడా ఇదే ఫలితాన్ని సాధించింది. ఈ రెండు దేశాల్లో ఇల్లు లేని పేదలకు భారీ యెత్తున గృహ వసతి కల్పించడానికి చర్యలు తీసుకోవడంలో ఆయా దేశాల్లో అత్యధికులు సొంత ఇంటి వారయ్యారు.

ఇక్కడ ఉన్న ఒక చిన్నపాటి ఉద్రిక్తతను మనం గుర్తించాల్సి ఉంటుంది. యాజమాన్య హక్కుపై నియంత్రణ లేదా మార్పిడి వంటివి మార్కెట్‌కి కృత్రిమమైన పరిమితులను విధించడం ద్వారా వాటి నిజ రూపం చిన్నాభిన్నం అవుతుందన్నది. మధ్యతరగతి వర్గాలకు వారి ఆస్తుల క్రయ విక్రయాలపై లేని పరిమితులతో పోలిస్తే ఇలాంటి షరతులు ఉన్న ఇంటి యాజమాన్య హక్కు అల్పాదాయ వర్గాలను రెండో తరగతి పౌరులుగా భావించే ప్రమాదం ఉంది. ఇక్కడ నా ఏకైక ఉద్దేశ్యం ఏమిటంటే రూపు రేఖలు లేని గృహ నిర్మాణ మార్కెట్‌లో అల్పాదాయ వర్గాలు చిక్కుకొని పోకుండా ఉండడానికి మురికి వాడలను

గుర్తిస్తూ, రక్షించడమే అని అర్థం చేసుకోవాలి. దీనికి మధ్యే మార్గాలు కూడా ఉన్నాయి. ముంబై మహానగరం ఎంచుకున్న విధంగా సహకార గృహ విధానం చెబుతున్నది, వేసిన మార్కెట్ బాట ప్రకారం ఒకే ఆదాయ వర్గాలకు ఈ గృహ సముదాయాలను పరిమితం చేయడానికి మార్పిడికి కొన్ని షరతులు విధించడంతో సత్ఫలితాలు వచ్చాయి అని!

చివరగా, మార్కెట్ నిబంధనలకు లోబడి చట్టబద్ధమైన గృహ నిర్మాణంలో కీలక అంశమైన కిరాయి గురించి తక్కువగా పరిశోధన జరిగింది. అందరికీ అందుబాటు గృహ కల్పనలో కిరాయి గృహాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్‌హెచ్‌యూపీఏ కమిటీ (భారత ప్రభుత్వం, 2013) సైతం గుర్తించింది.

అల్పాదాయ వర్గాలకు ఉపాధి, ఉద్యోగం, రవాణాకు సమీపంగా గృహ నిర్మాణాలు చేయడానికి అనుగుణమైన యంత్రాంగం లోపించడంతో విధానపరమైన వైఫల్యం సంభవించింది. మురికి వాడలను మెరుగు పర్చడానికి ప్రాధాన్యత ఇచ్చినా... నోడల్ ఏజెన్సీలు వాటిని తరలించడానికే ఎందుకు ఉత్సాహం చూపించాయో సరైన కారణాలను అవి వెల్లడించలేకపోయాయి. ఈ పథకాల్లోని ఈ అతి ప్రధానమైన విధానపరమైన లోపాన్ని భవిష్యత్ ప్రాజెక్టుల్లో తలెత్తకుండా చూసుకోవాల్సి ఉంది.

ప్రస్తుత విధానపరమైన చట్రంలో ఉన్న రెండు కీలకమైన లోపాలను అధిగమించడానికి ఏ పరిష్కారమైతే అభివృద్ధి పథాన్ని నిర్దేశిస్తుందో దాన్ని అత్యంత పారదర్శకంగా రూపొందించాల్సి ఉంటుంది. నివాసయోగ్యమైన ఆవాసాలు, నివాస యోగ్యం కాని ఆవాసాలనే కేటగిరి కిందకి మొదటి లోపం వస్తుంది. ఉన్న ప్రాంతాన్నే అభివృద్ధి చేసి నివాస యోగ్యంగా మార్చడాన్ని ఎక్కువ మంది వ్యతిరేకిస్తూ పునరావాసం వైపు మొగ్గు చూపుతుంటారు. అయితే కొన్ని ప్రాంతాలు ఏ మాత్రమూ నివాస యోగ్యంగా మార్పు చేయడం సాధ్యం కాదనేది స్పష్టం. ఖరీదైన నగరంలోని కీలక ప్రాంతాల్లో ఉన్న మురికి వాడలను ఎక్కువమందికి నివాసయోగ్యంగా మార్చడం వ్యయం దృష్ట్యా కూడా సాధ్యం కాదు.

కిరాయిదారు భద్రతకి సంబంధించి ఉన్న ప్రాంతాన్నే అభివృద్ధి చేయడానికి వీలయ్యే విధానాలు, నిబంధనలు, చట్టాలు, ప్రణాళికల్లో మౌలిక మార్పులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే గృహ కల్పనలో నిమగ్నమైన నోడల్ ఏజెన్సీలకు తగు అధికారాలు లేని కారణంతో వివిధ వ్యవస్థల మధ్య అనుసంధానం చేయజాలవు. ఈ అంశం అనేక గృహ నిర్మాణ పథకాల్లో అతి కీలకమైనది. ఎన్నో పథకాలు కేవలం ఇళ్లు కట్టివ్వడంతో సరిపెట్టుకొని దానితో అనుసంధానమైన చట్టపరమైన, ఆర్థికపరమైన, సాంఘిక అంశాలను విస్మరిస్తున్నాయి.

చివరగా, ఎక్కడైతే సాధ్యం అవుతుందో, అక్కడ యథాతథ స్థితిలో పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వడానికి పునరంకితం కావాలి. అందులోనూ చిన్న, మధ్య తరగతి పట్టణాల్లో మరీ ముఖ్యంగా! రాజీవ్ ఆవాస్ యోజన వైఫల్యాల్లో అతి కీలకమైంది ఏంటంటే... మెట్రో నగరాల్లో దాని అనుభవాలను ఇతర ప్రాంతాలకు కూడా వర్తింప చేయడమే! ఇక్కడ సంక్లిష్టమైన, విపరీతంగా డిమాండ్ ఉన్న భూ విలువలతో, రియల్ ఎస్టేట్ మార్కెట్ల కారణంగా విధాన అమలు సంక్లిష్టంగా మారుతుంది. అదే చిన్న, మధ్య తరహా పట్టణాల్లో ఉన్న ప్రాంతాల్లోనే అభివృద్ధి చేయడం, నిర్మాణ రూపాల్లో ప్రయోగాలు చేయడం, వీలైతే రవాణా సదుపాయం ఉండే విధంగా పునరావాసం కల్పించడం వంటివి సాధ్యం అవుతాయి. ఇలా సాధ్యం అయిన ఒక చిన్న ఉదాహరణను పరిశీలిద్దాం. కర్నాటకలోని గుల్బర్గాలోని రాజీవ్ ఆవాస్ యోజన మరియు బీఎస్‌యూపీ కింద 37 మురికివాడలను గుర్తించడం జరిగింది. వీటిలో పదకొండింటిని పునరుద్ధరించడం, మరో 19ని పునర్ అభివృద్ధి చేయడం చేయగా కేవలం ఏడింటిని మాత్రమే పునరావాసం కిందకి తరలించారు. మహానగరాల్లోని అనేక సంక్లిష్టతల అనుభవాలను వివిధ నేపథ్యాలున్న చిన్న, మధ్య తరహా పట్టణాలకు అనువర్తింప చేయడం అనేక కారణాల చేత తప్పువుతుంది. ఇహ కొత్త గృహ నిర్మాణ విధానం చిన్న, మధ్య తరహా పట్టణ కేంద్రాలలోని భూ లభ్యత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని స్వేచ్ఛాపూరిత, మధ్యంతర ప్రణాళికను సిద్ధం చేస్తుందా? వేచి చూద్దాం.

గృహనిర్మాణ విధానాన్ని అమలు చేయడంలో కమ్యూనిటీలు పరిమితమైన పాత్రనే పోషిస్తున్నాయి. గృహ నిర్మాణ విధానంలో ఇంటి కొరతకు పరిష్కారం కనుగొనడంలో కమ్యునిటీల పాత్ర ప్రాధాన్యత పెరుగుతూ ఉన్నది.

ఇలాగ కమ్యూనిటీ నేతృత్వం వహించే ప్రాజక్టు నివేదికలకు అనుమతి ఇవ్వడం ప్రధానం. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి రాజీవ్ ఆవాస్ యోజన వంటి గృహ నిర్మాణ విధానాల్లో మార్పులు, చేర్పులు జరిగినా కమ్యూనిటీల నేతృత్వం ఉన్న ఈ సవివర ప్రాజెక్టు నివేదికలు గృహ నిర్మాణ విధానాలను అమలు చేయడానికి, నిర్వహించడానికి చాలా కాలం పాటు ఛలామణిలో ఉంటాయి. రెండు కారణాల చేత ఈ ప్రాజెక్టు నివేదికలు కమ్యూనిటీ ఆధారిత అభివృద్ధికి అనుకూలంగా ఉంటాయి. మొదటిది, వేగవంతమైన కమ్యూనిటీ అభివృద్ధికి సవివర ప్రాజెక్టులు సరిగ్గా సరిపోతాయి. రెండోది, పునరావాసానికి సంబంధించిన అంశాల్లో అనుసరించాల్సిన దృక్పథాన్ని నిర్ణయించేదిగా ఉంటూ ఇది అభివృద్ధి చేయాల్సిన అంశాల్లో నిర్ణయాత్మ పాత్ర పోషిస్తున్నది.

ప్రాజెక్టు నివేదికల్లో ఉన్న సాంకేతికపరమైన సంక్లిష్టతలకు సంబంధించి ప్రభుత్వ అధికారులు, కన్సల్టెంట్స్, ఇతరులు

*తరువాయి 48వ పేజీలో...*

# నూతన పంథాలో హైదరాబాద్ పోలీస్ వ్యవస్థ

**భా**గ్యనగరం భిన్న సంస్కృతుల, సంప్రదాయాల సమాహారం. దేశ, విదేశ పౌరులకు ఆశ్రయమిస్తున్నది ఈ మహానగరం' నిజాం నవాబ్ హయాంలో ప్రగతి పథంలో మొదలై నేడు అంతర్జాతీయంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం. ప్రపంచంలోని 30 అగ్రశ్రేణి నగరాల్లో చోటు సంపాదించుకున్నది. దేశంలోని ఏడు మహానగరాల్లో హైదరాబాద్‌ది ప్రత్యేక ప్రస్థానం. నేడు హైదరాబాద్ రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధాని' ఇవి నాణేనికి ఒక వైపు మాత్రమే. మరోవైపు చూస్తే దొంగతనాలు, దోపిడీలు, హత్యలు, హత్యాచారాలు, సైబర్ నేరాలతో భయం గుప్పెట్లో నిద్రిస్తున్నది నగరం.

నగరంలోని ప్రజాభద్రత, సమ్మిళిత ప్రగతిని నూతన రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన ప్రభుత్వం తీసుకున్న అత్యంత ప్రధానమైన నిర్ణయం. హైదరాబాద్‌ను లండన్,న్యూయార్క్ స్థాయి మహానగరాల సరసన చేర్చటం ముఖ్య ఉద్దేశ్యం. దీనికి గాను భద్రతకు భరోసా కల్పిస్తూ ప్రపంచ వాణిజ్య, పర్యాటక నగరంగా తీర్చిదిద్దటానికి ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ఇందుకు గానూ, హైదరాబాద్ పోలీస్ వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టింది. అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాలు అనుసరిస్తున్న భద్రత విధానాలను కొన్నింటిని ఇక్కడ అమలుపరచాలని నిర్ణయించింది. హైదరాబాద్‌ను సురక్షిత, సున్నిత (Smart & Safe City) నగరంగా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్న ప్రభుత్వ యంత్రాగానికి రహస్య కెమెరాలు (సిసి కెమెరాలు) ఆధునిక హంగులున్న వాహన శ్రేణిని ఆయువు పట్టుగా మారాయి. దీనికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుమారుగా రూ. 310 కోట్ల మంజూరు చేసింది.

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ళ సంఘటన 21ఫిబ్రవరి, 2012న జరిగింది. ఈ దుర్ఘటనలో 18 మంది అమాయక ప్రజలు బలైపోయారు. ఇది భద్రత డొల్లతనాన్ని ఎత్తి చూపింది. దాంతో ఆనాటి (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో 2 వేల నిఘా (రహస్య) కెమెరాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. అందుకు గాను 50–70 కోట్ల రూపాయలు అవసరమని పోలీసు అధికారులు అంచనా వేశారు. కాని నిధుల కొరత కారణంగా నాటి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని పక్కనపెట్టింది.

హైదరాబాద్ మహానగర జనాభా సుమారుగా 90 లక్షలు. జంటనగరాల భద్రతకు గానూ 21 వేల మంది పోలీసులు, అధికారులు పనిచేస్తుంటే అందులో 30శాతం వరకు బందోబస్తులు, వి.ఐ.పి.ల భద్రతలోనే ఉన్నారు. దాంతో పాటుగా నగరంలో రోజురోజుకు గొలుసు చోరీలు, హత్యలు, హత్యాచారాలు, అపహరణలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు నిరంతరంగా జరుగుతున్నాయి. దేశంలో ఢిల్లీ ముంబాయి తరువాత హైదరాబాద్‌లో నేరాల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు NCRB 2013 (National Crime Recrods Bureau-2013) గావించిన విశ్లేషణ ఆందోళన కల్గిస్తున్న అంశం.

జూన్ 2న ప్రమాణ స్వీకార ప్రసంగంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హైదరాబాద్ తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు కృషి చేస్తానన్నారు. ఇందుకై పోలీస్

**ఎ. కుమార స్వామి**

రిసెర్చ్ స్కాలర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఉస్మానియా యూనివర్సిటి, హైదరాబాద్. సెల్ : 9000618068

శాఖను సంస్కరించాలని పేర్కొన్నారు. ఈ నిర్ణయం పట్ల ప్రజల నుండి హర్షం వ్యక్తమవుతోంది. దాంతో నగరం జంట పోలీస్ కమిషనరేట్‌లో 'గ్రేటర్ పోలీసింగ్'నయా పోలీసింగ్' తెరమీదకొచ్చింది.

**రహస్య కెమెరాలు – విదేశీ అనుభవాలు**

ప్రపంచ దేశాలన్నిట్లోకి బ్రిటన్‌లో ఎక్కువ రహస్య కెమెరాలతో నిఘా వ్యవస్థ ఉందని చెబుతారు. ఇక్కడ 1970 సం.లో రహస్య కెమెరాలు అమర్చటం మొదలైంది. బ్రిటన్ రాజధాని లండన్ మహానగరంలో 10.4 లక్షల నిఘా కెమెరాలున్నట్లు అంచనా. న్యూయార్క్‌లలో 91 వేలు, మాస్కోలో 82 వేలు, టోక్యోలో 90 వేల, బీజింగ్‌లో 4.7 లక్షల నిఘా కెమెరాలున్నాయి.

లండన్ మహానగరంలో ఇంటి నుంచి బయటకు వెళ్ళిన వ్యక్తి (పౌరుడు) తిరిగి సాయంత్రం ఇంటికి చేరుకునే సరికి కనీసం 250 సార్లు నిఘా కెమెరాల్లో నిక్షిప్తమవుతారు.

ఇంగ్లాండ్ 'మిడిల్ బ్రో' అనే పట్టణంలో 2006 సం. నుండి కొత్త పద్ధతి మొదలైంది. రహస్య కెమెరాలకు స్పీకర్లు అనుసంధానించి రోడ్లు మీద గొడవవుతుంటే లేదా వాహనాన్ని ఎవరైనా రోడ్లపై ఆపి ఉంచిన దృశ్యాలను ఆ కెమెరాలు కంట్రోల్ రూం నుండి వారిని మందలించడమే లేదా ఆదేశించడమో చేయవచ్చు.

**ప్రజాభద్రత చట్టం – 2013**

దేశంలోనే సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ళ నేపథ్యంలో ప్రజా రక్షణ కోసం నాటిప్రభుత్వం "ప్రజా భద్రత చట్టం –2013" ను రూపొందించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టానికి తోడుగా Smart & Safe City Projectతో నేర నియంత్రణకు నడుంబిగించింది. ఇందుకు గాను ఐదు వేల రహస్య కెమెరాలను నిర్దేశిత ప్రాంతాలలో అమర్చాలని నిర్ణయించారు. మరియు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతో పాటుగా వాణిజ్య, వ్యాపార సముదాయాలు, సినిమా థియేటర్లు, ప్రార్థన మందిరాల్లో, విద్యా సంస్థలు, అన్ని బస్సు రైల్వే స్టేషన్స్‌లో రహస్య కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని హైదరాబాద్, సైబరాబాద్‌లో పోలీసులు వారి పరిధిలోని ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేశారు.

100 మంది కంటే ఎక్కువ మంది కలిసే ఏ చోటనైనా ఎస్టాబ్లిష్‌మెంట్‌గా పరిగణించి, ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలలో రహస్య కెమెరాలను అమర్చాలి. ఇవి 50 గజాల దూరం గల దృశ్యాలను స్పష్టంగా చిత్రీకరించేలా ఉండాలి. 30 రోజుల వీడియోలను భద్రపరిచే సామర్థ్యాన్ని కల్గి ఉండాలి. ఇవి 24×7 పని చేయాలి.

ప్రస్తుతం వాటిపై అవగాహన కల్పించేందుకు పోలీసులు సమావేశాలు నిర్వహిస్తున్నారు. నిర్ణీత గడువులోగా సి.సి. టి.వి.లు లేని కార్యాలయాన్ని గుర్తించి మొదటి సారిగా రూ.5,000/– జరిమాన రెండోసారి తనిఖీలో దొరికితే రూ, 10,000/– జరిమానా విధిస్తారు. తర్వాత కూడా సిసి టివిలు బిగించకుండా ఉంటే సదరు కార్యాలయాన్ని మూసేస్తారు.

**ట్రాఫిక్ మూడో కన్ను– కమాండ్ కంట్రోల్ వ్యవస్థ**

నగరంలో ట్రాఫిక్ రోడ్డు ప్రమాదాలు, గొలుసు చోరీల నియంత్రణ పోలీసులకు ఇబ్బందిగా మారింది. నగరంలో సగటున రోజుకు ఐదు రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా, ఎనిమిది మంది క్షతగాత్రులవు తున్నారు. 2013 సం.రం గాను హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదాల సంఖ్య 2,207, కాగా మరణించిన వారు 415, క్షతగాత్రులైన వారు 2,090. ఇక సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 3,751 ప్రమాదాలు నమోదవ్వగా 1,091 మంది మరణించారు. 3834 మంది గాయాల పాలయ్యారు. ఇక ట్రాఫిక్ విషయానికొస్తే ప్రతి రోజు నగరంలో 600 కొత్త వాహనాలు, సంవత్సరానికి సుమారు 2.50 లక్షల వాహనాలు రోడ్ల మీదకొస్తున్నాయి. బేగం పేట రోడ్డు మార్గంలో ప్రతి రోజు పోయే వాహనాల సంఖ్య 2,66,660 కాగా తర్వాత మలక్‌పేట నుండి 2,21,922 రైల్ నిలయం, సనత్‌నగర్, చాదర్‌ఘాట్,నాగోల్ రోడ్ల గుండా ఒక లక్షపైగా రాకపోకలు ప్రతి రోజు సాగుతుంటాయి. వాటి నియంత్రణకు నగర పోలీసులు 'కమాండ్ కంట్రోల్ వ్యవస్థ'ను ప్రారంభించారు. ఇది దేశంలోని మెట్రోనగరాలైన ఢిల్లీ, ముంబాయి, చెన్నై కలకత్తాలో లేని కమాండ్ కంట్రోల్ వ్యవస్థ హైదరాబాద్ తర్వాత బెంగుళూరులో ప్రారంభించారు. జపాన్‌లోని టోక్యో నగరంలో ఉన్న కమాండ్ కంట్రోల్ తరహాలో ఇది పనిచేస్తుంది. కొద్దిరోజుల క్రితం ప్రారంభమైన కమాండ్ కంట్రోల్ వ్యవస్థను సమర్థవంతంగా పని చేసేందుకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని, ప్రత్యేక ట్రాఫిక్ విభాగాన్ని కేటాయించారు. వీరు కమాండ్ కంట్రోల్ రూమ్ లోని 24 అడుగుల పొడవు, 8 అడుగుల వెడల్పున్న వీడియో తెరపై ఏక కాలంలో 192 కూడళ్ళ వద్ద ట్రాఫిక్ పరిస్థితి ఎలా ఉందో పర్యవేక్షిస్తూ, అక్కడ ట్రాఫిక్ సిబ్బందికి సూచనలు, సమాచారాన్ని అందిస్తారు.

ట్రాఫిక్ కూడళ్ళలోని హై–డెఫినేషన్ (హెచ్.డి) కెమెరాలు ప్రతిక్షణం 180 డిగ్రీల కోణంలో ఏర్పాటు చేసిన చోటు నుండి 100 మీటర్ల లెన్స్ జూమ్ ద్వారా అవసరమైన దృశ్యాలను నిరంతరంగా చిత్రీకరిస్తుంది. ట్రాఫిక్ కూడళ్ళ వద్ద ప్రమాదం జరిగినా లేదా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్నా వాటి తాలూకు దృశ్యాలను రికార్డు చేస్తుంది.

కొన్ని కూడళ్ళ వద్ద భూ ఉపరితలం కింద సెన్సర్లను ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో ట్రాఫిక్ ఉల్లంఘనను ఇది వరకు కెమెరాలు చిత్రీకరించేవికావు, వీటి స్థానంలో రాత్రి వేళ్ళలో రెడ్‌లైట్ ఉండగా వాహనాలు సిగ్నల్ దాటితే 'ఇన్‌ఫ్రారెడ్' పరిజ్ఞానంతో 'ఆటోమేటిక్ రెడ్‌లైట్ వయలేషన్ డిటెక్టర్' (ARLVD) ద్వారా రికార్డు అవుతుంది. వీటి ఆధారంగా ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడిన వారి ఇంటికి కమాండ్

కంట్రోల్ సిబ్బంది 'ఈ–చలానాను' కమాండ్ కంట్రోల్ ద్వారా పంపిస్తారు. ఈ విధానం ద్వారా 2013 సంవత్సరంలో 12,08,019 ఈ–చలనాలను జారీచేయగా 2014 మే నెల నాటికి సుమారుగా 6,76,768 ఈ–చలనాలను పంపించారు.

ఈ సరికొత్త విధానం ద్వారా సమయపాలన, సిబ్బంది కొరత, పారదర్శకత సులభమవుతుందని ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది పేర్కొంటున్నారు. దాంతోపాటు ట్రాఫిక్ పోలీసులు మామూళ్ళు తీసుకుంటారనే ఆరోపణలను ఎదుర్కొనవసరం లేదు. ఇది అటూ పోలీసులకు, ఇటు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

## గల్లీ గస్తీకి – రక్షక్, బ్లూకోల్ట్స్ వాహనాలు

నగరంలో ఏదైనా ప్రమాదకరమైన సంఘటన జరిగిన తర్వాత ఆలస్యంగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుంటారనే అపవాదు ఉంది. దీనికి కారణం సరైన సంఖ్యలో వాహనాలు లేకపోవటం మొదటిది కాగా, నగరంలోని ఇరుకైన విధుల్లో భారీ వాహనాలు వెళ్ళేందుకు వీలు లేకపోవటం మరొక కారణం.

పోలీస్ మోడ్రనైజేషన్‌లో భాగంగా ప్రభుత్వం రూ. 310 కోట్లు మంజూరు చేసింది. పెట్రోలింగ్ వ్యవస్థను ముమ్మరం చేసేందుకు మొదటగా 1650 ఇన్నోవాలు, 1500 ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయాలని ప్రతిపాదించారు. తక్కువ సమయంలో భారీ మొత్తంలో వాహనాలను సమకూర్చటం సులభతరంకాదని భావించిన ప్రభుత్వం మొదటగా 300 ఇన్నోవాలు, 500 ద్విచక్ర వాహనాలను ఆగస్టు 14న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. లండన్ తరహా అత్యాధునిక పరిజ్ఞానం కల్గిన వాహనాలు ఇవి. ఇందులో జి.పి.ఎస్., నావిగేషన్, వైర్‌లెస్‌సెట్, సైరన్, ఫైర్ ఫైటింగ్ యంత్రాలుంటాయి.

జి.పి.ఎస్. వ్యవస్థ ద్వారా వాహనాలు ప్రస్తుతం ఎక్కడున్నాయో ఏం చేస్తున్నాయో కమాండ్ కంట్రోల్ రూం ద్వారా తెలుసుకునే వీలుంటుంది. తద్వారా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్ళవలసిందిగా దగ్గరలోని వాహనానికి కమాండ్ కంట్రోల్ రూం ద్వారా సమాచారాన్ని అందించవచ్చు. భారీ వాహనాలు వెళ్ళటానికి వీలులేని గల్లీ వీధుల్లోకి ద్విచక్ర వాహనాల ద్వారా తొందరగా చేరకోవచ్చుననే లక్ష్యంతో వాహనశ్రేణిని సమకూర్చింది.

వాహనశ్రేణి, సి.సి. కెమెరాలు పెట్టినందువల్ల ప్రయోజనంలేదు, అవి పనిచేసేలా చూడాలి. వాణిజ్య సముదాయాలు లేదా మాల్స్‌లో సరైన భద్రతా ఏర్పాట్లు లేవు, కొన్ని ప్రదేశాలలో మెటల్ డిటెక్టర్లను నామమాత్రంగా పెట్టారు. ఇవి అన్నీ ఉన్నప్పటికీ నేర, ట్రాఫిక్ నియంత్రణకు ప్రజల సహకారం లేకుండా భద్రత అసాధ్యం. కనుక హైదరాబాద్‌ను సురక్షిత మహానగరంగా తీర్చిదిద్దటకు అందరం సహకారం అందిద్దాం. శాంతియుత సౌభాగ్యనగరంగా నిర్మిద్దాం. ■

*45వ పేజీ తరువాయి...*

## గృహ నిర్మాణంలో వస్తున్న మార్పుల నేపథ్యంలో : రాజీవ్ ఆవాస్ యోజన నుంచి నేర్చుకుంటున్న పాఠాలు!

వాదించేదేమంటే, ఇలాంటి నివేదికలను కమ్యూనిటీలు తయారు చేయలేవని ఎందుకంటే అందులో ఉన్న సుదీర్ఘమైన అధ్యాయాలు, సర్వేలు, రాతకోతలు, నిబిడీకృతమైన అంశాలను కమ్యూనిటీలు నిర్వహించజాలవని వారి వాదన. ఈ అభ్యంతరాలను సమర్థవంతమైన కమ్యూనిటీ సంస్థలు ఆచరణలో చాలామార్లు తోసిరావడం జరిగింది. అయితే చాలా నగరాల్లో, ఆవాసాల్లో కమ్యూనిటీ ఏజెన్సీల ఏర్పాటు సాధ్యం కాదన్నది నిర్వివాదాంశం. అయితే అనేక చోట్ల అలాంటి కమ్యూనిటీ ఏజెన్సీలు ఇప్పటికీ ఉనికిలో ఉండడం కూడా కాదనలేని సత్యం. ఈ ప్రాజెక్టు నివేదికల తయారీలో, భాస్వామ్యంలో కమ్యూనిటీ ఏజెన్సీల పాత్రను పెంపొందించడానికి తక్షణ మార్గాలు రెండు ఉన్నాయి. సవివర ప్రాజెక్టు నివేదికలు తయారు చేయడానికి ప్రభుత్వ నోడల్ ఏజెన్సీలు సాధారణంగా నియమించుకొనే 'కన్సల్టెంట్' భావనను విస్తృత పరచాలి. సవివర ప్రాజెక్టు తయారీకి కమ్యూనిటీలో బహిరంగ టెండర్ పిలిచినా, ఇలాంటి వాటిలో విజయం సాధించ డానికి కొద్ది మందికి మాత్రమే చట్టబద్ధమైన అర్హత ఉంటుంది. అయితే వారు అందులో విజయం సాధిస్తారా లేదా అన్నది వేరే విషయం. సవివర ప్రాజెక్టు నివేదికల తయారీ కోసం కమ్యూనిటీ బిడ్డింగులకు ప్రత్యేకమైన అర్హతా నిబంధనలను రూపొందించాలి. రెండోది, ఇలాంటి వారికి సాంకేతిక, విద్యాపరమైన మద్దతు ఇవ్వాలి.

ఇక రెండో అంశంగా ప్రాజెక్టు నివేదికలను తయారు చేసే కన్సల్టెంట్స్ కమ్యూనిటీ సంఘాలు, నివాసితుల సంస్థల ప్రతినిధుల భాగస్వామ్యాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉంది. తద్వారా ప్రాజెక్టు సుస్థిరంగా పది కాలాల పాటు మనుగడ సాగించడానికి, కాలం, వ్యయం కలిసి రావడానికి ఉపకరిస్తూ మొత్తంగా సత్ఫలితాలను సాధిస్తుంది. కమ్యూనిటీల ప్రభావంతమైన భాగస్వామ్యంతో కన్సల్టెంట్ సంయుక్తంగా రూపొందించే సవివర ప్రాజెక్టు నివేదికలు సంస్థాగత ప్రక్రియను మెరుగు పరుస్తూ ముందే చెప్పుకున్నట్టుగా కాలం, వ్యయం కలిసి రావడానికి దోహదపడతాయి. ఇది మరో రూపంలో పెట్టుబడిగా భావించడంలో ఎలాంటి సందేహం ఉండక్కర్లేదు. ఒక ప్రాజెక్టు నివేదిక తయారు చేయడంలో ఈ తరహా భాగస్వామ్యం అప్పటికే తయారు చేసిన ఒక భావనకు సంప్రదింపుగా కాకుండా కీలక పాత్ర పోషిస్తుందని గుర్తించడం అవసరం.

### ముగింపు

విధాన పరమైన లోపాలు గృహ నిర్మాణ విధానంలో తలెత్తే వైఫల్యాలకు ప్రధాన కారణాలుగా చరిత్ర చెబుతోంది. అందులోని వైఫల్యాల నుంచి నేర్చుకొనే అంశాలను విస్తృతంగా చర్చించి, ఫలితాలను సాధించడానికి ముందడుగు వేయడమే ఇక చేయవలసింది. ■

సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా...

# భారతరత్న డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్

నిరుపేద కుటుంబంలో పుట్టి, ప్రతిభా పాటవాలతో యావత్ దేశానికే మహోపాధ్యాయుడై, ఆదర్శ, గురువర్యుడై దేశ విదేశాలలో నీరాజనాలు అందుకొన్నారు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్. ఆయన భారత రాష్ట్రపతి కాకముందు సోవియట్ రష్యాకు రాయబారిగా ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ తత్వశాస్త్ర సందర్శక ఆచార్యునిగా, ఉప రాష్ట్రపతిగా కూడా సేవలను అందించారు. భారతరత్నగా వెలిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మహామహోపాధ్యాయునిగా ఎదిగినపూర్ణ పురుషుడు.

రాధాకృష్ణ ఆంధ్రప్రదేశ్ – తమిళనాడు రాష్ట్రాల సరిహద్దులలో కల తిరుత్తుణి అనే గ్రామంలో సర్వేపల్లి వీరాస్వామి, సీతమ్మలకి రెండవ కుమారుడుగా 1888 సెప్టెంబర్ 05 తేదీన జన్మించారు. వీరాస్వామి తన తల్లిదండ్రులైన సీతారామయ్య కొండమ్మలతో ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరుజిల్లాట కల సర్వేపల్లి అనే గ్రామం నుంచి వలసపోయారు. అందుచేత వారి ఇంటి పేరు సర్వేపల్లి అనే గ్రామం నుంచి వలసపోయారు. అందుచేత వారి ఇంటి పేరు సర్వేపల్లి వారుగా స్థిరపడింది.

రాధాకృష్ణలో పుట్టుక నుండి తీవ్రమైన జ్ఞానదాహం ఉండేది. దానికి అతనికి బ్రాహ్మణ కుటుంబ సంప్రదాయాలు మరింత దోహదం చేశాయి. ఆ తల్లిదండ్రులు ఆధ్యాత్మిక చింతనా, మతపరమైన ప్రవర్తనలకు ఆటంకమేమీ ఉండేది కాదు. దైవధ్యానం పూజలు అవీ యథావిధిగా చేసేవారు. ఆయన విద్యాభ్యాసం తిరుపతి, నెల్లూరు, మదరాసులలో జరిగింది. ఆయన ఏక సంథాగ్రహి, ఏకాంతాన్ని ఇష్టపడే రాధాకృష్ణన్ ప్రకృతిని చూస్తూ తన్మయత్వంలో మునిగి తేలుతూ తాత్విక చింతన చేసేవారు.

బాల్యంలో అనారోగ్యంతో బక్కపల్చగా ఉండే ఆ బాలునికి బుద్ధిబలం మాత్రం హెచ్చుగా ఉండేది. నా ఆలోచనలను క్రమబద్ధం చేయడంలోనూ, నా సమర్థతను గుర్తించడంలోనూ ప్రొఫెసర్ హాగ్ చాలా సహాయం చేశారు. అని రాధాకృష్ణన్ అనేక చోట్ల పేర్కొన్నారు.



ప్రొఫెసర్ హాగ్ వేదాంత శాస్త్రాలలో చక్కని పరిజ్ఞానం కల వారు. వీటిమీద అతను నిర్మాణాత్మకమైన విమర్శలు చేశారు. ఇది రాధాకృష్ణకి తత్వశాస్త్రం మీద ఉండే అభిలాషనీ, తృష్ణనీ అధికం చేసింది. వెల్లూరులో పాఠశాల విద్య కొనసాగిస్తుండగానే ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి నటువంటి శివకామియమ్మతో రాధాకృష్ణన్ వివాహం జరిగింది.

భారతీయ తత్వశాస్త్రాన్ని హిందూమతాన్ని విమర్శిస్తున్న యూరోపియన్‌లకు తన సునిశితమైన వేదాలతోనూ, వ్రాతలతోనూ ఎదురు జవాబు చెప్పారు. 1911 ఏప్రిల్‌లో రాధాకృష్ణ తన ఉపాధ్యాయ సేవలను ప్రారంభించారు. ఆయన పాఠాలు చెబుతుంటే విద్యార్థులు ఆసక్తితో వినేవారు. ఒకవైపు విద్యార్థులకి బోధిస్తూనే రాధాకృష్ణ

కర్మ & ఫ్రీవిల్, 'నేచర్ & కన్వెన్షన్ ఇన్ గ్రీక్ ఎథిక్స్'

'ది ఎథిక్స్ ఆఫ్ ద భగవద్గీత', మోరాలిటీ & రెలిజియన్ ఇన్ ఎడ్యుకేషన్, ఎ వ్యూ ఫ్రమ్ ఇండియా ఆన్ ది వార్ –1, ది ఇండియన్ ఫిలాసఫీ (భారతీయ తత్వశాస్త్రం) మొదలయిన అమూల్య గ్రంథాలను రచించారు.

1926 వచ్చేసరికి – భారతీయ తత్వశాస్త్రం, అనుబంధ అంశాల మీద రాధాకృష్ణ వ్రాసిన గ్రంథాలు, వ్యాసాలు, భారతీయ


**జానయ్య చిమట**

తత్వశాస్త్ర పరిశోధకుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్. e-mail : janaiahchimata@gmail.com

తత్వాన్నే కాక హిందూమతాన్ని కూడా పాశ్చాత్య పండితులకి అర్థమయ్యేలా, అంగీకారం అయ్యేలా చేశాయి. వీటిమీద ఉపన్యాసాలు ఏర్పాటు చేయదలచుకున్న యూరప్‌లోని, అమెరికాలోని యూనివర్సిటీలు అతన్ని ఆహ్వానించసాగాయి. 1926 సెప్టెంబర్ 13-17 తేదీల మధ్య హార్వర్డ్‌లో జరిగిన 6వ అంతర్జాతీయ తత్వసమావేశంలో కలకత్తా యూనివర్సిటీ ప్రతినిధిగా రాధాకృష్ణ పాల్గొన్నారు.

అతను ఎక్కడికి వెళ్ళినా శ్రోతల మీద సానుకూల ప్రభావం చూపేవారు. పాశ్చాత్య ప్రేక్షకులకీ, తరువాత పాశ్చాత్య శిక్షణ ప్రభావంలో తమ మతాన్ని విమర్శిస్తూ దానిలోతు తెలుసుకోలేక తమ సంస్కృతినీ, ఆచారాన్ని చిన్న చూపు చూసే భారతీయులకూ హిందూత్వమంటే కఠిన సూత్రాలు కావనీ, మారనంత కఠినమైన శిలాక్షరాలు కావనీ భారతీయ సిద్ధాంతం ఒక జీవన విధానమని చెప్పడమే రాధాకృష్ణ ప్రధాన ధ్యేయం.

1917లో రాజమండ్రిలో ప్రొఫెసర్‌గా ఉన్న రాధాకృష్ణన్ 1918లో మైసూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆయ్యారు. తరువాత కలకత్తా విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్‌గా ఆయన 1921లో బదిలీ అవుతుంటే విద్యార్థిలోకం కలత చెంది కన్నీళ్ళుపెట్టుకున్నారు. మైసూరు నుంచి బదిలీ సమయంలో గుర్రపు బగ్గీకి గుర్రాలకు బదులు విద్యార్థులే లాగుతూ కింద పూలు పరచి రైలు వరకు తీసుకెళ్ళిన ఆత్మీయ ఘనత ఆ ఉపాధ్యాయ చక్రవర్తిది! 1931 మేలో ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్‌గా పదవీ బాధ్యతల స్వీకరించారు. 1949 జులై నెలలో భారత రాయబారిగా రష్యాలో పదవీబాధ్యతుల చేపట్టారు. 1952 లో ఉపరాష్ట్రపతిగా కొనసాగుతూ 1955 సంవత్సరం ప్రథమార్థంలోనే భారతరత్న పురస్కారం అందుకున్నారు. ఈ విధంగా ఆయన భారత దేశప్రజలకి చేసిన సుదీర్ఘ నిస్వార్థ సేవకలు ప్రజలు నుంచి తగిన పురస్కారం లభించింది.

ప్రపంచ వ్యాప్తంగా పలు విద్యాసంస్థలలో గౌరవ సభ్యులుగా, విజిటింగ్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తూ భారతీయ సంస్కృతిని సర్వవ్యాప్తం చేసి మాతృదేశ రుణం తీర్చుకున్న మహనీయుడు రాధాకృష్ణ పండితుడు ప్రాక్పశ్చిమ తత్వాలను సంస్కృతులను మధించగా వచ్చిన జ్ఞాన సంపదను ప్రపంచానికి అందించారు. అందుకే ఆయన మహర్షి జ్ఞానంలో బ్రహ్మర్షి గ్లోబల్ టీచర్ ఆఫ్ మోడరన్ టైమ్స్‌గా ఆయన గుర్తింపు పొందారు. ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు అద్వైతం భగవద్గీతలపై ఆయన వ్యాఖ్యానాలు భారతీయ తత్వాన్ని యావత్ లోకానికి చేరువ చేశారు.

1962 మే నెలలో ఆయన భారత రాష్ట్రపతి పదవిని అలంకరించారు. రాధాకృష్ణన్ దేశాధ్యక్షుడు కాగానే, దేశంలోని ప్రతి ఉపాధ్యాయుడు తమలో ఒకరు అంత అత్యున్నత పీఠాన్ని అధిష్టించినట్టుగా భావించారు. అందుకే భారత జాతీయ ఉపాధ్యాయ సంఘం ఆయన జన్మతిథి సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినంగా పాటించాలని కోరింది. ఆయనను ఆరాధించనివారు భారతదేశంలో లేరు అని నెహ్రూ ఒకానొక సందర్భంలో ఆయన గురించి వివరించారు.

రాధాకృష్ణన్ భారతీయుడే కానీ! ఆయనకు దేశాల హద్దులు లేవు. ఆయన ప్రపంచ పౌరుడు. ప్రపంచ గురువు గురువులకే గురువు, మహామహోపాధ్యాయుడు అని అందరూ కొనియాడారు.

నిత్యవిద్యార్థిగా జీవనం సాగించిన భారతరత్న రాధాకృష్ణన్ దేశానికి రాష్ట్రపతిగా కూడా సేవలందించడం ఓ మరపురాని సన్నివేశం. ఉపాధ్యాయులు అంటే అందరికి గౌరవ భావం కలిగేలా చేసి, ఉత్తుంగ హిమాలయ శిఖరంగా నిలిచి 1975 ఏప్రిల్ 17న ఉన్నత లోకాలకు తరలివెళ్ళిన ధన్యజీవి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక మహోజ్జ్వల తార రాలిపోయింది. భారతదేశచరిత్రలో ఒక అద్భుతమైన అధ్యాయం అలా ముగిసింది.

**ముగింపు**

విద్యకు విద్యార్థుల అంకితం ఉపాధ్యాయులు విద్యార్థులకు అంకితం. ఈ అవినాభావ సంబంధంలో సంస్కారవంతమైన సమాజ నిర్మాణాన్ని చేద్దాం అని చాటి చెప్పిన మహోపాధ్యాయుడు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్. తల్లిదండ్రులు జన్మనిస్తే, చదువుచెప్పి, క్రమశిక్షణ, విలువలు నేర్పి సమగ్ర వ్యక్తిత్వం గల వారిగా విద్యార్థులకు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు. నమ్మిన విలువల కోసం చివరి వరకు నిలబడే వారే ఆదర్శ ఉపాధ్యాయులు.

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వతేదీన ప్రభుత్వ పరంగా గురుపూజోత్సవాలు నిర్వహిస్తారు. మన జీవితాలకు రూపురేఖలను ఇచ్చేది ఉపాధ్యాయులే! మానవ వనరులే సంపదగా భావిస్తూ విలువలు, సంప్రదాయాలు సంస్కృతిని నిలబెట్టే విద్య నేటి సమాజానికి అవసరం.

సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి విద్యావేత్త జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా వాడవాడలా పాఠశాలలో జరుపుకోవడం ఆ సందర్భంగా ఉపాధ్యాయులు ఆ మహనీయుని గురించి నాలుగు మాటలు భావితరాల వారికి చెప్పడం అవసరం. జాతి భవితవ్యానికి వారసులు కావాల్సిన విద్యార్థులను ప్రభావింతం చేసే ఉపాధ్యాయులను సమాజంలో అన్ని వర్గాల వారు గుర్తించి గౌరవించేలా ఉపాధ్యాయులు సహితం అంకిత భావంతో ఉద్యోగ నిర్వహణ చేయాలి. ఉపాధ్యాయుల పట్ల గౌరవం, అభిమానం, కృతజ్ఞత తెలుసుకొనే అపూర్వ అవకాశం విద్యార్థులకు ఉపాధ్యాయ దినోత్సవం కలిగిస్తున్నది. ■



భారతదేశపు మొదటి పూర్తి స్వదేశీ యుద్ధనౌక, ఐ.ఎన్.ఎస్. కోల్‌కతా

Publishing date 6th September 2014, posted on 7-8 September, 2014
Yojana (Telugu) September, 2014 RNI Regd. No. 37729/80 Regd. No. H/HD-663/2012-14

# అందరికీ నచ్చే విజ్ఞానాన్ని పంచుదాం మనం పుస్తకాల ద్వారా




ప్రచురణల విభాగం
సమాచార - ప్రసార మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం
e-mail : dpd@sb.nic.in, businesswing@gmail.com
website : publicationsdivision.nic.in
Now on Facebook at www.facebook.com/publicationsdivision

Printed and Published by Ms. Ira Joshi, Additional Director General & Head on behalf of Publications Division, Ministry of I & B, Government of India and Printed at Micro Offset Printers, 11-6-868, Red Hills, Lak di ka pool, Hyderabad - 500 004. Ph. 040 - 66750291 and Published at Yojana (Telugu) 10-2-1, F.D.C. Complex, A.C. Guards, Hyderabad - 500 028. Senior Editor : **Vijayakumar Vedagiri,** Tel : 23315288